ఉచితం!ఉచితం!!
2[illegible]-90 తేదీల
ఆంధ్రపత్రిక దీపావళి సంచిక
సంచికతోపాటు "స్వరాజ్య" కంపెనీవారి "సూపర్‌క్వీన్" పౌడర్ ప్యాకెట్ ఒకటి ఉచితంగా ఇవ్వబడుతుంది. మీకాపీకై ఏజెంటుని అడుగండి.

ఆంధ్ర పత్రిక

308089

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదానికి కథలు, సీరియల్లు విజ్ఞానానికి వివిధ వర్ణికలు, ప్రతి పేజీలో రంగుల బొమ్మలు పిల్లలను, పెద్దలనురంజింప జేసే బాలరంజని తప్పక చదవండి.

సంపుటం: 77 సంచిక: 177 — ఉదయం * — హైదరాబాదు గురువారం 27-9-90 — పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా సర్కారీ పది పైసలు అదనం)

'మండలా'గ్నిగుండంలో ఉత్తరభారతం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం ఉత్తరాదిలో ఆందోళనకరమైన స్థితికి చేరుకొంటోంది. ఈ మూడు ప్రధాన నగరాల్లో కర్ఫ్యూ విధించారు. బుధవారం నాటి మొత్తం ఆందోళనలో ఆర్గురు మరణించినట్లు సమాచారం అందింది. వీరిలో నల్గురు పోలీసుకాల్పుల్లో మరణించినారు. మరో ఆర్గురు విద్యార్థులు ఆత్మాహుతికి పాల్పడ్డట్లు సమాచారం అందింది. అయితే వీరి పరిస్థితి ఎలా వుందన్న విషయం తెలియరాలేదు.

వెలువోట్ల ఆందోళనకారులను అదుపుచేయడానికి భద్రతాసిబ్బంది కాల్పులు జరిపారు. కొన్ని నగరాల్లో పరిస్థితి చేజారిపోకుండా చూడడానికి సైన్యాన్ని కూడా పిలిపించారు.

జమ్ములో సిటీచేక్ ఏరియా వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒక విద్యార్థి మరణించగా మరొకరు గాయపడ్డారు. దీనితో సైన్యాన్ని పిలిపించి నిరవధిక కర్ఫ్యూ విధించారు. ఇండోర్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో నిరవధిక కర్ఫ్యూ విధించారు. పంజాబ్‌లోని లూడియానా, హర్యానాలోని హిస్సార్‌లో కూడా కర్ఫ్యూ విధింపుకు గురయ్యాయి.

'ఢిల్లీ బంద్' సందర్భంగా పరిస్థితి చేజారిపోతున్న సమయంలో పోలీసులు బాష్పవాయువు, లారీలు ప్రయోగించారు. పంజాబ్‌లో 'మహాబంద్' హింసాత్మక సంఘటనలు చవిచూసింది.

భారతీయ జనతాపార్టీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్తబంద్ పిలుపుకు బుధవారం ఢిల్లీలో బంద్ నిర్వహించారు. బంద్‌లో వాహనాలపై రాళ్లు రువ్వుతున్న విద్యార్థుల్ని చెదరగొట్టేందుకు పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ జరిపారు. లాఠీఛార్జ్ కారణంగా 20 మంది ఆందోళనకారులు గాయపడ్డారు.

పశ్చిమఢిల్లీ, తిలక్‌నగర్‌లో ఆందోళనకారులకు ప్రైవేటువాహనాలవారికి మధ్య ఘర్షణ జరగడంతో పోలీసులు రంగప్రవేశం చేసి మర్షణను అవగలిగారు. ఢిల్లీలో సిటీబస్సులు, అతితక్కువగా నడుపుతున్నట్లు పరిస్థితిని బట్టి బస్సులను నడిపేందుకు ప్రయత్నిస్తున్నామని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు తెలిపారు.

ఆరుగురిమృతి: ఆగనిఆత్మాహుతి

మూడునగరాల్లో కర్ఫ్యూ

బస్సులు తిరగనందున రోడ్ల మీద వేలాది మంది ప్రయాణీకులు అసౌకర్యానికి గురయ్యారు. కొంతమంది ద్విచక్రవాహనాలను అభ్యర్థించి తమ గమ్యాలకు చేరుకుంటున్న పరిస్థితి ఎదురైంది. ఆందోళన జరుపుతున్న విద్యార్థులు బస్సులపైనకూడా ఎక్కి ప్రయాణించారు. ప్రభుత్వకార్యాలయాలు, బ్యాంకులు తక్కువ సిబ్బందితో పని చేసాయి. వ్యాపార

(మిగతా 5వ పేజీలో)

'మర్యాదలేకుండా గెంటేశారు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 26:

"ఒక వ్యక్తిపై రాజకీయదురుద్దేశంతో నీలాపనిందలు వేయటం మంచిదికాదని ప్రజాస్వామ్యపద్ధతిలో చెప్పబోతున్న మాపార్టీ శాసనసభ్యుల వాదనను త్రోసిపుచ్చి సస్పెండ్ చేశారు. నౌకర్లతో గెంటేయించారు. ఇది చాలా శోచనీయం" అని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎన్టీ రామారావు వ్యాఖ్యానించారు.

ఇవాళ జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో శ్రీ ఎన్టీఆర్ మాట్లాడుతూపై విధంగా పేర్కొన్నారు. "సస్పెండ్ చేసే సమయాన కనీస మర్యాద కూడ పాటించలేదు. ఆయా శాసనసభ్యుల పేర్లు ప్రస్తావించైనా బైటికి పంపాలి కదా! వారితేం పేర్లు లేవా? పేర్లు వున్నాయి, అడ్రసులున్నాయి. అయినా మూకుమ్మడిగా బైటకు పంపారు. ఇలా బైటికి పంపి వారిని కాదు అవమానించింది. తెలుగుదేశంపార్టీని శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న 74 నియోజకవర్గాల ప్రజలను అవమానించారు, కించపరిచారు. ప్రజలు చూస్తున్నారు...వింటున్నారు. గౌరవసభ్యులను నౌకర్లతో గెంటేయించారు సభలోంచి" అని శ్రీఎన్టీఆర్ ఆవేదనతో అంటున్నారు.

"మా వాళ్ళేం కర్రలూ, కత్తులూ తిప్పేశ్శార్రా? మాట్లాడదామంటే ఇలా చేశారు. వారికో పార్టీ వుంది. ఆ పార్టీకి

(మిగతా 5వ పేజీలో)

అసెంబ్లీ నిరవధికంగా వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 26:

తెలుగుదేశం శాసనసభ్యులు సస్పెండ్ కావడంపైన, కాంగ్రెస్ (ఐ) శాసనసభ్యులిద్దరిపై గతరాత్రి న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో జరిగిన దౌర్జన్యంపైన, చర్చకు సంబంధించి అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదంవల్ల తలెత్తిన తీవ్రగందరగోళం నడుమ శాసనసభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎ. ధర్మారావు నేడు ప్రకటించారు. ఈ గందరగోళం కారణంగా ప్రశ్నోత్తరాలతోసహా ఎజెండాలోని ఏ కార్యక్రమాలను తీసుకోకుండానే ఉదయం 11.30 గంటలకే సభ నిరవధికంగా వాయిదా పడింది. సభా కార్యక్రమాల సలహా సంఘం నిర్ణయించిన ప్రకారం శాసనసభ ఈ రోజు ఎజెండా కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాయిదా వేసి తిరిగి అక్టోబర్ 8వ తేదీన సమావేశం కావలసి ఉంది. అయితే సభను నిరవధికంఘా వాయిదా వేస్తున్నట్లు ఉప సభాపతి ప్రకటించడం అందరిలో ఆశ్చర్యాన్ని రేకెత్తించింది. ఈ ఉదయం 8.30 గంటలకు స్పీకర్ ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని తీసుకోబోతుండగా కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్షాల సభ్యులు ఈ అంశాన్ని ప్రస్తావించడంవల్ల గందరగోళం తల ఎత్తడంతో డిప్యూటీ స్పీకర్ 8 గంటల 50 నిముషాలకు సభను మొదట వాయిదా వేశారు. అర గంట సేపు అని ఆయన ప్రకటించినప్పటికి సభ గంట తర్వాత తిరిగి 9.50 గంటలకు సమావేశమైంది.

స్పీకర్ ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని తీసుకోగానే కాంగ్రెస్ సభ్యుడు శ్రీ టి. పురుషోత్తమరావు తదితరులు గత రాత్రి ఎం.ఎల్. ఏ. క్వార్టర్స్‌లో పార్టీ శాసన సభ్యులు శ్రీ అంబటి రాంబాబు, శ్రీ కె.వి. నరసిరెడ్డిలపై జరిగిన దాడిని ప్రస్తావించారు. అయితే ఆ విషయాన్ని జీరో అవర్‌లో ప్రస్తావించాలని శ్రీ ధర్మారావు వారితో చెప్పారు.

తర్వాత సీ. పి.ఎం. నాయకుడు శ్రీ బి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం శాసన సభ్యులను సస్పెండ్ చేసిన తీరు చెల్లదని చెప్పారు. రాష్ట్ర శాసన సభ చరిత్రలోనే 54 మంది సభ్యులను ఎన్నడూ సస్పెండ్ చేయలేదని ఆయన అంటున్నప్పుడు వ్యవసాయ మంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి అభ్యంతరం తెలిపారు. తమ వైపు సభ్యులను జీరో అవర్‌లో ప్రస్తావించాలని డిప్యూటీ స్పీకర్ చెప్పారని ప్రతిపక్ష సభ్యుల విషయంలో కూడా అదే వర్తింపజేయాలని కోరారు. ఆర్థిక మంత్రి శ్రీ కె. రోశయ్య కూడా అభ్యంతరం తెలుపుతూ పాయింట్ ఆఫ్ ఆర్డర్ తేగా సస్పెండ్ కాకుండా మిగిలి సభకు వచ్చిన తెలుగు దేశం సభ్యులు అభ్యంతరం తెలిపారు. 300 వ నిబంధన కింద సభ్యులను సస్పెండ్ చేస్తూ తాము తీసుకున్న చర్య సరైనదని శ్రీ ధర్మారావు చెప్పారు. ప్రతిపక్ష సభ్యులకు, ఏమైనా సందేహాలుంటే జీరో అవర్‌లో చెప్పాలని ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని జరగనివ్వాలని కోరారు. అయినప్పటికి సభలో సద్దుమణగలేదు. గందరగోళం మధ్యనే రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ దివాకర్ రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానాన్ని కూడా చదివారు. 38 వ నిబంధన ప్రకారం ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరగాలని మంత్రి శ్రీ సమరసింహారెడ్డి అన్నారు. ప్రతిపక్ష సభ్యులను అనుమతిస్తే రేపటి నుంచి తమ సభ్యులుకూడా ప్రశ్నోత్తరాల సమయంలో ఆయా అంశాలను లేవదీస్తారని

(మిగతా 5వ పేజీలో)

ఇదిస్వంతనిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 26:

శాసనసభను నిరవధికంగా వాయిదా వేసే విషయంలో సభానాయకుడితో గాని, ప్రతిపక్షనాయకులతోగాని సంప్రదించలేదని తన స్వంతనిర్ణయం ప్రకారమే చర్య తీసుకున్నానని డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎ.ధర్మారావు ప్రకటించారు. లోగడ నిర్ణయించిన ఏజెండాప్రకారం శాసనసభ తిరిగి సమావేశం కావడానికి 12. రోజుల వ్యవధి వున్నందువల్ల నిరవధికంగా వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నానని ఆయన వివేళఖరులకు తెలిపారు. అయితే నిర్ణయించబడిన ప్రకారం వచ్చేనెల 8వ తేదీన సభ సమావేశం కావాలనుకుంటే తాము సమావేశాలను పిలవగలమని చెప్పారు. ప్రోరోగ్ చేయనందువల్ల గవర్నర్ పిలవవలసిన అవసరంగాని మంత్రివర్గం సిఫార్సు చేయవలసిన అవసరంగాని లేదని అన్నారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ సభను గవర్నర్ ప్రోరోగ్ చేయనందువల్ల తె.దే. సభ్యుల సస్పెన్షన్ సాంకేతికంగా కొనసాగుతున్నట్లేనని వివరించారు.

ప్రోరోగ్ అయితే సస్పెన్షన్లు రద్దవుతాయని కావాలనుకుంటే ప్రభుత్వం ప్రోరోగ్ చేయవచ్చునని చెప్పారు. శ్రీ రాంబాబుపై జరిగిన దాడిని శాసనసభ ఖండిస్తున్నదని మరొక ప్రశ్నకు బదులుగా ఆయన తెలిపారు.

భయమెందుకు? ఇది రొటీన్!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 26:

"శేషుని ఉపసంహరించుకుంటాం. దర్యాప్తునకో సప్తంగా చెప్పారు. మీరేం రాసినా అదే సమాధానంగా చెప్తానని శ్రీ చెన్నారెడ్డి చెప్పారు. అంతకన్నా ఏం కావాలి" అని ఆయన పేర్కొన్నారు.

ప్రజాసమస్యలను చర్చించటానికి సమావేశాలకు పిలిచినప్పటికీ, తెలుగుదేశం వారి ధోరణి ఏమాత్రం సరిగాలేదని ఆయన పేర్కొన్నారు. "మేం చెప్పిన వద్దు అని వారు చెబితే ప్రభుత్వం పరిశీలిస్తుంది.....నాఇంట్లో డబ్బు పోలేదు, దొంగతనం జరగలేదని వారిని చెప్పమనండి ఎలాట పేచీ వుండదు కదా" అని ఆర్థికమంత్రి శ్రీ కె.రోశయ్య చెప్పారు.

శాసనసభ నిరవధికంగా వాయిదాపడిన అనంతరం శ్రీ రోశయ్య పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ దొంగతనం దర్యాప్తు విషయంపై శ్రీ ఎన్టీరామారావును ప్రభుత్వం ఎంతమాత్రం వేధించటంలేదని చెప్పారు.

"ఈ విషయాన్ని ఎందుకింత పెద్దచేసి మాట్లాడుతూ వారు ఆందోళనపడ్డున్నారో నాకైతే అర్థంకావట్లేదు. పత్రికల్లోవస్తున్న రకరకాలైన వార్తలకు వారు భయపడ్డున్నట్లున్నారు. కానీ ప్రభుత్వం దృష్టిలో ఇది రొటీన్ మ్యాటర్. మొన్నటి దాకా ముఖ్యమంత్రిగావుండి ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగావున్న వ్యక్తి పట్ల ఉదాసీనత చూపటంకాదు. వారిని మేము హెరాస్‌మెంట్ చేయడం లేదు" అని శ్రీ రోశయ్య అన్నారు.

"శ్రీ రామారావు ముఖ్యమంత్రిని కలిసినప్పుడు కూడ ముఖ్యమంత్రి ఆయనకు స్పష్టంగా చెప్పారు.

నాచారంరగడపై రోశయ్య వాఖ్య

తినిధులతో మాట్లాడుతూ దొంగతనం దర్యాప్తు విషయంపై శ్రీ ఎన్టీరామారావును ప్రభుత్వం ఎంతమాత్రం వేధించటంలేదని చెప్పారు.

"ఈ విషయాన్ని ఎందుకింత పెద్దచేసి మాట్లాడుతూ వారు ఆందోళనపడ్డున్నారో నాకైతే అర్థంకావట్లేదు. పత్రికల్లోవస్తున్న రకరకాలైన వార్తలకు వారు భయపడ్డున్నట్లున్నారు. కానీ ప్రభుత్వం దృష్టిలో ఇది రొటీన్ మ్యాటర్. మొన్నటి దాకా ముఖ్యమంత్రిగావుండి ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగావున్న వ్యక్తి పట్ల ఉదాసీనత చూపటంకాదు. వారిని మేము హెరాస్‌మెంట్ చేయడం లేదు" అని శ్రీ రోశయ్య అన్నారు.

హింసారాజకీయాలు గతప్రభుత్వంలో బాగా సాగేవని, అప్పుడు కాంగ్రెస్ పార్టి మాత్రం నిరసన వ్యక్తం చేసేదని శ్రీ హన్మంతరావు అన్నారు. శ్రీ రాంబాబు, శ్రీ నర్సిరెడ్డిలపై దాడి చేసిన దుండగులను వెంటనే పట్టుకొని చర్యలు తీసుకోవాలని పి.సి.సి. అధ్యక్షుడు కోరారు.

రాజీకన్నా రాజీనామామిన్న

ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:

ఉద్యోగావకాశాల్లో రిజర్వేషన్లు కల్పించే 'మండల్ కమిషన్' సిఫార్సుల విషయంలో రాయితీలిచ్చి దళితవర్గాల ఆశయాలను, ఆశలను పణంగా పెట్టడంకన్నా తమ పదవికి రాజీనామా చేయడానికే ఇష్టపడతానని ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ప్రకటించారు.

ప్రధానమంత్రిగా తన బాధ్యతలను విడనాడే ఉద్దేశ్యం తనకులేదని ఆయన అన్నారు. అయితే తాను నమ్మిన ఆశయానికి, తన పదవికి మధ్య ఎంపిక చేసుకోవలసిన పరిస్థితి వస్తే తాను ఆశయానికే కట్టుబడి గద్దె దిగడానికే సిద్ధపడతానని ప్రధాని బుధవారంనాటి ప్రకటనలో స్పష్టం చేశారు.

'ఈ విషయంలో రాయితీలుఇవ్వడం రాజీపడడం నాకు చాలా సులభం. అనేకమంది శ్రేయోభిలాషులు అలా కోరేరు కూడా. వారి సలహాను నేను సమీక్షించుకున్నాను. వారికి నా కృతజ్ఞతలు. కానీ నా కుర్చీని కాపాడుకోడానికి దళితవర్గాల ఆశయాలను, ఆశలను దగా చేయలేను.

నాపై ఉంచిన బాధ్యతలను వదిలించుకోవని హామీ ఇస్తున్నాను' అని ప్రధాని ఈరోజు విడుదలచేసిన రెండు పేజీల ప్రకటనలో స్పష్టం చేశారు.

మండల్ సిఫార్సుల విషయంలో సంభాషణలకు రావలసిందిగా విద్యార్థులకు ప్రధాని మరొకసారి విజ్ఞప్తి చేశారు.

ఉపసభాపతిఇంటిపై 'దేశం' రాళ్లవాన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 26:

తెలుగుదేశం పార్టీకి చెందిన 54 మంది శాసనసభ్యులను శాసనసభనుంచి సస్పెండ్ చేసినందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బుధవారం నగరంలో ఆందోళన జరిపి ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించారు.

తెలుగుదేశం పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకాచౌదరి నాయకత్వంలో కొంతమంది కార్యకర్తలు శాసనసభ డిప్యూటి స్పీకర్ శ్రీ ఆలపాటి ధర్మారావు ఇంటిపై రాళ్లు రువ్వి అద్దాలను ధ్వంసం చేశారు. ఆతర్వాత అయోధ్య హోటల్ వైపు వెళ్తున్న బస్సులను ఆపి పైర్లలో గాలి తీసారు. దాంతో బస్సుల్లో వెళ్తున్న ఉద్యోగులు రెచ్చిపోయి. ఆఫీసువేళల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపడితే ఎలా అని శ్రీమతి రేణుకా చౌదరిని నిలదీసి ప్రశ్నించారు. ఒక దశలో రెచ్చిపోయిన ప్రయాణీకులు శ్రీమతి రేణుకాచౌదరిపై దాడిచేసేందుకు ప్రయత్నించగా సైఫాబాదు పోలీసు ఇన్‌స్పెక్టరు జోక్యం చేసుకుని శ్రీమతి రేణుకాచౌదర్ని సురక్షితంగా అక్కడనుంచి పంపించివేసారు.

శాసనసభ ప్రాంతంలో పోలీసులపై రాళ్లవర్షం

తెలుగుదేశం శాసనసభ్యులు ధర్నా చేస్తుండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ముందు జాగ్రత్త చర్యలుగా పోలీసులు శాసనసభ వైపు రాకపోకలను నిలిపివేశారు. ఉదయం ఆఫీసు వేళల్లో రాకపోకలను నిలిపివేయడంతో రెచ్చిపోయిన ప్రజలు ఒక దశలో పోలీసులపై రాళ్లు రువ్వారు. పోలీసులుకూడ లాఠీచార్జి జరపడంతో కోఠిరేటిన్‌బ్యాంక్ ఉద్యోగి శ్రీ రమేశ్ తలపై బలమైన గాయం తగిలింది. గాయపడిన వ్యక్తిని సైఫాబాదు ఎసిపి శ్రీ సత్యనారాయణరెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లి కట్టుకట్టించారు.

ఇది ఇలావుండగా ధర్నాకు మద్దతుగా తెలుగుదేశంపార్టీకి చెందిన మాజీ మంత్రి శ్రీ శ్రీపతిరాజేశ్వరరావు కొందరు అనుచరులతోకలసి బషీర్‌బాగ్ ప్రాంతంలో బస్సుల పైర్లల్లో గాలితీసి రాకపోకలకు అంతరాయం కల్గించారు.

అలాగే హిమాయత్‌నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కూడా అర్టీసిబ

(మిగతా 5వ పేజీలో)

భారతవ్యతిరేకుల ఆటకట్టు

వాషింగ్టన్, సెప్టెంబర్ 26:

పంజాబ్, కాశ్మీర్‌లలో భారత ప్రభుత్వం పొరపాట్ల ఉల్లంఘనకు పాల్పడుతున్నందున వ్యాపార ఆంక్షలు విధించాలని అమెరికా కాంగ్రెస్‌లోని భారత వ్యతిరేకులు చేసిన డిమాండ్‌ను బుష్ ప్రభుత్వం తిరస్కరించింది.

భారత దేశంపై వ్యాపార ఆంక్షలు విధించడం ద్వారా పొరపాట్ల రక్షణకు ఏమి మేలు జరగదని అమెరికా విదేశాంగ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. భారతదేశం ఈ సమస్యను పరిష్కరించటానికి కృషి చేస్తున్నదని, కానీ అది సంతృప్తికరంగాలేదు.

చాలా మంది సిక్కులు భారత్‌లోనే అంతర్భాగంగా వుండాలని అనుకుంటున్నారు. కానీ స్వాతంత్ర్యాన్ని కోరుకోవటంలేదని కాంగ్రెస్ సభ్యులు బర్టన్, బెన్‌బ్లాజ్, నార్మ్‌షమ్మి పేర్కొన్నారు.

అమెరికా కాంగ్రెస్‌కు చెందిన ఈ సభ్యులను ఖలిస్తాన్, కాశ్మీర్ వేర్పాటువాదులు అనేక ప్రశ్నలతో ముంచెత్తారు.

అమెరికా విదేశాంగశాఖలో భారతవ్యవహారాల నిపుణులు స్నెమల్క్ మాట్లాడుతూ అమెరికాలో సిక్కులకు, కాశ్మీరీలకు స్వేచ్ఛ కల్పించామని, భారతదేశంలో నిషేధించిన జస్టిస్ తార్కుండే రాసిన "మానవహక్కుల" పుస్తకాన్ని అమెరికా ప్రచురించుకోవటానికి అనుమతిచ్చామని తెలిపారు.

స్నెమల్క్ గత సంవత్సరం అక్టోబర్‌లో భారతదేశాన్ని సందర్శించారు.

దాడులపై దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 26:

ఉపసభాపతి శ్రీ ఆలపాటి ధర్మారావు నివాసంపై జరిగిన దాడిపై శాసనసభ్యుడు శ్రీ అంబటిరాంబాబు ప్రభృతులపై జరిగిన దౌర్జన్యంపై విచారణ జరిపించి దుండగులను కఠినంగా శిక్షిస్తామని ఆర్థిక-రవాణాశాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య ప్రకటించారు.

శాసనసభ నిరవధికంగా వాయిదాపడిన అనంతరం పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ రోశయ్య పైవిషయాన్ని తెలిపారు. ఉపసభాపతి నివాసంపై దాడి జరపటాన్ని శ్రీ రోశయ్య తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వంపక్షాన ఉపసభాపతికి విచారాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అవతరించిన నాటినుంచి శాసనసభ స్పీకర్ నివాసంపై ఎవరూ దాడి చేయలేదని, ఈదాడికి ఎవరు నాయకత్వం వహించారో విచారణలో తేలిన అనంతరం కఠినచర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. సభాపతులంతా శాసనసభ అమోదంతో తమ విధులను నిర్వర్తిస్తూ వచ్చారని, ఆమేరకు చేసిన నిర్ణయాలను సభ్యులు గౌరవిస్తూ వచ్చారని, కొన్ని నిర్ణయాలు రుచించకపోయినా శిరసావహించారని ఆయన పేర్కొంటూ ఇలా దాడికి మాత్రం ఎవరూ పూనుకోలేదన్నారు. ఇలాటి దాడిసంఘటన ఇదే మొదటిది, చివరిది కావాలని శ్రీ రోశయ్య అన్నారు.

ఇది ఇలావుండగా శ్రీ రాంబాబు, శ్రీ కాయితి నర్సిరెడ్డి, శ్రీ చదలవాడ జయరాంబాబులపై జరిగిన దౌర్జన్యాన్ని ఇన్స్పెక్టర్ జనరల్ స్థాయి అధికారితో విచారణ జరిపించుతామనీ, విధినిర్వహణను సరిగా నిర్వర్తించని పోలీసులపై చర్య తీసికుంటామని శ్రీ రోశయ్య ప్రకటించారు. శ్రీ రాంబాబుపై జరిగినదాడి పైశాచిక మనస్తత్వానికి ప్రతిరూపమని ఆయన వ్యాఖ్యానించారు. నిన్న తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు సస్పెన్షన్‌కు గురైన తర్వాత చేసిన నినాదాలకు శ్రీ రాంబాబు నిరసన తెలిపి అడ్డుతగలటం వారి క్రోధానికి కారణమయిందని ఆయన పేర్కొన్నారు.

తమని ఎదిరించినవారిని గుర్తించి దాడి చేయటమనేది తెలుగుదేశంపార్టీకి అన వాయితీగా వస్తున్నదనీ, అధికారంలోవున్నప్పుడు కూడ అధికారుల్ని వెంటేసుకొని పలువురిపై దాడిచేయించిన ఘనత వారికే దక్కుతుందని ఆర్థిక మంత్రి అన్నారు. ఒకసారి శ్రీ బస్తి డిగోపాల్‌ను శాసనసభ్యుల హాస్టల్‌లో కొట్టాలతో కొట్టించారనీ, ఇంకోసారి శాసనసభలోనే కిరాయి మనుషులతో శ్రీ గోపాల్‌ని కొట్టించారని ఆయన ఈ సందర్భంగా ఉదాహరించారు.

ప్రజల తిరస్కారానికి గురయి ప్రతిపక్షంలో కూర్చున్న తర్వాతైనా తెలుగుదేశంపార్టీ నాయకులు తమ దోరణిని మార్చుకోకపోవటం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.

ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లోనే దాడులా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 26:

కాంగ్రెస్(ఐ) శాసనసభ్యులు శ్రీ అంబటి రాంబాబు, శ్రీ కె.వి.నర్సిరెడ్డిలపై గతరాత్రి ఇక్కడ తెలుగుదేశం గూండాలు దాడిచేయడాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి.హనుంతరావు నేడిక్కడ తీవ్రంగా నిరసించారు.

హన్మంతరావ్ నిరసన

ఎం.ఎల్.ఎ. వసతిగృహాల్లోనే దాడి జరగడం అమానుషమని, ఈ సంఘటనను ఖండిస్తున్నానని ఆయన అన్నారు. హింస, దౌర్జన్య రాజకీయాలకు స్వస్తి చెప్పవలసిందిగా శ్రీ హన్మంతరావు తెలుగుదేశం పార్టీవారికి విజ్ఞప్తి చేశారు.

ఇటువంటి సంఘటనలవల్ల కోపోద్రిక్తులుకావద్దని, ప్రశాంతియుతంగా వుండవలసిందని శ్రీ హన్మంతరావు కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలు వాగ్వివాదాలకు దిగడం సహజమని, శాసనసభ విషయాలపై బయట ఆగ్రహించకూడదని శ్రీ హన్మంతరావు పేర్కొన్నారు. శాసనసభలో తమనాయకుని దూషించారని తె.దే. శాసనసభ్యుడు శ్రీ దేవినేని రాజశేఖర్ అనుచరులైన గూండాలు శ్రీ రాంబాబు, శ్రీ నర్సిరెడ్డిలపై దాడి చేయడం ఘాతుకమని శ్రీ హన్మంతరావు అన్నారు.

గతంలో రాయలసీమ శాసనసభ్యుడు శాసనసభ వద్ద ధర్నా చేస్తే, తె.దే. ప్రభుత్వంవారిని శాసనసభ్యుల వసతి గృహానికి తరలించారని అప్పుడువున్న పోలీసులే ఇప్పుడూ వున్నారనీ వారిప్పుడు తె.దే. శాసనసభ్యులు శాసనసభ వద్ద బయట ధర్నాచేస్తే వారిని తొలగించకపోవడం విడ్డూరంగా వుందనీ ఈ విషయాన్ని తాము ముఖ్యమంత్రి దృష్టికి తెస్తామని శ్రీ హన్మంతరావు చెప్పారు. తె.దే శాసనసభ్యులు శాసనసభ వెలుపలరోడ్డుపై ధర్నాకు కూర్చోడంవల్ల, ట్రాఫిక్ అవరోధం ఏర్పడి ప్రజలు అగచాట్లకు గురిఅవుతున్నారని శ్రీ హన్మంతరావు అన్నారు. పోలీసులు ఈ సందర్భంగా మౌనంవహించిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తెస్తానని ఆయన అన్నారు.

విజయవాడలో జరిగే గూండా, హత్యా రాజకీయాలను హైదరాబాద్‌లో ప్రవేశపెట్టవద్దనీ ఈ మేరకు శ్రీ నెహ్రూకు సలహా యివ్వవలసిందిగా శ్రీ హన్మంతరావు తె.దే. అధ్యక్షుడు శ్రీ ఎన్.టి.ఆర్‌ను కోరారు. అలా కానిపక్షంలో సంభవించే పరిణామాలకు శ్రీ ఎన్.టి.ఆర్. బాధ్యతవహించవలసి వుంటుందని శ్రీ హన్మంతరావు హెచ్చరించారు.

శ్రీ అంబటి రాంబాబూ, శ్రీ కె.వి.నర్సిరెడ్డిపై తె.దే. గూండాలు దాడిచేయడాన్ని అఖిలభారత యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. సుధాకర్‌రెడ్డి ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ మహేష్‌కుమార్ ప్రధానకార్యదర్శి శ్రీ జి.సంతోష్‌రెడ్డి ఖండించారు.

ముచ్చటగామూడోసారిపై ఫల్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 26:

కాంగ్రెస్‌ప్రభుత్వం శాసనసభను నిర్వహించడంలో ఘోరంగా విఫలమైనదని మూడవసారి రుజువుచేసుకున్నదని శాసనసభలో బి.జె.పి. నాయకుడు శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు శ్రీ యుతులు బద్దంబాల్ రెడ్డి, రవీంద్రరెడ్డి, డాక్టర్ రాజేశ్వరరావు ప్రభృతులు విమర్శించారు.

బుధవారం శాసనసభ లాంజిలో వారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి లేని సమయంలో ఆయన కుమారుడు శ్రీ శశిధరరెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంత్రులు శాసనసభను నిరవధికంగా వాయిదా వేయించడం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండు చేయడం చూస్తుంటే రాష్ట్రాన్ని పాలించే నైతికహక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని విమర్శించారు.

సభానిర్వహణపై బి.జె.పి. విమర్శ

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి అనారోగ్యం ఉన్నదో లేదోగాని సన్‌స్ట్రోక్ (కొడుకుదెబ్బ)తో బాధపడుతున్నారని శ్రీ శశిధర్ రెడ్డి శాసనసభా ప్రాంగణంలో ప్రవేశించడానికి శాసనసభ సచివాలయం అనుమతిపత్రం ఇచ్చిందా ఇస్తే అనుమతి పత్రం నెంబరు ఏమిటని వారు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి లేనిసమయంలో ఆయన కుమారుడు శ్రీ శశిధర్ రెడ్డి శాసనసభలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో ప్రవేశించి మంత్రులతో చర్చించడం మంత్రులతో పోటోలు తీయించుకోవడం లాంటి చర్యలు శాసనసభను నిరవధికంగా డిప్యూటీ స్పీకర్ చేత

86-87, 87-88 సంవత్సరాలలో ఉత్తమ ఎగుమతిదారులుగా ఎంపికైనవారికి బహుమతులందజేస్తున్న మంత్రి శ్రీ మహమ్మద్ జానీ.

కుష్టువ్యాధినుండి సమాజాన్నికాపాడండి

ఆలేరు, సెప్టెంబరు 26: స్వచ్ఛంద సేవాసంస్థలు సమాజంలో పాతుకుపోయిన కుష్టువ్యాధి నివారణకు కృషి సల్పి, సమాజాన్ని కాపాడాలని న్యూలైఫ్ ఇండియా కుష్టునివారణ స్వచ్ఛంద సేవా సంస్థ డాక్టర్ శ్రీ జగన్నాథరావు అన్నారు. లయన్స్‌క్లబ్ వారు సూర్యవంశి స్పిన్నింగ్ మిల్లులో 'కుష్టు వ్యాధి-దాని నివారణ' అనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

కుష్టువ్యాధి ఇతర వ్యాధులవలే క్రిముల ద్వారా ఒకటి నుండి మరొకరికి సోకదని ఈ వ్యాధి వంశపారంపర్యంగాగాని, దురువ్యసనాల వలనగాని రాదని ఆయన చెప్పారు. వ్యాధి ఎవరికైనా సోకగలదని ఈ వ్యాధి రాకుండా తీసుకోదగిన ముందు జాగ్రత్తలు ఏమీలేవని అన్నారు. వ్యాధిగ్రస్తులైనవారు సరైన సమయంలో దాన్ని గుర్తించి మంచి మందులు వాడాలని ఆయన తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖలో పనిచేసిన లయన్ లక్ష్మీద్రి బదిలీ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పార్టు భువనగిరి ఆధ్వర్యంలో ఆయనకు వీడ్కోలు పలుకుతూ గత సంవత్సరం ఆ క్లబ్ ప్రధాన కార్యదర్శి అందించిన సేవలను కొనియాడారు. లయన్స్‌సభ్యులు ప్రసంగించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఆర్.అశోక్ శ్రీ లక్ష్మీద్రికి మెమొంటోను అందజేశారు.

ఇ.బి.సి. లకు స్వయం ఉపాధి పథకాలు

త్రివేండ్రం, సెప్టెంబరు 26: ప్రభుత్వం పెద్ద ఎత్తున స్వయం ఉపాధి కార్యక్రమాన్ని చేపట్టాలనుకుంటోందని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలనుకుంటోందని ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాల కంటే మరింత ఉపయుక్తమైన ప్రభుత్వ రంగ డీలర్‌షిప్‌లను, ఏజెన్సీలను ఈ వర్గాలకు చెందిన యువజనులకు అప్పగించాలని ప్రభుత్వం యోచిస్తోందని ఆయన ఇక్కడ ఆదివారం జనతాదళ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలిపారు.

ఈ చర్యవల్ల ఏజెన్సీలను మంజూరు చేయడంలో ప్రబలిపోయిన అవినీతి, బంధుప్రీతిని దెబ్బతీయవచ్చునేని ప్రధాని తెలిపారు.

వెనుకబడిన తరగతులకు ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు కేటాయించే విషయం గురించి విద్యార్థులు గోరంతలు కొండంతలు చేసి ఆలోచిస్తున్నారని అంటూ ఏటా ఈ తరగతులకు చెందిన వారు ఐ.ఏ.ఎస్.లో 150 మందికి మించిలేరని, ప్రభుత్వంలోని ఒక టన తరగతి పోస్టులలో వెయ్యి మందికి మించిలేరని ప్రధాని తెలిపారు.

27 శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పటికి అవి 40 వేల పోస్టులకు మించవని ఆయన స్పష్టం చేశారు.

100,000 ఉద్యోగాలు కల్పించేందుకు క్యాబినెట్ సెక్రటేరియట్ స్వయం ఉపాధి పథకాన్ని రూపొందిస్తోందని, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన 70 వేలమంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తోందని అధికార ప్రతినిధి విలేకర్లకు తెలియజేశారు.

ఉపాధి కల్పన ఎనిమిదవ ప్రణాళికలో ఒక కీలకమైన లక్ష్యమని, ఈ ప్రణాళిక కాలంలో ఉత్పాదక ఉద్యోగాలలో 3 శాతం పెరుగుదల ఉండాలని ప్రతిపాదించినట్లు ప్రధాని తెలిపారు.

పనిచేసే పాక్కును ప్రాథమిక పాక్కు చేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

పత్రికల్లో వచ్చిన విధంగా మండల్ కమిషన్ నివేదికను ప్రధాని ఎప్పుడు పూర్తిగా నమ్మర్తిస్తానని అనలేదని ఆయన తెలిపారు.

చైర్మన్ లేనిపౌరగ్రంథాలయశాఖమూగపోయిందా?

హైదరాబాద్, సెప్టెంబరు 26: ఇరవై సంవత్సరాల క్రితం మన రాష్ట్ర గ్రంథాలయనిర్వహణ పరిశీలించేందుకు ఢిల్లీ నుండి వచ్చిన గ్రంథాలయ పరిశీలనకమిటీ వారు ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయ నిర్వహణ ఎలా జరుగుతున్నదో, అదే ఇతర రాష్ట్రాలవారికి మార్గదర్శకం అని, తమ అభిప్రాయం ప్రకటించారు.

మనరాష్ట్ర పౌరగ్రంథాలయ శాసనం ననుసరించే, మహారాష్ట్ర మొదలైన

"కాప్రామున్సిపాలిటీకి ఇన్‌ఛార్జికమిషనర్"

కాప్ర, సెప్టెంబరు 26: కాప్ర మున్సిపల్ కార్యాలయానికి ఇన్‌ఛార్జి కమిషనర్‌గా, గతంలో మేనేజర్‌గా పనిచేసిన మహ్మద్ ఇద్దాతుల్లా నియమించబడ్డారు.

ఈ విషయాన్ని మున్సిపల్ చైర్మన్ శ్రీ బి.రాజిరెడ్డి మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో తెలియచేశారు. అదేరోజునుండి శ్రీ మహ్మద్ ఇద్దాతుల్లా ఇన్‌ఛార్జి కమిషనర్‌గా పదవీబాధ్యతలు స్వీకరించినట్లుగా శ్రీ రాజిరెడ్డి తెలిపారు.

శ్రీ ఇద్దాతులా గతంలో వివిధ మున్సిపల్ కార్యాలయాలలో వివిధ స్థాయిలలో పనిచేసి, అనుభవం గడించారు. ఆయన అధికార నేతృత్వంలో కాప్ర మున్సిపాలిటీ వేగంగా పనులు, అభివృద్ధి సాధించగలుగుతుందని కౌన్సిలర్లు, ప్రజలు ఆశిస్తున్నారు.(కం)

దేవీనవరాత్రి ఉత్సవవేడుకలు

నాగర్‌కర్నూల్ సెప్టెంబరు 26: నాగర్‌కర్నూల్ పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఈనెల 20వ దేవీనవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా ప్రారంభమయినాయి. పురప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ ఉత్సవాలకు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో శమిదర్శనం, సమారాధన, దుర్గాష్టమి జరుగుచున్నాయి. ఈ ఉత్సవాలకొరకు, దేవాలయాన్ని అలంకరించారు. పూజాకార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదములను, వాసవికళ్యాణమంటపంలో ఇచ్చుచున్న ఈ ఉత్సవాలు 28న శ్రీ డి.రామకృష్ణశర్మచే శమిపూజాతో సమాప్తమగునని దేవాలయం కార్యవర్గం తెలిపింది.

చెన్నాకూడా ఎన్టీఆర్ దారేనా?

జమ్మలమడుగు, సెప్టెంబరు 26: తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగస్తులను నిర్లక్ష్యంచేసి వారి సమస్యలపై ఎలాంటి చర్య తీసుకొనక నిరంకుశ ధోరణి అవలంబించి పతనం అయిందనీ కడపజిల్లా ఎన్.జి.వో. సంఘం అధ్యక్షులు శ్రీ సుబ్బన్న తెలియజేశారు.

కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని మొట్టమొదట అభినందించినది ఎన్.జి.వో.లనీ వారి సమస్యలపై తాము తప్పకుండా న్యాయం చేయగలమని ముఖ్యమంత్రి చెన్నారెడ్డి హామీ ఇచ్చి నెలలు అయినా తమ మాట నిలుపుకొనక వారి హామీని వమ్ముచేశారని ఆయన ఆరోపించారు.

తాము అనేకమార్లు ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిని కలుసుకొని ఎన్.జి. వో.ల సమావేశం ఏర్పాటుచేసి తమ సమస్యలపై న్యాయం చేయమని అర్థించినా, ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ఎన్.జి. వోల సమావేశం ఏర్పాటుకు అవకాశం ఇవ్వకుండా తప్పుకొంటున్నారనీ ఆయన అన్నారు. శ్రీ చెన్నారెడ్డి కూడా పని లేని దినాలలో కూలిలేదు అన్న ధోరణిని అనుసరిస్తూ ఎన్.టి.ఆర్. పోయిన మార్గంలో పోతున్నారని ఎన్.టి.ఆర్. గతంలో సమ్మెలో పాల్గొన్న ఎన్.జి.వో. లకు 53 రోజులకు కనీసం నెలరోజుల జీతం మంజూరుచేసి కొంతవరకు న్యాయం చేయగా రాష్ట్రప్రజలు ఆశించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన శ్రీ చెన్నారెడ్డి తతిమా 23 రోజుల సమ్మెకాల జీతాన్ని తిరకాసు పెట్టి "నోవర్క్ నో పే" అన్న రూలు అమలు పరుచుటకు ప్రయత్నిస్తున్నారనీ ఆయన విమర్శించారు.

బెదిరింపులకు లొంగిపోము

నాగపూర్, సెప్టెంబరు 26: జాతీయ ఫ్రంట్ ప్రభుత్వాన్ని బలపరిచే ఏ పార్టీ అయినా 'బ్లాక్ మెయిల్ ఎత్తుగడలను' అవలంబిస్తే జనతాదళ్ లొంగబోదని కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి శ్రీ సుబోధ్‌కాంత్ సహాయ్ తెలిపారు.

ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు మిత్రపక్షాలకు ఉందని, అయితే మద్దతును ఉపసంహరించుకుంటామనే బెదిరింపుతో వారు ప్రభుత్వంపై తమ అభిప్రాయాలు రుద్దలేరని ఆయన ఇక్కడ విమానాశ్రయంలో విలేకర్లకు తెలిపారు.

రామజన్మభూమి విషయంలో బి. జె. పి. తన మద్దతును ఉపసంహరించుకుంటానని అనడం గురించి ప్రస్తావిస్తూ మిత్రపక్షాలు మద్దతు ఉపసంహరించుకునే పక్షంలో వారి బెదిరింపులకు లొంగిపోయే కన్నా జనతాదళ్ ప్రతిపక్షంలో కూర్చోడాన్నే నమర్తిస్తుందని శ్రీ సహాయ్ అన్నారు.

శాంతి, భద్రతల పరిరక్షణ కోసం రామజన్మభూమి-బాబ్రీమసీదు వివాదంలో శాంతియుత వాతావరణానికి భంగం కలిగించడానికి ప్రయత్నించే వారిపై ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయమ్ సింగ్ యాదవ్ తగిన చర్యలు తీసుకుంటారని తాను నమ్ముతున్నట్లు శ్రీ సహాయ్ తెలిపారు.

ఈ వివాదం హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం ముందున్నదని, ఈ నెల 7వ తేదీ నుండి ధర్మాసనం ఈ కేసును రోజూ విచారిస్తోందని ఆయన తెలిపారు. ఇందులో 900 మంది సాక్షులు ఉన్నారని, అక్టోబరు 30వ తేదీ లోపు కోర్టు తీర్పు ఇవ్వగలదని తాను ఖచ్చితంగా చెప్పలేనని, ఆయన తెలిపారు. విశ్వహిందూ పరిషత్ అక్టోబరు 30వ తేదీన ఆలయ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించాలనుకుంది.

మండల్ కమిషన్ సిఫార్సుల అమలు విషయంలో కేంద్ర నిర్ణయాన్ని శ్రీ సహాయ్ సమర్థిస్తూ కొన్ని శక్తులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం యువకులను రెచ్చగొడుతున్నాయని అన్నారు. ఈ విషయంలో శ్రీ రాజీవ్ గాంధీ తన ద్వంద్వ వైఖరిని మానుకోకపోతే ఆయన తన పార్టీలో ఏకాకి కాక తప్పదని సహాయ మంత్రి శ్రీ సుబోధ్‌కాంత్ తెలిపారు.

తెలుగుదేశం పార్టీసమావేశం

కర్నూలు, సెప్టెంబరు 26:(నవవార్త) సభ్యత్వనమోదు గురించి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఇటీవల సమావేశమై చర్చించింది. సమావేశానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ ఎన్.ఫరూక్ అధ్యక్షత వహించారు. సమావేశం టిడిపి కార్యాలయంలో జరిగింది. జిల్లా కన్వీనర్ శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్‌తోపాటు ఎమ్మెల్యేలు శ్రీ బి.వి. మోహన్ రెడ్డి, శ్రీ రాజరత్నరావు పాజరైనారు. కమిటీ సభ్యులు, అనుబంధ సంస్థల కన్వీనర్లు, ఎం.పి.పి. అధ్యక్షులు పాజరైనారు.

సింగరేణికార్మికులకు పండుగఅడ్వాన్సు హెచ్చింపు

హైదరాబాద్, సెప్టెంబరు 26: సింగరేణి గనుల కంపెనీ యాజమాన్యం పండుగ అడ్వాన్సు రు.250 నుంచి రు.500 లకు మరికొందరికి రు.500 నుంచి రు.1000లకు పెంచాలని నిశ్చయించింది.

సమ్మె చేస్తున్న కార్మికులు వెంటనే విధులకు హాజరు కావలసిందిగా కోరింది.

వోట్ల తాసనాలు చేశారని, మాజీ ఎం.ఎల్.సి. శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు అన్నారు. స్వతంత్రంరాక ముందే గ్రంథాలయ ఉద్యమంలో మన రాష్ట్రం ముందున్నదని, నాటి గ్రంథాలయ నాయకులు కొందరు రాజకీయ నాయకులై అనేక పదవులు అధిష్ఠించారని 1975 వరకు శరవేగంతో ప్రగతి సాధించిన మనరాష్ట్ర గ్రంథాలయరంగం నాటి నుండి తాబేలు నడక సాగిస్తున్నదని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే 1986-87 సంవత్సరంలో "మండల కేంద్రాలలో గ్రంథాలయస్థాపన" అనే ఉద్దేశ్యంతో 640 గ్రంథాలయశాఖలు ప్రారంభించారు. పేరుకుమాత్రమే ఈ గ్రంథాలయాలస్థాపనకాని అందులో చాలాగ్రంథాలయాలలో పుస్తకాలు, పత్రికలు, ఫర్నీచర్ సప్లయి కాలేదని ఆయన తెలిపారు.

పౌరగ్రంథాలయవ్యవస్థ పటిష్టంగా, ప్రగతిసాధించుటకు అనవసర జాప్యాలు నివారించుటకు 1989లో రాష్ట్ర గ్రంథాలయపరిషత్ ఆవిర్భవించిందని, ఇది గ్రంథాలయాల అభివృద్ధికి శుభసూచకంగా భావించినా, ఆ కమిటీ ఒక్క సమావేశం మాత్రమే జరిపిందని, డిశంబర్ 1989లో జరిగిన రెండవసమావేశంలో సుమారు 100 ముఖ్యమైన విషయాలలో నిర్ణయాలు తీసుకున్నా, ఈనాటికి అవి అమలుకాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా గ్రంథాలయసంస్థలు ప్రభుత్వ అధ్వర్యంలోని గ్రంథాలయాల నిర్వహణ, ఇతర విషయాలలోను అనుమతి ఇవ్వవలసినది ఈ పరిషత్ అయితే డిశంబర్‌లో ఆ పరిషత్‌చైర్మన్ రాజీనామాచేయటంతో ఈ కార్యకలాపాలు స్తంభించిపోయాయని, జిల్లా గ్రంథాలయసంస్థలు చేసేది ఏమీలేక నిర్వీర్యమై పోయాయని ఆ చైర్మన్‌పోస్టు భర్తీకి నోచుకోలేదని, శ్రీ కోటేశ్వరరావు అన్నారు.

జిల్లా గ్రంథాలయసంస్థల బడ్జెట్ ఆమోదించేది పరిషత్ కాబట్టి, వాటి బడ్జెట్ నేటి వరకు ఆమోదించలేదని ఫలితంగా గ్రంథాలయాలకు పుస్తకాలు, ఫర్నీచర్ సప్లయి లేదని పుస్తకాలు లేని గ్రంథాలయాలు ఎందుకని ఆయన అన్నారు. వేగంతో ప్రచురితమవుతున్న సాహిత్యం గ్రంథాలయాలలో చోటుచేసుకోకపోతే చదువరులస్థితి ఏమిటని పుస్తకాల ధరలు ఎక్కువగా ఉన్నందున సామాన్య చదువరికి గ్రంథాలు ఖరీదు చేసే స్థోమత లేదని, ఆయన బాధ వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి డా.చెన్నారెడ్డి లోగడ మంత్రిగానూ, ముఖ్యమంత్రిగానూ పనిచేసిన సమయంలో గ్రంథాలయాల అభివృద్ధికి సహాయం చేశారని, గ్రంథాలయరంగం అంటే వారికి ఆసక్తి వుందని, నిర్వీర్యమై, అధ్వాన్నంగానున్న గ్రంథాలయరంగం విషయం పరిశీలించి రాష్ట్ర గ్రంథాలయపరిషత్‌కు చైర్మన్‌ని వెంటనే నియమించి, గ్రంథాలయ అభివృద్ధికి వీలుగా సత్వరచర్య తీసుకొని, పౌరగ్రంథాలయశాఖను పూర్తి స్వతంత్రం చేయవలసిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

పాలవినియోగదారులకు "పెట్రాబిక్" పాలుసరఫరా

లాలాపేట, సెప్టెంబరు 26: లాలాపేటలోనున్న రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సమాఖ్యవారు, జంటనగరాలలోని పాల వినియోగదారులకు గతంలో సరఫరా చేస్తూ నిలిపివేసిన, 'పెట్రాబిక్' పాల సరఫరాను త్వరలో తిరిగి ప్రారంభిస్తామని సమాఖ్య అధ్యక్షులు శ్రీ కొండపల్లి చంద్రమౌళిరెడ్డి తెలియచేశారు.

జంట నగరాలలోని ప్రజలకు మార్కెట్‌లో గత నెలరోజులనుండి పెట్రాబిక్ పాలు లభించటంలేదని, పాల వినియోగదారులు చేస్తున్న ఫిర్యాదును, ప్రజల ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చిన సందర్భంగా మాట్లాడుతూ శ్రీ చంద్రమౌళిరెడ్డి పైవిధంగా వివరణ ఇవ్వటం జరిగింది.

పెట్రాబిక్ పాలను ప్యాకెట్లలో ఉంచి నందున నెలరోజుల వరకు నిల్వ ఉంచుకోవచ్చునని, పాలసరఫరా సక్రమంగా జరిగినా, లేకున్నా ఈ పాల ప్యాకెట్లవల్ల ఇబ్బందులు తొలగిపోతున్నాయని వివిధ వర్గాల ప్రజలు తెలియచేశారు.

అయితే మార్కెట్లోకి పాల ప్యాకెట్ల నిలిపివేత విషయంలో, సమాఖ్య అధ్యక్షులు వివరణ ఇవ్వటం జరిగింది. గత జూలై, ఆగస్టు నెలల్లో పాల ఉత్పత్తి తక్కువగా ఉన్న కారణంగా, 'పెట్రాబిక్' పాలసరఫరా ఆగిపోయిందన్నారు. శుద్ధమైన, చిక్కని మంచిపాలు ఉంటేనే పెట్రాబిక్ పాల ఉత్పత్తి జరుగుతుందనీ, డైరీకి అటువంటి పాలు ప్రస్తుతం సరఫరా కావడంలేదని, అందువల్లనే ఆ పాలను నిలిపివేశామని శ్రీ రెడ్డి వివరించారు.

అయితే ఇప్పుడిప్పుడే పాల ఉత్పత్తి పెరుగుచున్నదనీ, విజయవాడ ప్రాంతాలనుండి పెట్రాబిక్ పాలను తెప్పించటానికి కృషి చేస్తున్నామనీ, త్వరలోనే జంట నగరాల పౌరులకు పెట్రాబిక్ పాలను అందజేస్తామని శ్రీ చంద్రమౌళిరెడ్డి తెలిపారు.(కం)

దినఫలం

గురువారం
27-9-1990
గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. ఆశ్వయుజ మాసం, శు. అష్టమి: గురువారం.

1990వ సంవత్సరం సెప్టెంబర్ 27 గురువారం, గురు: శు. అష్టమి: రా. 8-40, మూల: ప. 2-18, వర్జ్యం: ప. 12-31 మొదలు 2-18 వరకు.

వర్జ్యం: రా. 12-52 మొదలు 2-38 వరకు.

1990వ సంవత్సరం సెప్టెంబర్ 28 శుక్రవారం, శుక్ర: శు. నవమి: రా. 10-26, పూ.షా: సా. 4-44, వర్జ్యం: రా. 1-20 మొదలు 3-03 వరకు.

మేషం : పత్రికాధిపతులకు, పత్రికారంగాన శ్రమించు వారికి పాత్రికేయులకు వంపిణీదారులకు, చలన చిత్రరంగాన శ్రమించు వారికి నటీనటులకు అనుకూల దినం.

వృషభం : శుభదాయకం, ఆరోగ్యదాయకం, ఆనందదాయకం, శుభకార్యాలోచనలకు అనుకూలదాయకం, గ్రహించాలి.

మిధునం : దూరప్రాంతాల నుండి మీ సహాయమర్థించి పరిచితులు రానున్నారు. అతిథి అభ్యాగతులను ఆదరించవలసిన దినం.

కర్కాటకం : వృత్తియందు అనుకూలత గలదు. యత్నకార్య సాఫల్యతకు అనుకూలం. రాజకీయవాదులకు మేలు. 'గురుని' ఆశీస్సులున్నాయి.

సింహం : సభామర్యాదయున్నది. యత్న కార్యసిద్ధి, ఆదాయవృద్ధి, ఆరోగ్యవృద్ధి 'జాయింటు' వ్యాపారానుకూలతకు ఆస్కారం.

కన్య : సభామర్యాదయున్నది. 'సినీ' రంగానుకూలత కొందరకు, వంపిణీదారులకు మేలు. పాత్రికేయులకు అనుకూలత గలదు.

తుల : అభిమానులున్నారు. రాజకీయంగా మీకే అనుకూలం. 'స్వాతి' వారికి మరీ మేలు. వ్యవహార రీత్యా అనుకూలం.

వృశ్చికం : బహుదూరానికి వెళ్ల వలసి రావచ్చు. ప్రయాణం సాగించటం మేలే. వస్తు వాహన సేకరణకు ఆస్కారం, ధనలోపం లేదు.

ధనుస్సు : ప్రజారంగాన ప్రసిద్ధి. 'వక్రీకాని' శనిలాభదాయకుడు. అప్రయత్నాదాయం. శుభదాయక దినం, గ్రహించండి.

మకరం : ఆప్తమిత్ర సమాగమం.. యత్నకార్యసిద్ధి. ధనదాయకం, శుభదాయకం, రాజకీయంగా మేలు అప్రయత్నాదాయం.

కుంభం : దూరప్రాంతాల నుండి బంధువులు రానున్నారు. అభిమానించే వారున్నారు. సహాయం చేయవలసిన వారు వేధించుట గమనార్హం.

మీనం : 'గురుడు' అనుకూలుడు. రాజకీయవాదులకు మేలు, శుభదాయక దినం. 'సాయంకాలాన' ఏదో మేలు జరుగనున్నది. యత్నకార్యసిద్ధి. ఉత్తముల స్నేహం లాభప్రదం కానున్న దినం.

-విద్వాన్ కోటపత్యరంగయ్యశాస్త్రి

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

బాలచంద్రుడు - వెంకటేశ,నక్షత్రగిరి, మీరాడీలక్స్,శోభన,శ్రీదేవి, శీష్‌మహల్, వెంకటాద్రి,రాఘవేంద్ర, శ్రీకృష్ణచిత్రమందిర్(ఉప్పల్)
విష్ణు - దీపక్,అంజలి,రాజధాని, రామచంద్ర,మీరా, గీత(రామచంద్రాపురం)
సాహసఘట్టం - తారకరామ,మనోహర్, లక్ష్మీకళ,సురేష్, జ్యోతి(రామచంద్రాపురం)
లొబ్బిబిరాజా - సుదర్శన్70,రాజేశ్వర్
మామాశ్రీ - శ్రీనివాస,సత్యం, ద్వారకామాయి
ఇరుగిల్లుపొరుగిల్లు - సుదర్శన్35, ప్రశాంత్,శ్రీనివాస(ఉప్పల్)
ఇద్దరూఇద్దరే - ఓడియన్
అంజలి - సంధ్య35
కర్తవ్యం - శాంతి
కొండమీదిపాం - దేవి70
మగాడు - సంధ్య70,గోకుల్, అంబా,అరాధన
బుజ్జిగాడిబాబాయ్ - సుభాష్,సుష్మ, స్వామి(సనత్‌నగర్)
నవవసంతం - మేనక
ధర్మ - అప్సర,నవరంగ్
ఎదురులేనిమనిషి - బాలాజి
మనసుమమత - కల్పన
పున్నమినాగు - శ్రీలక్ష్మి
నాయకురాలు - షాథియేటర్
ముద్దులమేనల్లుడు - పల్లవిడీలక్స్
అత్తకుయముడుఅమ్మాయికి మొగుడు - కోదార్క
బొమ్మమాటబంగారుబాట - విజయలక్ష్మి

హిందీ

కాలేజ్‌గరల్ - రామకృష్ణ35,అజంతా, పరమేశ్వరి,షమా
షేరాషంషేరా - ప్యాలెస్,నటరాజ్, సూరజ్,రామా
శేష్‌నాగ్ - మహేశ్వరి,మంజు, మిలన్,శ్యామ్,తిరుమల, విమల్,యాదగిరి,రాజాడీలక్స్
అషిఖి - వెంకటరమణ,గంగ, అమరావతి
ఘాయల్ - సంతోష్,శ్రీరమణ
అజ్‌కాఅర్జున్ - ప్రతాప్
దిల్ - సప్న
దూధ్‌కాకర్జ్ - జమృద్
జిందగానీ - సత్య
తేరీమెహర్బానియా - లత

ఇంగ్లీషు

వాంపైర్‌ఇన్‌వెనీస్ - షాలిమార్, లాంబా,కమల్,రాజ్యలక్ష్మి(ఉప్పల్)
రివెంజ్ - సూర్య70,సంగీత70
నెవర్‌సేనెవర్‌ఎగైన్ - సూర్య35
రైవల్స్ - ఆనంద్
వెల్‌కమ్‌టు18 - స్టెర్లింగ్
ఫైర్‌ఫాక్స్ - కుమార్70
మర్డర్‌రాక్ - స్కైలైన్

మలయాళం

కామకన్య - లైట్‌హౌస్
ఇదాభిడేవరే - పద్మావతి

ఉదయం ఆటలు

తెలుగు

మామాశ్రీ - సంధ్య70,అజంతా
మనసుమమత - శ్రీనివాస
అంజలి - తారకరామ,ఆరాధన,గంగ
సాహసఘట్టం - సుభాష్,మీరా
నాగపౌర్ణమి - బాలాజి
ఇద్దరూఇద్దరే - వెంకటరమణ, రామచంద్ర
కర్తవ్యం - సంధ్య35,మంజు,విమల్
మగాడు - శాంతి
జగదేకవీరుడుఅతిలోకసుందరి - ఓడియన్,నటరాజ్
నాయకురాలు - రాజధాని
నిశరాత్రి - సురేష్,మేనక
పున్నమినాగు - సుష్మత
నవవసంతం - ప్రశాంత్,సత్యం
బొబ్బిలిరాజా - అమరావతి
ముద్దులమేనల్లుడు - కోదార్క
మహానగరంలోమాయగాడు - అంజలి,మహేశ్వరి
ఇరుగిల్లుపొరుగిల్లు - రామకృష్ణ35
నేరంనాదికాదుఆకలిది - విజయలక్ష్మి
రక్తంచిందినరాత్రి - లక్ష్మీకళ

హిందీ

జవానీజిందాబాద్ - సంతోష్
పైలాట్ - కుమార్70
అజ్‌కాఅర్జున్ - సప్న
ఆషిఖి - ఆనంద్
శేష్‌నాగ్ - షమా
దూధ్‌కాకర్జ్ - మిలన్
షేరాషంషేరా - రాజాడీలక్స్,శ్యామ్
జంగిల్‌లవ్ - పరమేశ్వరి
సవేరావాలీగాడీ - జమృద్
శక్తి - గోకుల్

ఇంగ్లీషు

నెవర్‌సేనెవర్‌ఎగైన్ - సంగీత70

జిల్లాలోని ఎ.ఎన్.ఎం. పోస్టుల భర్తీకి హామీ

నిర్మల్, సెప్టెంబరు 26: ఆదిలాబాద్‌జిల్లాలో ఖాళీగావున్న 95 ఎ.ఎన్.ఎం.పోస్టులను భర్తీచేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి గోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్‌జిల్లా నిర్మల్‌కు సమీపంలోని తెలుగుబాల మహిళాప్రగతి ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న నర్సులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మంచి క్రమశిక్షణతో వ్యవహరించి శిక్షణ పొందిన నర్సులను నర్సింగ్ ప్రిన్సిపాల్‌సత్యనారాయణను, ప్రాంగణం స్టాఫ్‌ను వైద్యశాఖాధికారి అభినందించారు. కలెక్టర్‌తో ఇతర ఉన్నతాధికారులతో చర్చించి నర్సుల పోస్టులను భర్తీ చేయడానికి కృషిచేయగలనని హామీ ఇచ్చారు.

అక్టోబర్ మొదటి మంచి ఎ.ఎన్.ఎం. లకు ఫీల్డ్ శిక్షణతో నిమిత్తం లేకుండా తాలూకాకేంద్రాలలో శిక్షణ ఇప్పించడానికి డాక్టర్లతో మాట్లాడగలనని తెలిపారు. శిక్షణ పొందినవారు మానవతా దృక్పథంతో గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి సేవలందించాలని కోరారు.

తెలుగుబాల మహిళాప్రగతి ప్రాంగణం అధికారి సీతామహాలక్ష్మి ప్రసంగిస్తూ ఇక్కడ 42 మందికి ఎ.ఎన్.ఎం కోర్సులో శిక్షణ ఇస్తున్నట్లు దీనికోసం డి.ఆర్.డి.ఎ., యూనిసెఫ్‌వారు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రాక్టికల్స్ నిమిత్తం అక్టోబర్ మొదటినుండి లక్ష్మణచాందా పి.హెచ్.సి.కి 20 మంది మహిళలను నిర్మల్ సివిల్ ఆస్పత్రిని రెండుగ్రూపులుగా పంపగలమని ఆమె తెలిపారు.

నర్సింగ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ ప్రసంగిస్తూ 1977 లో ఎ.ఎన్.ఎం. కోర్సు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 11 మహిళా ప్రాంగణాలున్నట్లు వీటిలో నాలుగు జిల్లాలలోని ప్రాంగణాల్లో ఈ కోర్సును ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వీటిలో ఆదిలాబాద్‌జిల్లా కేంద్రానికి మంచి పేరుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో డా. సిద్దిరాములు, సారంగపూర్ పి.హెచ్.సి. అధికారి డా. వినోద్‌రావ్, నిర్మల్ ప్రసూతి కేంద్ర అధికారి నిర్మలాదేవి ప్రసంగించారు.

తుంగతుర్తిలో విద్యుత్ రెవిన్యూ కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలి

తుంగతుర్తి, సెప్టెంబరు 26: నల్గొండజిల్లా తుంగతుర్తి పాత తాలూకా కేంద్రంలో ఎలక్ట్రికల్ రెవెన్యూ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే మాతనకల్, జె.ఆర్.గూడెం మండలాల ప్రజలకు సౌకర్యం కల్గుతుందని వెంపటి గ్రామ సర్పంచ్ శ్రీ దాయం విక్రంరెడ్డి అన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గంలోని మాతనకల్, జె.ఆర్.గూడెం, తొండా తిర్మలగిరి, తుంగతుర్తి మండలాల విద్యుత్ వినియోగదారుల సౌకర్యంకోసం తలపెట్టిన విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటుచేయనున్న తొండా తిర్మలగిరి గ్రామంలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే అధికారుల ప్రతిపాదనను విరమించుకోవాలని శ్రీ విక్రంరెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనివల్ల కేవలం తిర్మలగిరి మండల గ్రామాల ప్రజలకే సౌకర్యం కల్గుతుందని మిగిలిన మూడు మండలాల ప్రజలు ఇబ్బందులెదుర్కొనవలసి వస్తుందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తుంగతుర్తి కేంద్రంలోనుండగా ఈ కార్యాలయం మాత్రం తిర్మలగిరిలో ఏర్పాటు చేయడం ఆశ్చర్యంగా ఉందని శ్రీ రెడ్డి అన్నారు.

మిగిలిన మూడు మండలాలలోని సుమారు 45 గ్రామాల ప్రజల అవసరాలను దృష్టియందుంచుకొని ఈ కార్యాలయాన్ని తుంగతుర్తిలోనే ఏర్పాటు చేయాలని శ్రీ విక్రంరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మూసీలో నీరులేదు

సూర్యాపేట, సెప్టెంబరు 26: మూసీ ప్రాజెక్టుగేట్లు (వాటరుగేట్

ఆంధ్రపత్రిక
శివలెంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938–1972

హక్కుకు హామీ

కృష్ణానది మిగులు జలాలపై సోమవారంనాడు అసెంబ్లీలో చర్చ సెగలు, పగలు చిమ్మినప్పటికీ కూలంకషంగానే జరిగింది. రాష్ట్ర ప్రజల మనుగడతో ముడిపడిన అత్యంత ప్రధానమైన ఈ సమస్య పట్ల ప్రభుత్వ వైఖరి కూడా స్పష్టపడింది.

బచావత్ అవార్డుప్రకారం కృష్ణ మిగులు జలాలపై వచ్చే పదేళ్లపాటు మనకున్న హక్కు తిరుగులేనిదని, దానిని వదులుకోబోమని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటించడం ప్రభుత్వ దృఢవైఖరిని సూచిస్తున్నది. ఈ విషయంపై ఇంత వరకు కమ్ముకున్న అనుమానమేఘాలను ఇది పటాపంచలు చేస్తున్నది. దీనితో మిగులు జలాలపై పూర్వపుతెలుగుదేశం ప్రభుత్వ వైఖరికి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి తేడా లేదని రూఢి అవుతున్నది. అయితే ఉన్న తేడా అంతా ఒక్క అంశం మీదనే. బచావత్ ప్రకారం మిగులు జలాలు ప్రస్తుతానికి పూర్తిగా మనవే కాబట్టి వాటిపై ఎటువంటి చర్చలోనూ పాల్గొనవలసిన పని లేదని తెలుగుదేశం అధినేత ఎన్.టి. రామారావు వాదిస్తున్నారు. హక్కు మనదే అయినప్పటికీ తెలుగుగంగ ప్రాజెక్టుకు అనుమతి సంపాదించుకోవడానికి ఇరుగు పొరుగుల సహకారం అవసరమని అందుచేత వారితో చర్చించడమే విజ్ఞత అనిపించుకొంటుందని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి భావిస్తున్నారు.

మిగులు జలాల ఆధారంగా తెలుగుగంగ ప్రాజెక్టును రూపొందించి చేపట్టిన ఘనత ఎన్.టి. రామారావుదే. మిగులు జలాలు మిథ్య అని కాంగ్రెస్‌లోని ఒక వర్గం గొంతు చించుకొని గొడవ పెట్టినా, కేంద్రంలోని అప్పటి కాగ్రెస్ పాలకులు కర్నాటక, మహారాష్ట్రలను రెచ్చగొట్టి తెలుగుగంగకు అడ్డు చెప్పించినా, తమిళనాడు నుంచి నిధుల ప్రవాహం అర్థాంతరంగా ఆగిపోయినా అదరకుండా బెదరకుండా పరిమిత వనరులతోనే ప్రాజెక్టు పనిని మందకొడిగానైనా కొనసాగింపజేసిన ఘనత కూడా ఆయనదే. అయితే చాలినన్ని నిధులు సమకూర్చుకొనడానికి తప్పనిసరి అవసరమైన కేంద్ర జల సంఘం అనుమతిని మాత్రం ప్రాజెక్టుకు ఎన్.టి. రామారావు సాధించుకోలేకపోయారు. ముఖ్యమంత్రుల చర్చలకు పోజరు కాకుండా ఆయన మొండికేయడం ఇందుకు కొంత కారణమని అంగీకరించక తప్పదు. అప్పుడున్న రాజకీయ కల్మష వాతావరణంలో చర్చలకు పోజరైతే మిగులు జలాలపై మనకు గల అప్రతిహతమైన హక్కు విషయంలో రాజీపడవలసి వస్తుందేమోననే భయం వల్లనే ఎన్.టి. ఆర్. ఆ విధంగా ప్రవర్తించారని అనుకుందాము. కాని ఇప్పుడు పరిస్థితి మారింది.

కృష్ణానది పరీవాహక రాష్ట్రాలు మూడింటిలోనూ కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉన్నది. అప్పటిలా ఇప్పటి కేంద్ర పాలకులకు తెలుగుగంగ పేచీని రగిలించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందే దురుద్దేశం ఉన్నట్లు కనుపించడం లేదు. పైపెచ్చు మిగులు జలాలపై రాజీపడే ప్రసక్తి లేదని, 2000వ సంవత్సరంలోగానే వాటిని వంపిణీ చేసుకోవాలనే కర్నాటక సూచనను అంగీకరించబోమని ముఖ్యమంత్రిడాక్టర్ చెన్నారెడ్డి శాసనసభా ముఖంగా స్పష్టం చేసిన పిదప చర్చలు అనవసరమనే వాదనను కొనసాగించడం అర్థరహితమనిపిస్తున్నది. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ వైఖరి ఇంతకు ముందు మైసూరు చర్చలలో ప్రతిపాదించిన నాలుగు సూత్రాలను పక్కనబెడుతున్నది. ఎగువ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలలో వారిని ఒప్పించి తెలుగుగంగకు కేంద్ర జలసంఘం అనుమతి లభించేలా చూస్తామనే ధ్వని ముఖ్యమంత్రి మాటలలో వినిపిస్తున్నది. సామరస్య మార్గంలోనే పనిని సానుకూలం చేసుకు వస్తానని చెబుతున్నప్పుడు ఆయనను శంకించవలసిన పని లేదు. చర్చలకు వెళ్లకుండా మొండికేయడం వల్ల లభించని కేంద్ర అనుమతిని చర్చల ద్వారా సాధించుకు రావడం నిస్సందేహంగా మేలైన విధానం.

అయితే మిగులు జలాలపై మనకు మరి పదేళ్లపాటుగల హక్కును వినియోగించుకొని తెలుగుగంగతోబాటు మరికొన్ని ప్రాజెక్టులను కూడా చేపట్టాలనే సూచన ఎంతవరకు ఆచరణసాధ్యమౌతుందో చెప్పలేము. చర్చను ఒక్క తెలుగుగంగకే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి చేసిన సూచన ఇక్కడ గమనించదగినది.

ఏమైతేనేమి మిగులు జలాలను గడువుకు ముందుగానే పంచుకుంటే తప్పేముందనే యోచనను తిరస్కరించినాటిపై ఈ శతాబ్దాంతం వరకు మనకున్న హక్కును వినియోగించుకోవాలనే స్పృహ డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వానికి కలగడం ఒక మంచి పరిణామం. మనకు గల ఎదురులేని ఈ హక్కును ఎగువ రాష్ట్రాలు గుర్తించని పక్షంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం కోరడం ద్వారానైనా మన హక్కును కాపాడుకోవలసి ఉంది. అలాగే ఎగువ రాష్ట్రాలు ముఖ్యంగా కర్నాటక రాష్ట్రం అప్పర్ కృష్ణ వంటి ప్రాజెక్టుల ఎత్తు పెంచివేసి కృష్ణాజలాలను అవధులు మీరి బంధించే ప్రయత్నం చేస్తే, దానిని వమ్ము చేయవలసిన బాధ్యత కూడా మన రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది.

కాశ్మీర్ సమస్యపరిష్కారం

కాశ్మీరు సమస్య కారణంగా భారత్-పాకిస్తాన్ దేశాలు మూడుసార్లు సైనిక సంఘర్షణలకు దిగాయి. అయినప్పటికీ ఆ సమస్య అపరిష్కృతంగానే- దక్షిణాసియా ప్రాంతంలోని అతి తీవ్ర సమస్యల్లో ఒకటిగానే ఈనాటికీ మిగిలి ఉంది. మళ్ళీ ఇప్పుడు ఇదే సమస్యపై భారత్-పాక్ సైనిక ఘర్షణకు తలపడే ప్రమాదం ఏర్పడింది.

విజానికి కాశ్మీర్ సమస్య భారత్-పాక్ దేశాలు స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పడిన నాటి నుంచీ నలుగుతోంది. బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా ఉండిన కాశ్మీర్ సంస్థానం భారత్-పాక్ దేశాల ఆవిర్భావంనాటికి రెండు చెక్కలయింది. ఒక భాగం జమ్మూకాశ్మీర్ రాష్ట్రంగా భారతదేశంలో మిగిలిపోగా, మరికొంత భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకోగలిగింది. ఈ పాక్ ఆక్రమిత భూభాగాన్నే 'ఆజాద్ కాశ్మీర్' అని వ్యవహరిస్తారు. కాగా, ఈ రెండు భాగాలనూ ఐక్యం చెయ్యడం అన్ని విధాలా న్యాయమయిన చర్యకాగలదని భారతదేశం పాకిస్తాన్ రెండూ ప్రకటిస్తున్నాయి. అయితే, బ్రిటన్ పాలనలోని భారతదేశం విలీనప్పుడు (పాకిస్తాన్ ఆవిర్భవించినప్పుడు) కాశ్మీర్ ప్రజలు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా ప్రకటించారనీ, దాని ప్రకారం కాశ్మీర్ ప్రాంతాన్నంతటినీ భారతదేశంలో చేర్చాలని భారత ప్రభుత్వం వాదిస్తోంది. కాని పాకిస్తాన్ ఇందుకు అంగీకరించడంలేదు. జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోనూ, ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంలోనుకూడా ప్రజాభిప్రాయం సేకరణ జరగాలని కూడా పాక్ వాదిస్తుంది. అలా జరిపినట్లయితే ఆ ప్రాంతంలో అత్యధిక సంఖ్యాకులుగా ఉన్న ముస్లిం మతస్థులు పాకిస్తాన్‌లో చేరడానికి సుముఖత్వం ప్రకటిస్తారని పాక్ పాలకుల ఆశ.

భారత్-పాక్ దేశాల పరస్పర విరుద్ధ వైఖరులకు మూలం రెండు దేశాలూ ఆశిస్తున్న రాజకీయ ప్రయోజనాలేనని చెప్పాలి. ఈ ప్రత్యర్థి పక్షాలు పదే పదే సంకుచిత జాతీయవాద వైఖరులను ప్రోత్సహించి ప్రచారం చేస్తున్నాయి. ఈ ప్రచారాలకు బ్రహ్మాండమయిన స్పందన కూడా లభిస్తోంది. భారతదేశంలో కానీ, పాకిస్తాన్‌లో కానీ ఏవరయినా రాజకీయవేత్త కాశ్మీర్‌పట్ల వైఖరి గణనీయంగా మారిందని ప్రకటించిన పక్షంలో, అతగాడికి జనాదరణ ప్రబలంగా పడిపోకతప్పదు. అదీ నేటి పరిస్థితి.

జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో సామాజిక ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకోవడంతో భారత్- పాక్ సంఘర్షణ ప్రమాదాన్ని తీవ్రతరం చేస్తోంది. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అక్కడి ఆర్థిక సమస్యలను పరిష్కరించేటంత శక్తి సామర్థ్యాలు లేవు. భారత ప్రభుత్వ దళాలు పటిష్టమయిన చర్యలు తీసుకోవడం, దెబ్బకు దెబ్బగా ప్రతిస్పందించడంతో దేశంలోని ముస్లిం ఛాందసవర్గాలు ఆందోళన చెందుతున్నాయి. భారత ప్రభుత్వం అణచివేత వైఖరినీ, ముస్లిం వ్యతిరేక వైఖరినీ, పక్షపాత దృక్పథాన్నీ ప్రదర్శిస్తోందని ఛాందసవర్గాలు ఆరోపిస్తున్నాయి.

పాక్ ప్రతిపక్షాలు కాశ్మీర్ సమస్యను తమ రాజకీయ స్వప్రయోజనాలకు వాడుకున్నాయి. మాజీ ప్రధాని బేనజీర్ భుట్టో కూడా ఈ విషయంలో పాక్ ప్రతిపక్షాలతో పోటీకి దిగారు. ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి మూడుకోట్ల (పాకిస్తానీ) రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించడమే కాకుండా, ప్రధాన మంత్రి కాశ్మీర్ నిధి నుంచి మరో కోటిరూపాయలను కూడా కేటాయించారామె.

ఆ వెంటనే, పాక్ ప్రభుత్వం విభజనవాదులకు ఆర్థిక, సైనిక నైతిక సహాయాన్ని అందచేస్తోందని భారత ప్రభుత్వం విమర్శించింది.

ఈ ప్రాంతంలో సంఘర్షణాస్థితి తీవ్రమవుతున్న కొద్దీ సాంప్రదాయిక ఆయుధాల పోటీ తీవ్రాతితీవ్రం అవుతూ వచ్చింది. భారతదేశం, పాకిస్తాన్ రెండూ కూడా అణ్వస్త్రాల తయారీని ఏ క్షణాన్నయినా చేపట్టగల వైజ్ఞానికి సాంకేతిక సామర్థ్యం సంతరించుకున్న ఉన్న దేశాలుకావడంచేత పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. ఈ ప్రమాదంలో ఎప్పుడు వచ్చి పడుతుందన్న అంచనాల్లో తేడాలున్నాయేతప్ప, ముప్పు ఉందన్న విషయంలో విభేదాలకు తావు లేదు. ఈ రెండు ప్రభుత్వాలకు అణ్వస్త్రాల ఉత్పత్తిలో సహాయ పడగల శక్తులు అందుబాటులో ఉన్నాయన్న విషయం దృష్టిలో ఉంచుకోవాలి.

ఈ ఏడాది, రెండు దేశాలూ విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శులు రెండుసార్లు సమావేశమయి అనేక అంశాలు చర్చించారు. అయితే ఈ దేశాల విరుద్ధవైఖరులను సన్నిహితం చేసేందుకు జరిగిన యత్నాలు సఫలం కాలేదు. ఏ క్షణాన్నయినా ఈ దేశాలు రెండూ పరస్పరంతలపడవచ్చు. ఈ దేశాల అణ్వస్త్ర సామర్థ్యం దృష్ట్యా కాశ్మీర్ సమస్య దక్షిణాసియా ప్రాంతానికీ, ఆమాటకొస్తే ప్రపంచానికంతటికీ ముప్పుగా పరిణమించిందని చెప్పాల్సి ఉంది.

ఆయా దేశాల్లో కాశ్మీర్ సమస్యను రాజకీయ సాధనాల ద్వారా పరిష్కరించడం దాదాపు అసాధ్యమని చెప్పాలి. జమ్మూకాశ్మీర్ ప్రజలను తృప్తి పరచే నిమిత్తం భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలన్నీ విఫలమయ్యాయి. ఈ రాష్ట్రానికి దీర్ఘకాలిక ఆర్థిక రాజకీయ సహకారాన్ని ఇవ్వడం, ముస్లిం మతవర్గాలతో ఫలవంతమయిన చర్చలు ప్రారంభించడం అత్యవసరం. కాశ్మీర్ సమస్యను తీవ్రతరం కాకుండా నిరోధించడానికి ఈ చర్య వెంటనే తీసుకోవలసి ఉంది. భారత్-పాక్ ప్రభుత్వాలు పరస్పరం విశ్వాసం ప్రకటించే పక్షంలో కాశ్మీర్ సమస్యను ద్వైపాక్షిక స్థాయిలోనే శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చు.

అంతర్జాతీయ శక్తులూ సంస్థలూ ప్రజానీకం కూడా ఈ సమస్యా పరిష్కారానికి గొప్ప దోహదం చెయ్యగలవు. ముఖ్యంగా సోవియట్ యూనియన్, అమెరికా ఎంతో సహాయం చెయ్యగలవు. వాషింగ్టన్‌లో జరిగిన అమెరికా-సోవియట్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా గోర్బచేవ్-బుష్ కాశ్మీర్ సమస్యను గురించి చర్చించారు. అయితే ఈ అగ్రరాజ్యాధినేతల సంయుక్త ప్రకటనలో ఆ విషయాన్ని ప్రస్తావించలేదు. అయితే అగ్రరాజ్యాలు రెండూ, విడివిడిగా భారత్-పాక్ ప్రభుత్వాలకు నచ్చచెప్పి రెండు పక్షాల మధ్య సంభాషణలు ప్రారంభం కావడానికి దోహదం చేశాయని ప్రపంచానికంతటికీ తెలుసు. కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఈ విధమయిన బహుపక్షక కృషి ఫలవంతం కాగలదు.

– సదేజ్‌ద దరఫ్యేవ

'అపూర్వమైన' నాటక ప్రదర్శన

1983 డిసెంబర్‌లో గ్రాంతమ్‌లో ఒక అపూర్వమైన నాటక ప్రదర్శన జరిగింది. నాటకం జరుగుతున్నంతసేపు ప్రేక్షకులు కూర్చున్న ప్రదేశంలో నూదిపేస్తే వినబడేటంతటి నిశ్శబ్దం అలముకొంది. ఆ నాటకం పేరు "బ్యాగ్". అది హాస్యనాటిక. ప్రేక్షకులు ఒక్కసారి కూడా నవ్విన శబ్దం వినబడనంతటి నిశ్శబ్దం అలముకొందంటే, పేరుకే హాస్య నాటకం కాని, అందులో అసలు హాస్యమే లేదనుకొంటే పొరపాటు పడ్డట్టే.

ఇంతకూ అసలు విషయం ఏమిటంటే ఆ నాటకం ప్రదర్శించిన థియేటర్‌లో ఆ నాటకంలోని పాత్రధారులే తప్ప, ఒక్క ప్రేక్షకుడు కూడా లేరు. భాళీ సీటులో సీరియస్‌గా హాస్య నాటకం చేసిన "మనత" ప్రపంచంలో ఆ నాటకంలోని నటులకే చెందుతుంది. తమ హాస్యంతో ప్రేక్షకులను నవ్వించవలసిన పాత్రధారులు వివరికి తామే నవ్వులపాలయ్యారు. అయితే ప్రతం చెడ్డా ఫలం దక్కినట్లు, ప్రపంచ రికార్డులు పుస్తకంలోకి మాత్రం ఎక్కారు.

కృత్రిమ మానవుడు

మానవ శరీరంలో మెదడు, కేంద్ర నాడీమండలం మినహా మిగతా అన్ని అవయవాలకు కూడా 2000 సంవత్సరం నాటికి కృత్రిమ ప్రత్యామ్నాయ అవయవాలు తయారైపోతాయని అమెరికన్ ఫ్యూచరిస్ట్, రచయిత జెరోమ్‌గ్లెన్ పేర్కొన్నారు.

అమెరికాలో రోగులకు ఏటా వందలకొద్దీ లక్షలకు పైగా కృత్రిమ అవయవాలను అమర్చడం జరుగుతోంది. భవిష్యత్తులో మానవులు తమ శారీరక, మానసిక సామర్థ్యాలను పెంచుకొనడానికి వివిధ సాంకేతిక ప్రక్రియలను వినియోగిస్తారు. ఒక నిర్ణీత దృశ్యాన్ని మరింత దగ్గరగా చూడటానికి తోడ్పడే "జూమ్ విజన్ కాంటాక్ట్ లెన్స్"లు బాగా దూరంలోని నిర్ణీత శబ్దాలను దగ్గరగా వినిపించడానికి తోడ్పడే అతి సూక్ష్మమైన "మినియేచర్ హియరింగ్ ఎయిడ్స్" ఇప్పుడు రూపకల్పన దశలో ఉన్నాయి.

శరీరంలో 50 శాతానికి పైగా వివిధ సాంకేతిక పరికరాలతో నిండిన మనిషి కనిపించే రోజు దగ్గరలోనే ఉందని జెరోమ్ గ్లెన్ అంచనా.

మంచి మాట

ఒడలెరుంగక యన్యకాంతాలాలసుడై విచ్చలవిడి మెలగు దుశ్శీలుడు, పాపము, నిద్రాభావము, అపకీర్తి, తుదకునరకమునను నాల్గుదుర్గతులను బొందును.

-ధమ్మపదము

మధ్యంతర ఎన్నికలు అవసరమేనా?

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంతో ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటాయి. సాధారణంగా మనం ఐదు సంవత్సరముల కొకసారి ఎన్నికలు నిర్వహించుకుంటాం. కాని ఈ మధ్యకాలంలో మధ్యంతర ఎన్నికలు వస్తున్నాయనే ఊహాగానాలు వినవస్తున్నాయి. ఈ విషయానికి సంబంధించి దేశంలోని వివిధ రాజకీయ పార్టీలు భిన్న భిన్న వైఖరులను ప్రదర్శిస్తున్నాయి. కాంగ్రెస్-ఐ పార్టీ దాదాపుగా మధ్యంతర ఎన్నికలకు మనం దావులోనే ఉన్నామనడమే కాక, దేశవ్యాప్తంగా పార్టీ శాఖలను ఎన్నికల యుద్ధ రంగానికి సర్వసన్నద్ధం చేస్తున్న జాడలు గోచరిస్తున్నాయి.

ఇకపోతే మధ్యంతర ఎన్నికలకు సంబంధించి అధికార పార్టీ వైఖరి మరింత గందరగోళంగా ఉన్నది. పార్లమెంటరీ ప్రభుత్వపు ప్రధాన అంశమైన సమిష్టి బాధ్యతా సూత్రానికి సమాధి కట్టడం జరిగింది. సమిష్టి అభిప్రాయ రూపకల్పనకు కూడా తావులేని పరిస్థితి ఏర్పడింది. ఉదాహరణకు ఏకాభిప్రాయ సాధన రాజకీయాలనే నూతన వ్యవహార సరళిని ప్రవేశపెట్ట ప్రయత్నించిన ప్రధాని అత్యంత ప్రాముఖ్యంగల వివాదాస్పదమైన మండల్ కమిటీ నివేదికను నివేదిక ఆధారంగా నూతన రిజర్వేషన్ విధానాన్ని ప్రకటించే సందర్భంలో లోక్‌సభలో అత్యధిక స్థానాలతో పనిచేస్తున్న ప్రధాన ప్రతిపక్షమయిన కాంగ్రెస్-ఐ ని సంప్రదించకపోవటమే కాక, తమ ప్రభుత్వానికి మద్దతు నిస్తున్న పార్టీలతోకూడా సంప్రదించకపోవటం శోచనీయమైన విషయం. కనీసం ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వంలోని మంత్రివర్గ సభ్యుల మధ్య కూడా ఏకాభిప్రాయం ఉన్నట్లు కనిపించదు. పోనీ ప్రధాని అయినా ఒక నిర్ణయం ప్రకారం ఉంటున్నాడా అంటే అదీ అనుమానాస్పదమే. నేషనల్ ఫ్రంట్‌లోని భాగస్వామ్య పార్టీ అయిన బి.జె.పి. ఫ్రంట్‌తో తనకు గల సంబంధం విషయంలో సందేహానికి తావిచ్చే తటపటాయింపు వైఖరిని ప్రదర్శిస్తున్నది. ఇక బయటనుండి మద్దతునిస్తూ ప్రభుత్వ మనుగడలో కీలక పాత్ర వహిస్తూ మునుపెన్నడూ లేనివిధంగా ప్రాముఖ్యతను సంతరించుకొని దేశ రాజకీయ రథాన్ని నడపడంలో ప్రధాన పాత్ర వహిస్తున్న బి.జె.పి. రామజన్మభూమి - బాబ్రి మసీదు విషయంలో పట్టువిడుపులకు తావులేని ధోరణిని అవలంబిస్తుందా? లేక ప్రతిపక్ష నాయకుని పోరాదనయినా పనందుగా నిర్వహిస్తాననే ప్రధానమంత్రి ప్రకటనా నేపథ్యంలో తన వ్యూహాన్ని మార్చుకుంటుందా ? అనేది వేచి చూడాల్సిన విషయం. ప్రభుత్వ భవితవ్యంలోనే తన భవిష్యత్ ఇమిడి ఉన్నదన్న సంగతిని గ్రహించిన బి.జె.పి. అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరి ప్రభుత్వ మనుగడను గురించి ప్రజలలో అనేక సందేహాలు కలగడానికి తావిస్తున్నదనే మాటను విస్మరించరాదు. ఇప్పటికే లోక్‌సభ రద్దు విషయమై ప్రధానమంత్రి రాష్ట్రపతితో సంప్రదింపులు జరిపాడనే ఊహాగానాలుకూడా బాగా ప్రచారంలో ఉన్నాయి. ప్రస్తుతం రాజకీయ పార్టీల విభిన్న ప్రకటనలు మధ్యంతర ఎన్నికల విషయంలో 'వానరాకడ, ప్రాణం పోకడ' అనే సామెతను స్ఫురణకు తెచ్చేవిధంగా ఉన్నాయి. అంతేకాక ప్రస్తుత ప్రభుత్వము దినదినగండం నూరేళ్ల ఆయుష్ అనే రీతిలో తన మనుగడను చెలాయిస్తున్నదనే అభిప్రాయాన్ని ప్రజలేర్పరచుకోవడానికి అవకాశమిచ్చిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. భారతదేశంలో ప్రతిపక్ష పార్టీలు స్థిరమైన, పటిష్టమైన ప్రభుత్వాన్ని అందిస్తాయనే ప్రజల ఆశను వమ్ము అవడమే కాక, దేశ రాజకీయాలలో ప్రతిపక్షాల భవిష్యత్తుకు తీరని హాని జరగే అవకాశమున్నది. అందుచేత ప్రజలు 5 సంవత్సరాల కొరకు తమకిచ్చిన అధికారాన్ని ప్రజల శ్రేయస్సు కొరకు కాకపోయినా, కనీసం ప్రతిపక్ష పార్టీల భవిష్యత్తుకోసమైనా స్థిరమైన ప్రభుత్వాన్ని అందించాల్సిన గురుతరమైన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉన్నది. ప్రభుత్వంలోని పార్టీల విభిన్న వైఖరులు ప్రజలకు జనతా ప్రభుత్వ పాలనా రోజులను గుర్తు చేస్తున్నాయి.

ఎన్నికలు ఎప్పుడు అనే విషయాన్ని నిర్ణయించడంలో ప్రధాని ప్రధానపాత్ర వహిస్తారు. సాధారణంగా లోక్‌సభను రద్దుచేయమని కోరే అధికారం ప్రధానికి ఉంటుంది. కొన్ని సందర్భాలలో మంత్రివర్గంలో సమిష్టి భద్రతా సూత్రాన్ని మంత్రివర్గ సభ్యులందరు పాటించేటట్లు చేయడంలో ప్రధానికి ఈ అంశం ఉపయోగంగా ఉంటుందని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. ప్రభుత్వాలు సంకీర్ణ స్వాభావాలని కలిగివున్నప్పుడు ప్రభుత్వంలోని భాగస్వామ్య, మద్దతు నిస్తున్న పార్టీలన్నింటినీ ఒక్కత్రాటిపై నడపడానికి రద్దుచేయటం అనే ఉపకరణం మరింత ప్రయోజనకారి అనికూడా భావించబడింది. ప్రస్తుతం లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు అనే అంశాన్ని ప్రధాని ఫ్రంట్ భాగస్వామ్య పక్షాలను, ముఖ్యంగా బి. జె. పి. ని హెచ్చరించే ఉద్దేశంతో ఉపయోగిస్తున్నాడనే విషయాన్ని అనేకమంది పరిశీలకులు ఊహిస్తున్నారు.

అయితే ఈ సందర్భంలో ఒక ముఖ్య విషయాన్ని గమనించాలి. ప్రధాని సలహాపైనే రాష్ట్రపతి లోక్‌సభను రద్దుపర్చాల్సి ఉన్నప్పటికీ ప్రధాని రద్దును కోరినంత మాత్రమే వెంటనే రాష్ట్రపతి అనుసరించాలనే నిబంధన ఏమీ లేదు. ఇటువంటి సమయంలో రాష్ట్రపతి తన స్వవివేచనా అధికారాన్ని ఉపయోగించే అవకాశం ఉన్నది. రాష్ట్రపతి రద్దు సూచనను అంగీకరించబోయే ముందు రెండు ముఖ్యాంశాలను పరిశీలించవచ్చు. రద్దును కోరే సమయంలో ప్రధాని మెజారిటీని కోల్పోయే పరిస్థితిలో ఉన్నాడా? ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఉందా అనే అంశాన్ని సానుకూలంగా పరిశీలించిన అనంతరమే ఒక నిర్ణయానికి రావలసి ఉంటుంది. దీని ప్రకారం ప్రస్తుత ప్రధాని విభిన్న పార్టీల కలయికతో ఏర్పడిన ప్రభుత్వ నాయకుడు అయినందువల్ల అతడి సలహాకు రాష్ట్రపతి అంత విలువ ఇస్తాడా అనే సందేహం ఉన్నది. అంతేకాక లోక్‌సభలో అత్యధిక స్థానాలు గల పార్టీగా ఉన్న కాంగ్రెస్-ఐ ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకొచ్చే అవకాశం కూడా లేకపోలేదు. కాకపోతే ఇతర పార్టీల మద్దతుతో ఏర్పాటైన ప్రభుత్వాల భవితవ్యాన్ని గురించి కాంగ్రెస్-ఐ పార్టీ నాయకత్వానికి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఈ సందర్భంలో ఇప్పటివరకు జరిగిన ప్రధానమైన మధ్యంతర ఎన్నికలలో రాష్ట్రపతులు వ్యవహరించిన రీతిని గుర్తుచేసుకోవడం అనుచితం కాదు. 1971 వ సంవత్సరంలో జరిగిన మధ్యంతర ఎన్నికల సమయంలో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సలహా నను సరించి వి. వి. గిరి లోక్‌సభను రద్దుచేశారు. కాని అదే 1979 లో అప్పటి ప్రధాని అయిన మొరార్జీ దేశాయ్ లోక్‌సభ రద్దు కొరకు చేసిన సూచనను మన్నించక రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి లోక్‌సభలోని ప్రతిపక్ష పార్టీకి అవకాశం ఇచ్చాడు. ఆ అవకాశాన్ని ఉపయోగించుకోవడంలో ప్రతిపక్ష నాయకుడు తన అసక్తతను ప్రదర్శించిన అనంతరం నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి చౌదరి చరణ్‌సింగ్‌కు అవకాశం ఇచ్చి లోక్‌సభలో తన మెజారిటీని నిరూపించుకోవడానికి కొంత టైము ఇవ్వడం, అయినప్పటికీ చరణ్‌సింగ్ కావలసినంత మెజారిటీ సంపాదించలేకపోవటం వలన తప్పనిసరి పరిస్థితులలో ప్రధాని సూచనపై రాష్ట్రపతి లోక్‌సభను రద్దుచేసి మధ్యంతర ఎన్నికలకు అవకాశమిచ్చాడు!

ప్రజాస్వామ్యానికి ఎన్నికలనేవి జీవకణాలంటివి. అంతమాత్రాన ఐదు సంవత్సరాలకే ఒకసారి బదుగా కనీసం సంవత్సరం అయినా నిండకముందే మళ్లీ ఎన్నికలంటే ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడ ప్రమాదం పొంచివుండనే విషయాన్ని సూచించడమే కాక ప్రజలకు గూడా ఎన్నికలంటే విహ్వలభావం ఏర్పడే అవకాశమున్నది. ఎన్నికలలో నాయకులను ఎన్నుకోవడమే తప్ప, ఎన్నికలు ఎప్పుడు అనే విషయాన్ని నిర్ణయించడంతో ప్రజలకు ఏమాత్రం ప్రమేయం లేదనేదాన్ని గురించి మనం ఆలోచించాలి. ఎన్నికలంటే ఎన్నో అనర్థాలను, అవరోధాలను అధిగమించక తప్పదనే భావనని గత ఎన్నికలు నిరూపించాయి. గత ఎన్నికలలో మునుపెన్నడూ జరగని రీతిలో హింసాయుత సంఘటనలు చోటుచేసుకోవటాన్ని ఈ సందర్భంలో గుర్తుంచుకోవాలి. మన దేశంలో నాయకుల దృష్టిలో రాజకీయాలంటే పెద్ద వ్యాపారం. ఓట్ల కోసం కోట్లు ఖర్చుచేయడానికైనా వెనుకాడరన్న సంగతి కూడా ప్రజలకు తెలియని విషయం కాదు. ప్రస్తుత దేశ ఆర్థిక వ్యవస్థ ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని అనుభవిస్తున్నది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుకుంటున్నాయి. సంచిలో డబ్బు తీసుకుపోయి జేబులోకొచ్చే సరుకులు మాత్రమే తెచ్చుకోవలసిన పరిస్థితి అనన్నమవుతుందని చెప్పడం అతిశయోక్తి కాదు. మధ్యంతర ఎన్నికలంటూ మళ్లీ కొన్ని వందల కోట్లు అనుత్పాదక వ్యయాన్ని పెట్టవలసివస్తే ఆర్థిక వ్యవస్థ మరింత సమస్యలపాలయ్యే అవకాశమున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ ఎన్నికల వ్యయాన్ని భరించాల్సింది కూడా ఈ ఓటరు మహాశయులే.

దీనికి తోడుగా కక్షలు, కార్పణ్యాల ఫలితంగా ఎందరో అమాయక జీవులు ప్రాణాలను పణంగా పెట్టవలసి వస్తుంది. ఒకవేళ మధ్యంతర ఎన్నికల ప్రహసనం ఆరంభమైతే భారీగా నష్టపోయేది ప్రతిపక్ష పార్టీలే అని చెప్పడానికి ప్రత్యేక పాండిత్యం అక్కరలేదు. ప్రభుత్వ భవితవ్యాన్ని మూన్నాళ్ల ముచ్చటగా మార్చి మరోసారి ప్రజల ముందుకు వెళ్లటం పరిహాసం పాలవడానికే అని చెప్పక తప్పదు. అందువల్ల ప్రస్తుత నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలోని భాగస్వామ్య పార్టీలు, మద్దతునిచ్చే పార్టీల నాయకత్వం ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అంతర్గత విభేదాలను అవగాహన ద్వారా అంతమొందించుకొని సత్వంత ప్రయోజనాలను చూసుకోవడం ద్వారా దీపం ఉండగానే బల్లు చక్కబెట్టుకుదామనే మనస్తత్వానికి స్వస్తి పలికి, కలిసి ఉంటే కలదు సుఖమనే సూత్రాన్ని పాటిస్తూ దేశాన్ని, ప్రజలను మధ్యంతర ఎన్నికల ప్రమాదం నుంచి కాపాడటానికే ప్రయత్నం చేస్తారని ఆశిద్దాం.

– చాగంటి బుచ్చయ్య

ఆహారం! ఆరోగ్యం

జ్వరపీడితునికి ఎక్కువ కెలోరీల ఆహారం

జ్వరం దానికది ఒక జబ్బు కాదు, అదొక రోగ లక్షణం మాత్రమే!

జ్వరం వల్ల రోగి వొంట్లోని కొన్ని పోషకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయి. జ్వరం ఉన్న వారి వంటిని తరచూ తడిగుడ్డతో తుడుస్తుండాలి. జ్వరం వల్ల రోగి బాగా నీరసించి, శక్తిని కోల్పోతాడు. జ్వరాల వల్లనూ, దీర్ఘకాలిక రోగాల వలన నీరసానికి గురయి చిక్కిపోవటం జరిగితే అలాంటి వారు ఎక్కువ కెలోరీలుండే ఆహారాన్ని తీసుకోవాలి. అలాంటి వీరు ఎండిన పండ్లు, కాయలను తినకూడదు. వారికి కావల్సిన 70 గ్రాముల క్రొవ్వులు, 80 గ్రాముల ప్రొటీన్లు 2700 కెలోరీల శక్తి ఈ దిగువ తెలిపిన ఆహారం వలన సమకూరుతాయి.

| పదార్థం | శాకాహారులకు (గ్రాముల్లో) | మాంసాహారులకు

ఎరువుల అధికధరలు: అన్నదాత ఆందోళన

గిద్దలూరు, సెప్టెంబరు 26: (నవవార్త): గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలలో కాంప్లెక్స్ రసాయనిక ఎరువులతోపాటు నల్లేటికు బాగా గిరాకి పెరగటంతో రైతులు ఆందోళన చెందుచున్నారు.

స్థానిక అగ్రో సొసైటీ కేంద్రాలలో కాంప్లెక్స్ ఎరువులు లభ్యం కాకపోవటంతో స్థానిక ఎరువుల వ్యాపారస్తులు అధిక లాభాల నాశించి వ్యవసాయ అధికార్లతో కుమ్మక్కై అక్రమ నిలువలు చేస్తూ అధిక ధరలకు కాంప్లెక్స్ ఎరువులు విక్రయిస్తూ ఈ ప్రాంతపు రైతులను దోచుకుంటున్నట్లు రైతు వాయకుల ద్వారా తెలుస్తుంది.

ఈ ప్రాంతంలో ప్రస్తుతం రైతులు అధిక శాతంగా దొర పాగాకు పండించటం జరుగుతున్నందున అందుకు అవసరమైన నల్లేటు కొరకు రైతులు నానా అవస్థలు పడి అధిక రేట్లకు కొనవలసి వస్తున్నందున ఆర్థికంగా ఇబ్బందులు పడవలసి వస్తోంది. ఒకప్రక్క వర్షాలు లేక చెరువులకు నీరు రాకపోవటంతోపాటు మెట్టప్రాంతాల పంటలు ఎండి పోతుండటంతో దిక్కుతోచని స్థితిలో అవస్థలు పడుతుంటే వ్యాపారస్తులు ఇదే అదనుగా భావించి రైతాంగాన్ని దోచుకోవడం పట్ల పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాంప్లెక్స్ ఎరువుల విషయమై స్థానిక అగ్రో సేవా కేంద్రంవారిని సంప్రదించగా తమ సేల్సు డిపోకు ఈ సంవత్సరం ఒక లారీ లోడు మాత్రమే కాంప్లెక్స్ ఎరువులు రావటం జరిగిందని అలాగే గత నెలలో 5 టన్నుల నల్లేటు లోడు రావటం జరిగిందని తదుపరి యీ ప్రాంతానికి కాంప్లెక్స్ ఎరువులు జిల్లా కేంద్రం నుండి రాకపోవటంతో తాము ఏమి చేయజాలమని వివరించారు. అలాగే స్థానిక వ్యవసాయాధికారిని సంప్రదించగా ఈ ప్రాంతపు రైతులు అధికంగా కాంప్లెక్స్ ఎరువులపై మొగ్గు చూపుతున్నారని, అవసరమైన మేరకు అగ్రో సేవా కేంద్రానికి కాంప్లెక్స్ ఎరువులు రాకపోవటంతో రైతులు ప్రయివేటు వ్యాపారస్తుల నుండి ఎరువులు కొనవలసి వస్తుందని చెప్పారు. అయితే వ్యాపారస్తులు అధిక రేట్లకు అమ్మేశారన్నట్లు రైతులు తమ దృష్టికి తెచ్చినట్లు వారిపై వెంటనే తగిన చర్యలు గైకొనటం జరుగుతుందని అన్నారు.

ఇప్పటికైనా జిల్లా అధికార్లు గిద్దలూరు, రాచర్ల, కొమరోలు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని అధికంగా కాంప్లెక్స్ ఎరువులవరఫరా చేయాలని రైతులు కోరుచున్నారు.

రేషన్ కార్డుదారుడు మళ్ళీ పుట్టాడు!

పొందూరు, సెప్టెంబరు 26: (నవవార్త): పొందూరు మండలం తండ్యాం చౌకధరల డిపో పరిధిలోని బొట్లపేట గ్రామంలో కార్డుల రివర్యే కార్యక్రమంలో భాగంగా శ్రీ వడకుదిటి మల్లిఖార్జునరావును బతికి వుండగానే వర్యే పీబ్బంది పమోదు జాబితాల్లో చంపేశారు.

దీంతో అతని కార్డు రద్దయింది. చౌకడిపో డీలర్ శ్రీ బంటు లచ్చంను సాయంగా బాధితుడు ఎం.ఆర్.ఓ. ఆఫీసుకు తీసుకొనివెళ్ళి తాను బతికేవున్నానని అధికారులకు నిరూపించడంతో కార్డు మళ్ళీ బతికినట్టు తెలిపింది.

రైతుల్ని వేధిస్తున్న లోవోల్టేజి

తుంగతుర్తి సెప్టెంబరు 26: తుంగతుర్తి మండలంలో లోవోల్టేజివల్ల రైతుల విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయి. గానుగుబండ గ్రామంలో లోవోల్టేజివల్ల నాల్గు విద్యుత్ మోటార్లు కాలిపోగా రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని లోపంవల్లనే ఈ మోటార్లు కాలిపోతున్నాయని వ్యవసాయబావుల్లోగాని, చెరువుల్లోగాని నీరులేనందున వ్యవసాయ పంటలెలా అని దిగులుతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోవైపు వరిపైర్లు పొట్టకొస్తున్న సమయంలో విద్యుత్ అంతరాయం వల్ల పంటలన్నీ చేతి కందకుండ పోతున్నాయని, ప్రభుత్వం రైతులపట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నదని రైతులు విమర్శిస్తున్నారు.

శిక్షణ

MAMS/DAMS/LIMS/RMP

డాక్టర్ల శిక్షణా వివరాలకు రెండు రూపాయల స్టాంపులు పంపండి. I.M.M.W.S Near Head Post office, Chilakaluripet. 522 616.

SALE NOTICE

This is to bring to the notice of *all concerned that my client smt.* Fehmida Begum has entered into a Sale Agreement with Sri S.Yadagiri, S/o. S.Narsimha, H.No.3-120, Champapet village, Hyderabad through his G.P.A. Sri S. Penta reddy S/o. S.yadi Reddy, R/o.H.No.4-147, Balapur, R.R. District and Sri M.A. Quader, S/o. M.A. Kareem, R/o.17-1-375/22/A, Santoshnagar, Hyderabad for the purchase of a house bearing M.C.H.No. 7-87/1, 2 and 3, including 3 mulgies one room constructed on Plot No. 4, Survey No. 25, 26 and 30 admeasuring 140 sq.yards, situated at Champapet Village, Sultanvalwa, marutinagar, R.R.District. A considerable amount has been paid as advance towards sale consideration. If any person has got any claim, objection, interest on the above said property can contact with all the relevant documents to the undersigned within 7 days from today, failing which my client will complete the sale transaction and no claim shall be enterelained thereafter.

M.A.HAFEEZ, M.A.LL.M,
ADVOCATE.
22-7-269/77,
salarjung complex,
Inside Deewan Devdi,
HYDERABAD-500 002.

ప్రైవేటు లెక్చరర్ల నిరసన

తుంగతుర్తి, సెప్టెంబరు 26:

పార్ట్‌టైం టెంపరరీ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని, సమానపనికి సమాన వేతనం చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని పార్ట్‌టైం లెక్చరర్లు పేర్కొన్నారు.

రాష్ట్ర పార్ట్‌టైం టెంపరరీ లెక్చరర్ల సంఘం పిలుపు మేరకు తుంగతుర్తి తిరుమలగిరి కాలేజి అధ్యాపకులు విద్యార్థుల సహకారంతో తరగతులను బహిష్కరించారు.

ప్రభుత్వం ప్రైవేటు ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ కళాశాలల బోధనా సిబ్బంది పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవ కార్యక్రమంలో నల్ల బ్యాడ్జీలు ధరించినట్లు, తమ కోర్కెల సాధన కొరకు వివిధ విద్యార్థి సంఘ నాయకుల సహకారంతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తుంగతుర్తి నియోజకవర్గ మోక్కార్ యూనిట్ సభ్యులు తెలిపారు.

సత్యనారాయణ నిధి లిమిటెడ్ సర్వసభ్యసమావేశం

అనంతపురం, సెప్టెంబరు 26:: శ్రీ సత్యనారాయణ నిధి లిమిటెడ్ సర్వసభ్యసమావేశం ఇటీవల జరిగింది. సమావేశానికి శ్రీ ఎం.వి.కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. గత 4 సంవత్సరాల నుంచి వస్తున్న నష్టాల్ని పూరించుకోవాలని సమావేశంలో తీర్మానించారు.

ఇటీవల మృతిచెందిన శ్రీ విరలా చార్య మృతికి సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. నూతన డైరెక్టర్లుగా శ్రీమతి ఆర్.లక్ష్మీకాంతం, శ్రీ శ్రీనివాసరావు, శ్రీ కె.వెంకటేశ్వర్లు, శ్రీ పి.రవీంద్రనాథ్ ఎన్నికయ్యారు.

ముఖ్యఅతిథి డా.సుందరరాజన్

శ్రీమతి అహూజా జ్యోతి ప్రజ్వలనంచేస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరులో "స్పోర్ట్స్‌మెడిసిన్" సదస్సు

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 26:: స్థానిక రాయలసీమ వ్యాయామకళాశాలవారి ఆధ్వర్యంలో ఇటీవల "స్పోర్ట్స్ మెడిసిన్‌మీట్"పై జాతీయసదస్సును తమ శ్రీకృష్ణదేవరాయ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సదస్సుకు దేశ వ్యాప్తంగావున్న వ్యాయామ విద్యాపారంగతులు, ప్రముఖులు కొందరు పాల్గొన్నారు. సదస్సు తొమ్మిది భాగాలుగా నిర్వహించారు. ఈ సదస్సును డా.రాజీవ్‌అహూజా (స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ) "ఫిజియలాజికల్-అడాప్టేషన్" పైనను, డా.జి.ఎస్.సుందరరాజన్ (పై.ఎం.సి.ఎ. కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, మద్రాస్), "అథ్లెటిక్-ఇంజురీస్" అనే అంశముపైన డా.సీమమదన్ (గాంధీ మెడికల్ కాలేజీ, హైదరాబాద్) స్పోర్ట్స్ మెడిసిన్ అనే అంశాలపై ఉపన్యసించారు.

ముగింపు సమావేశంలో శ్రీమతి వర్స్షా అహూజా వేదికపై జ్యోతినివెలిగించారు. తదుపరి కళాశాల కరస్పాండెంట్ శ్రీ ఎ.మల్లికార్జున్‌రెడ్డి అతిథులను అభ్యసించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.పరమేశ్వరరామ్ కళాశాల నివేదికను చదివారు. 'స్పోర్ట్స్' మెడిసిన్ ప్రాముఖ్యతను, క్రీడాకారుల నైపుణ్యతను, వారి మానసిక సామర్థ్యతల గురించి చర్చిస్తూ క్రీడాకారుల విజయం ప్రదేశాలపై కూడా ఆధారపడిందన్నారు.

శ్రీ అహూజా కళాశాల క్రమశిక్షణను ప్రశంసిస్తూ అతిథులకు కళాశాలవారుకల్పించిన వసతులను మెచ్చుకుంటూ ప్రిన్సిపాల్ పరమేశ్వరరామ్‌ను కొనియాడారు. ఈ సమావేశంలో ప్రొ.శ్రీవాత్సవ్, డా.పరమేశ్వరరామ్, డా.జె.ఎస్.సుందరరాజన్, డా. సీమ మదన్, శ్రీ గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం

ఆలేరు, సెప్టెంబరు 26: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఫోర్ట్ భువనగిరి, సప్తబజార్ వద్ద శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీకళాశాల ఆవరణలో వేరు వేరుగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాలలో 92మంది రక్తదానం చేశారు. రక్తదానంచేసిన వారిలో 13 మంది లయన్ మెంబర్లు, ఒకలయన్స్ లేడీతోపాటు మరో ఇద్దరు మహిళలు, 54 మంది కళాశాల విద్యార్థులున్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎ.ఆర్.నరోవర్, మాజీ అధ్యక్షుడు శ్రీ అశోక్ ఓరక్తదానం చేశారు. బ్లడ్ డొనేషన క్యాంపును డిస్ట్రిక్ట్ బ్లడ్ డొనేషన్స్‌క్యాంపు చైర్మన్ లయన్ కె.వి. ఆనంద్ ప్రారంభించగా, బ్లడ్‌బ్యాంకు నుండి డిప్యూట్‌చేసిన ముగ్గురు వైద్యుల బృందం క్యాంపు నిర్వహించారు. లయన్స్‌క్లబ్ వారు రక్తదానం చేసినవారికి ఉచితంగా వండ్లను పంపిణీ చేశారు.

నంద్యాలలో గోడకూలి చనిపోయిన కుటుంబాలవారికి ఆర్థికసహాయంగా లక్ష

నంద్యాల, సెప్టెంబర్ 23:(నవవార్త) ఇటీవల నంద్యాలలో మిల్లుగోడ కూలి 6మంది తాపీ మేస్త్రీలు చనిపోయిన విషయం పాఠకులకు విదితమే.

కాగా చనిపోయిన కుటుంబాల వారికి ఇల్లు యజమాని శ్రీ అన్నయ్య ఒక్కొక్కరికి 16 వేల రూపాయలు, గాయాలు తగిలినవ్యక్తికి 4వేల రూపాయలు మొత్తం ఒక లక్ష రూపాయలు ఆర్థికసహాయం అందించటానికి వొప్పుకున్నట్లు నంద్యాల శాసనసభ్యులు శ్రీ వి.రామనాథరెడ్డి తెలిపారు. ఈ సమస్యను సానుకూలం చేయడానికి నంద్యాల ఎం.పి. బొజ్జా వెంకటరెడ్డి, జిల్లా ఎస్.పి. శ్రీ పి.చంద్రశేఖర్‌రెడ్డి, నంద్యాల శాసనసభ్యులు శ్రీ వి.రామనాథరెడ్డి, నంద్యాల ఎ.ఎస్.పి. శ్రీ అనురాధ తీవ్రకృషిచేశారు.

పోచంపల్లి అభివృద్ధి కార్యక్రమాలు మండలాధ్యక్షునివివరణ

ఆలేరు, సెప్టెంబరు 26: జిల్లా సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం సమీకృత గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా పోచంపల్లి మండలంలో వివిధ గ్రామాలలోని 225 మంది పేదలకు 20 లక్షల 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించుటకు ప్రధానిక రూపొందించిందని పోచంపల్లి ప్రిజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ బడుగు దానయ్య తెలిపారు. ఈ ఆర్థిక సహాయంతో 6 లక్షల 75 వేల సబ్సిడీ, 13 లక్షల 90 వేల రుణసహాయంగా వుంటుందని ఆయన వివరించారు. ఈ ఆర్థిక సహాయాన్ని అందించుటకు అర్హులైన లబ్దిదారులు ఎంపికకుగాను మండలంలోని 20 గ్రామాలలో జూలై మాసాంతానికి లబ్దిదారుల గుర్తింపు క్యాంపు నిర్వహణ పూర్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు. మిగిలిన లబ్దిదారుల దరఖాస్తులను మరో పక్షం రోజులలో సంపుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

డోకిపర్రు ఆంధ్రాబ్యాంకు దోపిడీకి మళ్ళీ యత్నం

పామర్రు, సెప్టెంబరు 26: (నవవార్త): గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలోని ఆంధ్రాబ్యాంకులో ఆదివారం రాత్రి మళ్ళీ కొందరు దొంగలు దోపిడీకి ప్రయత్నం చేసి విఫలురయ్యారు.

కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు గేటును పగులగొట్టి లోపలికి వెళ్లారు. క్యాష్ కౌంటర్‌ను పగులగొట్టారు. స్ట్రాంగ్‌రూమ్‌ను కూడా పగులగొట్టారు. అయితే నగదు ఉండే బీరువాల తాళాలు రాకపోవటంతో దొంగలు నగదును దోచుకోలేకపోయారు.

గతనెల 12 న ఈ ఆంధ్రా బ్యాంకును దొంగలు దోచుకునేందుకు ప్రయత్నం చేసిన సంగతి పాఠకులకు విదితమే. ఇలా తరచు ఈ బ్యాంకు దోపిడీకి ప్రయత్నాలు జరుగుతూ ఉండటం వల్ల ఆ గ్రామంలో అనేక కథలు వినబడుతున్నాయి. ఆ గ్రామంలోని కొందరి పాయంతో బయట ఊరివారు ఈ దొంగతనానికి ప్రయత్నం చేస్తున్నారని కొందరు అంటున్నారు.

దళితుల రక్షణలో ప్రభుత్వం వైఫల్యం

రాజమండ్రి, సెప్టెంబరు 26: : రాష్ట్రంలో రోజు రోజుకూ దళితులపై మితిమీరిపోతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వింతా సాంబమూర్తి ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

ప్రభుత్వ యంత్రాంగం చట్టాలు భూస్వాముల చేతుల్లో ఉన్నందువల్లే దళితులపై పోలీసు కాల్పులు, గృహదహనాలు కొనసాగడంతోపాటు కొన్ని ప్రాంతాలలో హరిజనులకు దేవాలయ ప్రవేశంకూడా లేకపోవడంపట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి అమానుష కృత్యాలు అరికట్టడానికి రాష్ట్ర జిల్లా స్థాయిల్లో ముఖ్యమంత్రి నాయకత్వాన అధికార అనధికారులతో దళిత రక్షణ కమిటీలు నెలకొల్పాలని ఆయన కోరారు.



ఇటీవల జరిగిన స్థానిక గ్రంథాలయ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లు శ్రీ పుల్లన్న, శ్రీ పి.వి.నారాయణస్వామి.

పశువుల డాక్టర్‌ను నియమించండి

తుంగతుర్తి, సెప్టెంబర్ 26:(నవవార్త) నల్గొండజిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండల వెటర్నరీ డాక్టర్ మరో రెండు మండల పశువైద్యశాలలకు ఇన్‌చార్జిగా ఉండటంవల్ల ఈ పరిసర గ్రామరైతులు పశువుల డాక్టర్ ఎక్కడ అని పరుగెత్తాల్సివస్తోందని సి.పి.ఎం. నాయకుడు శ్రీ వెంకటరెడ్డి అన్నారు.

గతంలో నూతనకల్ పశువైద్యశాలకు డాక్టర్‌గానున్న శ్రీ నర్సింహారావు బదిలీ ఐన పిదప తొండా తిర్మలగిరి డాక్టరును ఇన్‌చార్జ్‌గా వేశారు. మరో రెండు మండలాలకు కూడా ఇన్‌చార్జ్‌గా వ్రాయడంవల్ల అన్ని మండలాలకు న్యాయం చేకూర్చలేక పోతున్నట్లు దీనివల్ల నూతనకల్ మండలంలోని పశువులకు తగు వైద్య సహాయం అందటంలేదనీ పశువులకు గొంతువాపు వ్యాధితో మరణిస్తున్నట్లు శ్రీ వెంకటరెడ్డి అన్నారు. "నూతనకల్, ఎర్రపహాడ" గ్రామాల్లోని పశువైద్యశాలలకు డాక్టర్‌ను నియమించాలని శ్రీ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పదవతరగతి ఉత్తీర్ణులుకావాలా? ఛలో నాగర్‌కర్నూల్!

నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 26:: కర్నూల్ జిల్లాకి చెందిన వందమంది విద్యార్థులు నాగర్‌కర్నూల్‌లో పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు వ్రాస్తున్న ఉదంతం పట్టణప్రజలలో సంచలనం రేకెత్తించింది. ఈ విద్యార్థులందరిని నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని వారి గా పేర్కొనడం జరిగింది. ఈ విషయంపై విలేఖరులు ఆరాతీయగా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు దళారీల ఆసరాతో కర్నూల్ జిల్లాకు చెందినవారు. ఇక్కడ పరీక్షలు వ్రాస్తున్నారు. వీరిలో 16 నుంచి 46 సంవత్సరాల వయస్సుగల వారు కూడా వుండడం విశేషం. వారు ఈ ప్రాంతం వారేనని ఎం.ఆర్.వో. ఇచ్చిన ధృవపత్రాలు జతచేయడం, స్థానిక జడ్.పి.పి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ ధరఖాస్తులను ఆమోదించడం గమనిస్తే ఇందులో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు పెల్లడవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కర్నూలుజిల్లా ఆత్మకూరుకు చెందిన ఒక వ్యక్తి నుండిపేటలోని ఒక ప్రధానోపాధ్యాయుడు అదే గ్రామంలోని కోచింగ్ సెంటర్ యజమాని, అభ్యర్థి వద్ద వెయ్యి రూపాయలు భోజనవసతులకు మరో 300 రూపాయలు వసూలుచేసి ఇక్కడ పరీక్షలో అభ్యర్థులు సులభంగా కాపీచేసుకొనే ఏర్పాట్లు కల్పించినట్లు తెలిసింది. గత రెండు రోజుల నుండి ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించటంతో వ్యవహారం బైటపడింది.

42121 అనే హాల్‌టికెట్ నంబర్‌గల అభ్యర్థి ఆళ్ళగడ్డ తాలూకా చాగలమర్రి మండలం వింతలచెరువు గ్రామస్తుడుకాగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని పెలుగొండ జడ్.పి.పి. పాఠశాలకు చెందిన వాడుగా పరీక్షలు వ్రాస్తున్నాడు. ఇదిలావుండగా ఈ అవినీతి వ్యవహారం బైటకు పొక్కడంతో పరీక్షాకేంద్రాన్ని రద్దుచేస్తారేమోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

అద్వాని రథానికి స్వల్ప మరమ్మతులు

రాజ్‌కోట్, సెప్టెంబరు 26; : గుజరాత్‌లోని సోమనాథ్ నుండి ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యవరకు దాదాపు 10 వేల కిలోమీటర్ల దూరం రథయాత్ర చేయడానికి ఉద్దేశించిన రథం స్వల్పంగా దెబ్బతినడంతో దానికి మరమ్మతులు చేస్తున్నారు.

ఈ రథయాత్రకు బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వాని నాయకత్వం వహిస్తున్నారు.

భారతీయ జనతాపార్టీ అధినాయకుల కథనం ప్రకారం ఈ రథాన్ని బొంబాయిలో కేవలం ఒక వారం రోజులలో తయారుచేసారని, ఇది ఇటీవల ముగిసిన మహాభారత్ టి.వి. సీరియల్‌లో వినియోగించిన రథాలసమూహాలో ఉంటుందని తెలియవచ్చింది.

నాలుగు మీటర్ల ఎత్తులో రెండువైపుల రెక్కలు కలిగిన ఈ రథం హంస మాదిరిగా ఉంటుందని దీనిలోని ఒక క్యాబిన్ ఎయిర్ కండిషన్ చేయబడిందని తెలియవచ్చింది.

ఈ రథాన్ని 36 సంవత్సరాల బి.జె.పి. కార్యకర్త శ్రీ కల్యాణ్ సింహాయ్ మకాని నడుపుతారని పార్టీ అధికారులు తెలిపారు. ప్రకాష్ విశ్వనాథ్ అనే యువకార్యకర్త డ్రైవర్ ప్రక్కన సహాయకుడుగా ఉంటారు. ఈ రథయాత్రలో మరో నాలుగు వాహనాలు కూడా రథంతోపాటు ఉంటాయి.

తుంగతుర్తి నియోజకవర్గంలో పలువురు కాంగ్రీలో చేరిక

తుంగతుర్తి, సెప్టెంబరు 26: నల్లగొండజిల్లా తుంగతుర్తి నియోజకవర్గ టి.డి.పి గ్రామశాఖల అధ్యక్షులు వందలాది కార్యకర్తలతో దేశం శిబిరం వీడి కాంగ్రీ శిబిరంలోనికి చేరుతున్నట్లు తెలుస్తోంది.

'గొట్టిపర్తి' గానుగుబండ గ్రామాల నుండి వందలాది మంది దేశం కార్యకర్తలు ఆగ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ ఎం.డి. అబ్దుల్‌సలాంతో సహా కాంగ్రీలో చేరినట్లు తుంగతుర్తి మండల కాంగ్రీ కన్వీనర్ బండరామావరం గ్రామ సర్పంచ్ శ్రీ ఉప్పునూతల రవికాంత్‌రెడ్డి చెప్పారు. వీరంతా తుంగతుర్తి శాసనసభ్యుడు శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు.

ఆస్పత్రినిఆధునీకరించండి:

కె.ఇ.కృష్ణమూర్తి

కర్నూలు, సెప్టెంబరు 26:(నవవార్త) పెరుగుతున్న రోగుల రద్దీకి తగినట్లుగా కర్నూలు జనరల్ ఆస్పత్రిని ఆధునీకరణ చెయ్యాలని శాసనసభ్యుడు శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి కోరారు. పోర్టు లయన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పడకల సంఖ్య పెంచాలని కోరారు. తాము రాజకీయ ప్రవేశం చేసినప్పటి నుంచి ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేసినప్పటికీ అనుకున్న మేరకు సత్ఫలితాలు సాధించలేకపోయామని విచారం వ్యక్తం చేశారు.

వైద్య రంగంలో సాధించిన ప్రగతి మేరకు మలేరియా వ్యాధి పూర్తిగా నిర్మూలించదలచినామనుకుంటున్న దశలో ఖమ్మం జిల్లాలో ఈ వ్యాధి వల్ల 140 మంది మృతి చెందారన్నారు. నీటి కాలుష్యం, వాతావరణకాలుష్యం, ధ్వని కాలుష్యం మూలంగా పరిసరాల పరిశుభ్రత క్షీణించి పోతుండటముతోపాటు పట్టణాలలో ముురికివాడలు పెరిగి పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారౌతున్నదన్నారు. నకిలీ వైద్యులవల్ల జరిగే ప్రమాదాలు నివారించాలని కోరారు.

మహబూబ్ నగర్ జిల్లాలోనే గ్రామానికి ఇద్దరు నకిలీ డాక్టర్లున్నారు.

ప్రముఖ పారిశ్రామిక, కళాపోషకుడు శ్రీ టి.జి.వెంకటేశ్ ప్రసంగిస్తూ ప్రజలు ముందుజాగ్రత్తచర్యలు తీసుకోకపోవటం వల్లనే తొంబైశాతం రోగాలు మనదేశంలో వస్తున్నాయన్నారు. టైఫాయిడ్, దగ్గు, మలేరియా, జలుబు వంటి వ్యాధులు వాతావరణంలో సంభవించే మార్పులవల్ల వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్న పక్షంలో వాటిని అరికట్టవచ్చని శ్రీ వెంకటేశ్ సూచించారు. వాతావరణంలో మార్పు సంభవిస్తున్నపుడు కేవలం మూడు పైసల అబిల్ టాబ్లెట్ వాడి నివారించుకోవచ్చునని స్వీయానుభవంతో ఆయన వివరించారు. పరిసరాల పరిశుభ్రతపట్ల శాస్త్రీయపరంగా ప్రజలను విజ్ఞానవంతులు చేయాలని శ్రీ వెంకటేశ్ కోరారు. ఇన్సూరెన్స్ స్కీమ్‌లో వంద రూపాయలు చెల్లిస్తే ఆరువేల రూపాయలు విలువగల వైద్యం లభిస్తున్నందున వాటిని ఉపయోగించుకొనే మార్గం లయన్సు క్లబ్ ప్రజలకు తెలియచేసి లబ్దిపొందేలా చేయాలని శ్రీ వెంకటేశ్ కోరారు.

జిల్లా ఎస్పీ శ్రీ పి.చంద్రశేఖరమ్మ ప్రసంగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటంద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. త్రాగుడువంటి దురలవాట్లనుండి ప్రజలను విముక్తి చేయాలని కోరారు. పేదలు, కార్మికులు విద్యాపరంగా అభివృద్ధి చెందినపుడు వీటిని నిర్మూలించుకోవడం సులభమన్నారు.

సమావేశానికి లయన్ శ్రీ ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ అజయ్‌కుమార్, ఆస్పత్రి రిటైర్డ్ సూపరింటెండెంట్ శ్రీ రామచంద్రారావు, ప్రాజెక్టు వైర్మన్ శ్రీ కె.జి.గంగాధర్ కూడా ప్రసంగించారు.

సంస్కృతభాషా పరీక్షలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉత్తీర్ణత

వనపర్తి, సెప్టెంబర్ 26:(నవవార్త) ఇటీవల సంస్కృతభాషా ప్రచారసమితి నిర్వహించిన సంస్కృత పరీక్షలలో మహబూబ్ నగర్‌జిల్లా బుద్ధారం పాఠశాల (గోపాల్‌పేట మండలం) విద్యార్థులు 31 మంది పాల్గొన్నారని బుద్ధారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. గోపాల్ రెడ్డి తెలిపారు.

గతంలో తమ పాఠశాల తరపున ప్రవేశిక పరీక్షలో 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారని శ్రీ రెడ్డి తెలిపారు. బుద్ధారం పాఠశాలను సంస్కృతభాషా పరీక్షాకేంద్రంగా ఏర్పాటు చేసినందుకు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్.గోపాల్ రెడ్డి భాషా ప్రచారసమితికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కేంద్రం నుండి ఎక్కువమంది హరిజన గిరిజనుల విద్యార్థులకు తగిన ప్రోత్సాహమిచ్చి సంస్కృతపరీక్షలో పాల్గొనడానికి అవకాశం ఇచ్చిన ప్రధానోపాధ్యాయులకు, కె.పద్మజారాణికి సంస్కృతభాషా ప్రచారకులు శ్రీ వెంకటాద్రి అభినందనలు తెలిపారు.

టి.వి గురువారం 27-9-90

ఉ. 7.00	ఉదయంప్రసారాలు
9.00	పెలిస్కూల్
2.00	మధ్యాహ్నం ప్రసారాలు
5.45	నేదునూరికృష్ణమూర్తి గాత్రకచేరి
6.00	కుటుంబసంధ్యేమ కార్యక్రమం
6.45	వ్యవసాయదారుల కార్యక్రమం
రా. 7.00	స్పాన్సర్డ్‌సీరియల్
7.30	వార్తలు
7.45	ప్రసిద్ధవ్యక్తులు-ప్రాజెక్టులు
8.05	అంజుమన్
8.30	లలితసంగీతం
8.40	జాతీయకార్యక్రమాలు

ఆకాశవాణి గురువారం 27-9-90

ఉ. 5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం
6.10	భక్తిరంజని
7.00	ఈనాటిప్రసారవిశేషాలు
7.15	ఉదయతరంగిణి
8.30	కర్నాటకసంగీతం
11.40	ఉన్నతపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు
మ.12.05	తంపెల్లసూర్యనారాయణ పయోలిన్
సా.5.30	జానపదగేయాలు
6.30	గ్రామసీమలు
7.45	శ్రీమతిజయలక్ష్మి సంతానం-కర్నాటకగాత్రసంగీతం
రా.9.30	నాటిక
10.30	చిత్రసీమ

11.10 వాతావరణసూచన

హైదరాబాద్ 'బి'

ఉ. 6.30	వందేమాతరం, మంగళధ్వని
7.10	సుగమ్‌సంగీత్
7.45	కర్నాటకసంగీతం
8.00	యువవాణి(తెలుగు)
9.15	శాస్త్రీయసంగీతం
మ.1.30	రైల్వేసమాచారం, శాస్త్రీయసంగీతం
సా.6.45	కె.మైథిలి-లలితసంగీతం
7.05	రైల్వేసమాచారం, యువవాణి(తెలుగు)
రా.9.00	హిందీకార్యక్రమం-కవితాపథ్
9.30	రైల్వేసమాచారం, నయీరంగ్-ఉర్దూకార్యక్రమాలు
10.30	ఆం.ప్ర.సాంస్కృతిక విశ్వవిద్యాలయంపాఠాలు
11.00	వాతావరణసూచన

విజయవాడ కొత్త బస్ కాంప్లెక్స్ ప్రారంభం కావడంతో కొత్తగా వచ్చివడిన సమస్యలు-ఏ బస్సు ఎక్కడ వుందో,

అసెంబ్లీ నిరవధికంగా వాయిదా

(1వ పేజీ తరువాయి)

మంత్రి శ్రీ దివాకర్‌రెడ్డి చెప్పారు. రెండు వైపుల వారికి ఆందోళన కలిగించే అంశాలున్నాయని వాటిని జీరో అవర్‌లోనే ప్రస్తావించాలని డిప్యూటీ స్పీకర్ అన్నారు. తర్వాత సి.పి.ఎం., సభ్యులు వాకౌట్ చేశారు. సి.పి.ఐ. నాయకుడు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు లేచి మాట్లాడబోగా కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. అందుకు ప్రతిగా తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు. శ్రీ నెట్టెం రఘురాం మరికొందరు సభ్యులు స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లారు. అప్పుడు ధర్మారావు సభను అరగంటసేపు వాయిదా చేశారు. తిరిగి సమావేశమైనప్పుడు తమ ఛాంబర్‌లో అన్ని పార్టీల నాయకులతో మాట్లాడామని ప్రశ్నోత్తరాల సమయాన్ని జరుపుకొనేందుకు అంగీకారం కుదిరిందని శ్రీ ధర్మారావు చెప్పారు.

తర్వాత శ్రీ అంబటి రాంబాబు మాట్లాడుతూ న్యూఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో గతరాత్రి 10.30 గంటలకు తనపై జరిగిన దాడిని వివరించారు. తనను దెబ్బలు తగిలాయని బాధపడ డంలేదని, కొట్టిన స్థలం, తమ పోరా, పరువు గురించే బాధపడుతున్నామని ఆయన చెప్పారు. శాసనసభ జరుగుతుం డగా ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో తనపై దాడి జరగడం చాలా ప్రమాదకరమైన పరిణామమని పార్టీ ప్రమేయంలేకుండా దీనిని అందరు తీవ్రంగా పరిగణించాలని ఆయన కోరారు. దాడి పూర్వాపరాలను వివరిస్తూ నిన్న సస్పెండైన తెలుగుదేశం సభ్యులు శాసనసభ కారిడార్‌లో కాంగ్రెస్ గూండాయిజం నశించాలి, అందగోండి ప్రభుత్వం డౌన్, డౌన్ అని నినాదాలు చేశారని చెప్పారు. తాము శ్రీ జయరాంబాబు ఆ నినాదాలు విని ఆవేశంతో రాజీవ్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి, తెలుగుదేశం అరాచకం నశించాలి అని నినాదాలు చేశామని తెలిపారు. తమతోపాటు మరికొందరు శాసనసభ్యులు కూడా నినాదాలు చేశారని అన్నారు. తెలుగుదేశం ఉపనాయకుడు శ్రీ రఘురామిరెడ్డి సర్దిచెప్పిన తర్వాత తాము అక్కడినుంచి వచ్చేశామని చెప్పారు. అయితే రాత్రి 10.30 గంటలకు తెలుగుదేశం శాసన సభ్యుడు శ్రీ దేవినేని నెహ్రూ అనుచరులు క్వార్టర్‌లో తమ మీద దాడిచేశారని ఆయన ఆరోపించినప్పుడు తెలుగుదేశం సభ్యులు అభ్యంతరం తెలిపారు. ఈ తరుణంలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ దామోదర్ రెడ్డి, శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు, తెలుగుదేశం సభ్యులు శ్రీ పి. ఇంద్రారెడ్డి, శ్రీ రామకృష్ణారెడ్డి ప్రభృతులు తమ స్థానాల్లో నుంచి లేచి పరస్పరం సవాళ్లు చేసుకుంటూ ముందుకు దూసుకొని రావడంతో ఘర్షణ జరిగే పరిస్థితి ఏర్పడింది. కొందరు మంత్రులు, ఉభయపక్షాల సభ్యులు వారిని వెనక్కు తీసుకొని పోయారు. శ్రీ రాంబాబు మాట్లాడుతూ పోలీసులకు చేసిన ఫిర్యాదులోని అంశాలను మాత్రమే తాను చెబుతున్నానని తోటి శాసనసభ్యుడిపై పీడనాత్మక ఆరోపణలు చేసే వాడిని కాదని అన్నారు. తనపై దాడిజరిపిన వారు శ్రీ దేవినేని నెహ్రూ క్వార్టర్స్‌నుంచి తప్పుతాగి వచ్చిన వారేనని తెలిపారు. పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌తెస్తూ శ్రీ రాంబాబుపై జరిగిన దాడి సభ్యులైన, ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడిగా పరిగణించాలని చెప్పారు. లోగడ తాను నిరాహారదీక్ష చేస్తుంటే ఎం.ఎల్.ఏ. హాస్టల్ సభ పరిధిలోనికి వస్తుందని డిప్యూటీ స్పీకర్ తమను అరెస్టు చేయించారని ఇప్పుడు అదే విధంగా పరిగణించి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే ప్రస్తుత సభ అరిదంగా ప్రకటించలేదని, ఈ దాడికి సంబంధించిన కేసును పోలీసులే చూస్తారని శ్రీ ధర్మారావు చెప్పారు. తర్వాత శ్రీ రాంబాబు దాడి సంఘటనను వివరిస్తూ దాడి చేసిన వారు తనను కాళ్ళతో తొక్కారని వారి కాళ్ళ సందుల్లోనుంచి దూరి పారిపోయి 45 నిముషాలు గదిలో గంటసేపు దాక్కున్నానని లేక పోతే చంపి ఉండేవారని చెప్పారు.

నిన్న నినాదాలు చేసింది వీడేనా అంటే రాంబాబు అని దాడిచేసినవారు అన్నారని, అప్పుడు అక్కడేవున్న శ్రీ నర్సిరెడ్డి వారిని తలిమితే శ్రీ నెహ్రూ క్వార్టర్స్‌లోకి వెళ్లి దాక్కున్నారని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఆ క్వార్టర్స్‌ను సోదా చేసి ఇద్దరిని పట్టుకున్నారని చెప్పారు. న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో గూండాలను కలిపి దాడి చేయించే పద్ధతి మంచిదికాదని దోషులపై కఠినచర్య తీసుకోవాలని కోరారు.

ఈ కేసులో పోలీసులు సక్రమంగా వ్యవహరించలేదని తనకు అనుమానం వస్తున్నదని నెహ్రూ క్వార్టర్స్ వద్దకు వెళ్లినప్పుడు రాంబాబు చేయండి అనిచూడా నందితులు కేకలు వేశారని తెలిపారు. వ్యవసాయమంత్రి శ్రీ నుమరసింహారెడ్డి మాట్లాడుతూ నిన్న సస్పెండైన తెలుగుదేశం సభ్యులు శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి, శ్రీ దామోదర్‌రెడ్డి సభలో ఉన్నారని, వారు ఉండడం అక్రమమని అన్నారు. తాము సస్పెండ్ కాలేదని వారు చెబితే అంగీకరిస్తామని చెప్పారు. అయితే ఆ ఇద్దరు శాసనసభ్యులు సస్పెండ్‌కాలేదని చెప్పినదీ దట దానని తాము అంగీకరిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ అన్నారు. తర్వాత తెలుగుదేశం తరపున మాట్లాడేందుకు శ్రీ కె. శివప్రసాదరావు పేరును శ్రీ ధర్మారావు పిలుచగా, కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. శ్రీ రాంబాబు తోపాటు శ్రీ నర్సిరెడ్డికూడా దెబ్బలు తిన్నారని ఆయనకూడా మాట్లాడ నివ్వాలని కోరారు.

శ్రీ నర్సిరెడ్డి మాట్లాడుతూ నినాదాలు ఇప్పించారనే దుర్బుద్ధితో రాంబాబుపై ఈ దాడి చేశారని వాళ్ళను పట్టుకోలేకపోతే నెహ్రూ క్వార్టర్స్‌లోకి వెళ్ళారని తెలిపారు. గూండాలను, వాళ్లకు ఆశ్రయం ఇస్తున్నవారిని శిక్షించాలని కోరారు. శ్రీ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ ఈ దాడిని తాము ఖండిస్తున్నామని ఇది ప్రజాస్వామ్యంపై జరిగినదాడిగా పరిగణిస్తున్నామని అన్నారు. అయితే ముఖ్యమంత్రి అధిమానం పొంది మంత్రి వర్గంలో స్థానం పొందేందుకు ఇద్దరు శాసనసభ్యులు ఈ ప్రయత్నం చేశారని విన్నారుని ఆయన అన్నప్పుడు కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. శ్రీ నర్సిరెడ్డి 20 మందిని తీసుకొనివచ్చి ఫోటో ఎందుకు పెట్టారని అక్కడ పోట్లాడారని చెప్పారు. యువజన కాంగ్రెస్‌వారు లోగడ శాసనసభ్యుడైన శ్రీ అశోక్‌గజపతిరాజుపైన దాడి చేసిన సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు.

మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది తెలుగుదేశమేనని, ఇక్కడ పేడ-కాడి శాఖలు ఇచ్చి ఆత్మగౌరవం దెబ్బతీసింది ముఖ్యమంత్రియేనని చెప్పారు. శ్రీ శివప్రసాద్ విషయానికి కట్టుబడి మాత్రమే మాట్లాడాలని ఆయన పేడ-కాడి అంటే తాము కలవపోలు అని అనవలసి వస్తుందని ఆర్థికమంత్రి అన్నారు.

శ్రీ శివప్రసాద్ తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ సస్పెండ్ చేసిన తీరు చట్ట విరుద్ధమని సస్పెండైన ఎం.ఎల్.ఏ.లు రోజుమీద అనాధలుగా స్పీకర్ నిర్ణయానికి వేచిచూస్తున్నారని చెప్పారు. సస్పెన్షన్ తంతు కేవలం 15 నిముషాల్లోనే పూర్తయిందని ఈ నిర్ణయం చెనుక ముఖ్యమంత్రి చిన్నకొడుకు శశిధర్‌రెడ్డి హస్తం ఉందని స్పీకర్ ఛాంబర్‌లోకి వచ్చి ఆయన సస్పెన్షన్‌కు ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. శాసనసభకు రాదానికి ఆయనకు మీరు పాస్ ఇచ్చారా దాని నెంబరేమిటో చెప్పండి అని శ్రీ శివప్రసాదరావు అన్నప్పుడు శ్రీ చంద్రబాబునాయుడు లోగడ ఎవరి పాస్ తీసుకొని వచ్చారో చెప్పాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ నర్సింహులు అన్నారు.

ఈ తరుణంలో ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీ ఎన్.జనార్దనరెడ్డిలేచి సభ్యులపై దాడిని సస్పెన్షన్లను కలిపి మాట్లాడడంవల్ల విషయప్రాధాన్యత ఉండదని అన్నారు. ముందు దాడి గురించి మాట్లాడి ఆ తర్వాత సస్పెన్షన్ గురించి విడిగా చర్చించాలని కోరారు. అయితే స్పీకర్ ఛాంబర్స్‌లో రెండు విషయాలను కలిపి మాట్లాడడానికి అంగీకారం కుదిరిందని సి.పి.ఐ. నాయకుడు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, డిప్యూటీ స్పీకర్ చెప్పారు. అది మీరెట్లా అంగీకరిస్తారు అని శ్రీ జనార్దనరెడ్డి డిప్యూటీ స్పీకర్‌నుద్దేశించి అన్నారు. శ్రీ శ్రీనివాసులురెడ్డి పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెస్తూ శ్రీ శివప్రసాదరావు సందర్భశుద్ధికాని విషయాలు మాట్లాడుతున్నారని అన్నారు. తనకు పశువులశాఖ మైనస్ పాడిపరిశ్రమ ఇచ్చి ఉండవచ్చు కాని శ్రీ శివప్రసాదరావును మాత్రం శ్రీ రామారావు మంత్రివర్గంలోనుంచి నెట్టివేశారు కదా అని అన్నారు. తమ ఛాంబర్స్‌లో జరిగిన సమావేశంలో ప్రశ్నోత్తరాలను వాయిదావేసి రెండు విషయాలపై మాట్లాడేందుకు అంగీకారం కుదిరిందని శ్రీ ధర్మారావు తెలిపారు. అయితే శ్రీ జనార్దనరెడ్డితోపాటు మరోమంత్రి శ్రీ ముమ్మాద్‌జానీకూడా ఇందుకు అభ్యంతరం తెలుపుతూ ముందు దాడి పైనే చర్చించాలని పట్టుబట్టారు. దాడిపైన సభ అభిప్రాయాన్ని తీర్చాలని కోరారు.

రెండింటిని కలిపి ఎట్లా తీసుకుంటారు అని శ్రీ జాని ప్రశ్నిస్తే తీసుకోవచ్చు అని శ్రీ ధర్మారావు అన్నారు. కాంగ్రెస్(ఐ) సభ్యుడు శ్రీ ఎం.వి.మైసూరారెడ్డికూడా దాడిని గురించి ప్రత్యేకంగా చర్చించాలని కోరారు. అయితే దాడి గురించి ఇది తుది చర్చకాదని కేవలం రాంబాబుకు జరిగిన దానిని వివరించేందుకే అనుమతించామని శ్రీ ధర్మారావు చెప్పారు.

ఇప్పుడు రెండింటిపై మాట్లాడవచ్చునని అన్నారు. దాడి గురించి విడిగా 30వ నిబంధన క్రింద నోటీసు ఉందని దానిపై అప్పుడు కూలంకషంగా చర్చించవచ్చునని తెలిపారు. మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి అభ్యంతరం తెలుపుతూ రాంబాబు ముఖం దాడిలో పచ్చడైపోయిందని ముందుగా ఆ విషయమే చర్చించాలని అన్నారు. బి.జె.పి. నాయకుడు శ్రీ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ తమకు సంబంధించినంతవరకు సస్పెన్షన్ల విషయమే ప్రధానమని అయితే కాంగ్రెస్‌వారు దాడి గురించి మాట్లాడాలని అంటున్నారని అన్నారు. దాడి గురించి మాట్లాడనిస్తే అది అయిన తర్వాత సస్పెన్షన్లగురించి సస్పెన్షన్ల గురించి మాట్లాడనివ్వబోగానే అనుమానం ఉందని చెప్పారు. అటువంటి అనుమానం ఉండకూడదని ముందు దాడి గురించి మాట్లాడనివ్వాలని శ్రీ జనార్దనరెడ్డి అన్నారు.

శాసనసభ వ్యవహారాలమంత్రి శ్రీ కె.యాదిరాజుకూడా శ్రీ జనార్దనరెడ్డిని బలపరిచారు. ఆ తర్వాత శ్రీ శివప్రసాద్ మాట్లాడడానికి డిప్యూటీ స్పీకర్ మళ్లీ అనుమతించారు. కాంగ్రెస్ సభ్యులు నో, నో అంటూ కేకలువేశారు. మంత్రులు శ్రీ సుభాష్‌చంద్రబోస్, శ్రీ డి.శ్రీనివాస్, శ్రీ చిత్తరంజన్‌దాస్‌కూడా లేచి నిలబడ్డారు. కాంగ్రెస్ సభ్యులు తమ దగ్గరున్న ఇయర్ ఫోన్లను బల్లలపై కొడుతూ చప్పుడు చేశారు. ఈ తరుణంలో డిప్యూటీ స్పీకర్ సభ్యులందరికీ మైక్‌లను తీసివేయాలని ఆదేశించారు. తెలుగుదేశం సభ్యులను తాము సస్పెండ్ చేసిన తీరు సక్రమమేనని చెప్పారు. ముఖ్యమంత్రి కొడుకు చెడితే చేశానని చెప్పడం నిరాధారమని, శ్రీ శశిధర్‌రెడ్డి తనకు కనబడనేలేదని సభలోలేని వ్యక్తిపై ఆరోపణలు చేయకూడదని అన్నారు.

గంటల తరబడి సభా కార్యక్రమాలను నడవనీయకుండా చేసినందువల్ల తప్పనిసరై కఠినచర్య తీసుకోవలసి వచ్చిందని చెప్పారు. ఇప్పటికైనా ఆ సభ్యులు విజ్ఞతతో వ్యవహరిస్తారని ఆశిస్తున్నామని అంటూ సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు శ్రీ ధర్మారావు ప్రకటించారు.

ఉత్తరభారతం

(1వ పేజీ తరువాయి)

సంస్థలన్ని మూసివేసారు.

బంద్ కారణంగా ఢిల్లీ శంకర్‌రోడ్డు నుండి మోతీనగర్ వరకు మూడు కిలోమీటర్లమేర ట్రాఫిక్ స్తంభించింది. గత కొన్ని రోజులుగా నగరంలో ఉద్రిక్తత ఏర్పడివున్న ప్రాంతాలలో పారామిలటరీ దళాలను, పోలీసులను పెద్దసంఖ్యలో వుంచారు. ఉత్తర, దక్షిణ కాంపస్ ప్రాంతాలలోను, సఫ్దర్‌జంగ్ ప్రాంతంలో 2 కిలోమీటర్లమేర భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మంగళవారం పోలీసులు జరిపిన కాల్పులకు నిరసనగాకూడా కొన్ని ప్రాంతాలలో ఉద్రిక్తవాతావరణం ఏర్పడింది.

ఇక్కడి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌వద్ద 7వ తరగతి చదువుతున్న చేతన్‌గౌతమ్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. 50 శాతం కాలిన గాయాలతోవున్న ఇతనిని ఎల్.ఎన్.జె.పి. ఆసుపత్రిలో చేర్చారు.

రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనకారులపై మంగళవారం పోలీసులు జరిపిన కాల్పులలో గాయపడ్డ మరో విద్యార్థి మీద వారం ఉదయం మరణించడంతో రాజధానిలో రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనలో మరణించినవారి సంఖ్య మూడుకు చేరుకుంది. తీవ్ర బుల్లెట్ గాయాలతో అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎ.ఐ.ఐ.ఎమ్.ఎస్)లో చేరిన ఆ విద్యార్థి బుధవారం ఉదయం మరణించినట్లు ఆ సంస్థ అధికారప్రతినిధి ఒకరు తెలిపారు.

మోడినగర్‌లో

మీరట్, సెప్టెంబర్ 26:

రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమకారులపై మోడినగర్‌లో బుధవారం పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురు మరణించారు. 25 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో అయిదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిని ఆస్పత్రిలో చేర్చారు.

రిజర్వేషన్ గలాటాలు జనతాదళ్ లోగుల్లమల్లాలు

మండల్ కమీషన్ నివేదిక ఉత్తర భారత్ విద్యార్థి లోకంలో కసిపిసి ఎరుగని కల్లోలాన్ని సృష్టించింది. ఈ కల్లోలం నానాటికీ పెరిగిపోతున్నది. ఉద్యోగంపై ఆశతో అహర్నిశలూ కష్టపడి చదివిన విద్యార్థులకు ఆ ఉద్యోగం అందని పండుగా మారటంతో ఆత్మాహుతికి పూనుకుంటున్నారు. ఆవేశంతో ఆగ్రహంతో దేశం ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. కనిపించిన నాయకుణ్ణి కనిపించినట్లు దేహశుద్ధి చేయటంకూడా ప్రారంభమైంది.

రోటక్‌లో మండల్ వ్యతిరేకుల చేతిక్కిన హర్యానా మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి లోక్‌సభకు తాను రాజీనామా చేయటమేకాక సహచరుల చేత రాజీనామా చేయించే ప్రతిపాదనను పరిశీలిస్తానని హామీ ఇస్తేగాని ప్రాణాలతో బయటపడలేకపోయారు. హర్యానా సహకారమంత్రి శ్రీ ఛర్ పాల్‌సింగ్ కారును విద్యార్థులు నడిబజారులో తగులబెట్టగా పాపం ఆయన ప్రాణాలకోసం పరుగుతీయవలసివచ్చింది. శాసనసభ్యుడు శ్రీ హీరానంద్ ఆర్య తన రాజీనామా లేఖను విద్యార్థులకే ఇచ్చి సభాపతికి పంపించమని చెప్పేదాకా బయటపడలేకపోయారు. ముఖ్యమంత్రి హుకూం సింగ్ ప్రయాణం చేస్తున్న హెలీకాప్టర్‌కు రోటక్‌లో దిగటానికి హోటే దొరకలేదు. కాగడాలు ధరించిన విద్యార్థులు ఈ హెలీకాప్టర్‌ను క్రిందికి దిగకుండా తరిమికొట్టారు. రోటక్‌ను సందర్శించవలసిన ప్రధానమంత్రి ఆఖరి క్షణంలో తన పర్యటనను రద్దు చేసుకున్నారంటే ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు.

దీనికంతా కారణం ప్రధానమంత్రి అనాలోచిత ప్రకటన అని జనతాదళ్‌లో సైతం అనేక మంది భావిస్తున్నారు.

మండల్ కమీషన్ నివేదికను ఏ రాజకీయపార్టీ వ్యతిరేకించటంలేదు. వెనుకబడినవర్గాలకు సామాజిక న్యాయం సమకూర్చాలనే విషయాన్ని అందరూ అంగీకరిస్తున్నారు. వెనుకబడినతనాన్ని నిర్ణయించటానికి కులం ప్రాతిపదికా, ఆర్థిక పరిస్థితి ప్రాతిపదికా అన్నదే ఇప్పుడున్న ప్రశ్న. మండల్ కమీషన్ కులాన్ని ప్రాతిపదికగా తీసుకుంది. కులప్రాతిపదికపై ఓట్లు రాబట్టదలచిన, ఢిల్లీలో రెక్కలూడగొట్టదలచిన శ్రీ వి.పి.సింగ్ కులం ప్రాతిపదికగా వుండాలని మంకుపట్టు పట్టటమే విద్యార్థుల ఆందోళనకు ప్రధాన కారణం.

ఇదిలా వుండగా ప్రధాని ప్రకటించిన రిజర్వేషన్లు ఒ.బి.సి ఓటును జనతాదళ్‌కు ఆర్జించి పెట్టే అవకాశాలు కూడా క్రమంగా సన్నగిల్లుతున్నాయి. మండల్ నివేదిక వ్యతిరేకులను సంతృప్తిపరచటానికిగాను ఆయన ఈ రిజర్వేషన్లు విద్యాసంస్థలకు వర్తించనప్పుడు రిజర్వు చేసిన ఉద్యోగాల్లో చేరటానికి అభ్యర్థులెలా తయారౌతారు. ఇది ఒ.బి.సి.లను వేధిస్తున్న ప్రశ్న. మండల్‌పై ప్రభుత్వ నిర్ణయంలో మార్పులేదని మాటిమాటికీ ప్రకటించే ప్రధానమంత్రి ఈ ప్రశ్నకు ఇంతవరకూ ఖచ్చితమైన సమాధానం చెప్పలేదనీ, అందువల్ల ఆయన చిత్తశుద్ధినే శంకించవలసివస్తున్నదనీ ఒ.బి.సి వర్గాలవారు అంటున్నారు. ఉద్యోగాల్లో ప్రకటించిన రిజర్వేషన్లు అజాగళస్తనాలని ఈ వర్గాల అభిప్రాయం. రిజర్వేషన్ల అను

(మిగతా 6వ పేజీలో)

సిబ్బంది ఆరోపణ

'పాడి'నష్టానికిఅధిపతులే బాధ్యులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

రాష్ట్రపాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య ప్రారంభం నుండీ ఇప్పటివరకు 43 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని, దీనికి బాధ్యులు సమాఖ్యను చైర్మన్‌గా పనిచేసిన శ్రీ వల్లభనేని రాజేంద్రబాబు మేనేజింగ్‌డైరక్టర్ శ్రీ కె.సదాశివరావు లేనని సమాఖ్య స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ బి.సురేష్‌యాదవ్, ఎ.పి.డి.డి.సి. కార్మికసంఘం ప్రధానకార్యదర్శి కె.వామనారావు, ఎ.పి.డి.డి.సి. ఎఫ్. వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్‌యూనియన్ ముఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ బి.పిం రెడ్డి సంయుక్తంగా బుధవారం నాడిక్కడ విర్రాలుచేసిన విలేఖరుల సమావేశంలో ఆరోపించారు.

సమాఖ్యకు పాలుసప్లరా చేసే పాలఉత్పత్తిదారుల శ్రేయస్సు దోపుకున్న అప్పటి చైర్మన్, ఎం.డి.లు అధికారులకు తప్పుడు సమాచారం అందజేసి, ఇటీవల శాసన సభలో ప్రభుత్వంచేత తప్పుడు ప్రకటన చేయించడంలో విజయవంతులయ్యారని వారు ఆరోపించారు.

1986 మేడే నాడు సమాఖ్య మేనేజింగ్ డైరక్టరుగా నియమితులైన శ్రీ సదాశివరావు, రెండవరోజు నుంచే సమాఖ్య ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఎ.సంజీవరెడ్డిపై కక్ష సాధింపుచర్యలకు పూనుకున్నాడని కూడా వారు ఆరోపించారు.

డాక్టర్ సంజీవరెడ్డి తెలంగాణాప్రాంతంలోని చిల్లింగ్, కూలింగ్ సెంటర్ల స్థాపనకు కృషి చేశారని, పాడిపరిశ్రమ అభివృద్ధికి పాటుపడిన నిజాయితీగల అధికారి అని వారు సంజీవరెడ్డి సేవలను కొనియాడారు.

అవినీతి అధికారులకు సహకరించలేదన్న కక్షకొద్దీ అర్థరహిత ఆరోపణలుచేసి శ్రీ సంజీవరెడ్డిని సస్పెండ్ చేయించిన తర్వాత ఆయనపై వచ్చిన ఆరోపణలపై విచారణలపై విచారణ జరిపించడానికి నియమించబడిన జస్టిస్ శ్రీ హీరా లాల్‌సింగ్ కమిషన్‌ఇచ్చిన 216 పేజీల రిపోర్టులో ఒక్క ఆరోపణ కూడా రుజువుకాలేదని వారు పేర్కొన్నారు.

ఈ సంస్థను నష్టాల ఊబిలో నుంచి బయటపడేసే సామర్థ్యం సంజీవరెడ్డికి వుందని సమాఖ్య బోర్డు అభిప్రాయపడుతూ ఈ నెల 14న తిరిగి సర్వీసులోకి తీసుకొన్నారని వారు అంటూ అవినీతి ఆలవాలమైన కొందరు సమాఖ్య అధికారులకు డాక్టర్ సంజీవరెడ్డి పునర్నియామకం కంటగింపుగా ఉందని, దాంతో సహించలేక పాడి ఆరోపణలతో, కొంతమంది శాసనసభ్యుల్ని కలసి, వాళ్ళకు తప్పుడు సమాచారం ఇస్తూ శాసనసభనే తప్పుతోవ పట్టిస్తున్నారని వారు పేర్కొన్నారు.

ప్రభుత్వఅనాలోచితచర్యకు నిరసనగా ఉద్యమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

రాజ్యాంగవిరుద్ధం ప్రతిపక్షాలకు గల అధికారాలను హరింపచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండుచేసి శాసన సభను డిప్యూటీస్పీకర్‌చేత నిరవధికంగా వాయిదా వేయించుకున్నదని, ప్రభుత్వం తీసుకున్న అనాలోచితచర్యవల్ల ప్రజలలో ప్రతిస్పందనకూడా వచ్చిందని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అన్నారు.

బుధవారంనాడు శాసనసభ లాంజ్‌లో తెలుగుదేశం ఎమ్మెల్యేలు శ్రీయుతులు డాక్టర్ కోడెల శివప్రసాదరావు, పి.ఇంద్రారెడ్డి, బి.గోపాలకృష్ణారెడ్డి, శ్రీమతి పతిభాభారతి ప్రభృతులు శాసనసభ గేటు వద్ద షామియానాలో తెలుగుదేశం లెజిస్లేచర్‌పార్టీ కార్యదర్శి శ్రీ ఎన్.వేణుగోపాలాచారి, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.సూర్యదేవరెడ్డి ఎల్లువురు ఎమ్మెల్యేలు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శాసనసభను నిర్వహించలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించుకున్నదని అన్నారు.

అసెంబ్లీ నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటీ స్పీకర్ శాసనసభను నిరవధికంగా వాయిదా వేయడం చెల్లదని వారు అన్నారు.

ఉత్తరుత్తుడైన ప్రభుత్వం ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి కుమారుడు శ్రీ శశిధర్‌రెడ్డి మాట విని డిప్యూటీ స్పీకర్‌చేత తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండు చేయించడం, నిరవధికంగా శాసనసభను వాయిదా చేయించడం సిగ్గుచేటని వారు అన్నారు.

మంత్రివర్గంలో అనుభవంవున్న మంత్రులు ఉన్నప్పటికీ అనుభవంలేని, శాసనసభతో సంబంధంలేని ముఖ్యమంత్రి కుమారుని మాటలు విని ఈ విధంగా చేయడం శోచనీయమని వారు అన్నారు.

శాసనసభను నిరవధికంగా వాయిదా చేయించడం విషయాన్ని మిత్రపక్షాలతో చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించి రాజకీయ ఉద్యమం చేపట్టాలని తెలుగుదేశం లెజిస్లేచర్‌పార్టీ నిర్ణయించిందని శ్రీ వేణుగోపాలాచారి తెలిపారు.

పేర్లు పిలవకుండా మూకుమ్మడిగా 54 మంది తెలుగుదేశం శాసనసభ్యులను ఒకేసారి సభనుంచి బహిష్కరించే అధికారం డిప్యూటీ స్పీకర్‌కు లేదని డాక్టర్ కోడెల శివప్రసాదరావు, శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి, శ్రీ పి.ఇంద్రారెడ్డి, శ్రీమతి పతిభాభారతి అన్నారు.

తమ పార్టీ సభ్యుల సస్పెన్షన్ విషయాన్ని కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈరోజు ఉదయం పతిపక్ష సభ్యులతోపాటు శాసనసభలో లేవనెత్తుదామని ప్రయత్నిస్తున్నప్పుడు సభను డిప్యూటీ స్పీకర్ వాయిదా వేసారని వారు అన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీ అంబటి రాంబాబుపై దౌర్జన్యం జరిగిన విషయంపై ఖండిస్తూ డిప్యూటీ స్పీకర్ సభలో తొలుత సభ్యులను మాట్లాడదునా ఈ దౌర్జన్యంతోపాటు తెలుగుదేశం పార్టీ సభ్యుల సస్పెన్షన్ విషయాన్ని కూడా చర్చించమని ప్రతిపక్షనాయకులు కోరితే అందుకు డిప్యూటీ స్పీకర్ అనుమతించారని, అయితే ఈ దౌర్జన్యాన్ని మొదట ఖండిస్తూ కాంగ్రెస్ సభ్యులు మాట్లాడారని, తెలుగుదేశం సభ్యులు బహిష్కరణ విషయాన్ని మొదలుపెట్టగానే సభలో మంత్రులు గందరగోళం సృష్టించారని, మంత్రి శ్రీ ముమ్మాద్ షబ్బీర్‌తోపాటు 10 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు సభలో దౌర్జన్యం చేయడానికి వచ్చారని వారు ఆరోపించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీ అంబటి రాంబాబుపై దౌర్జన్యాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన 54 మంది ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా గాయపడి న్యాయంకోసం నడిరోడ్డుపై పడిగాపులు పడుతుంటే ఈ విషయాన్ని సభలో ప్రస్తావించకుండా చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు.

నడిరోడ్డుపై అనాధలుగా ఉంటూ మళ్ళీ శాసనసభను సమావేశపరచినప్పటికీ వెళ్ళే వీలులేకుండా చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానమని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు విమర్శించారు.

బస్సుకాలిపోకుండా కాపాడిన పోలీసులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

తెలుగుదేశంకు చెందిన విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఇంజనీరింగ్ కాలేజి ముందు బస్సును తగులబెట్టాలని చేసిన ప్రయత్నం పోలీసులతోక్యంవల్ల విఫలమయింది.

ఇరాక్, కువైట్‌లకు విమానాల నిషేధం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 26:

కువైట్‌నుంచి ఇరాక్ వైదొలగేంతవరకు ఆ రెండు దేశాలకు విమానాల రాకపోకలను పూర్తిగా నిషేధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతామండలి తీర్మానించింది.

భద్రతా మండలిలో వున్న 15 దేశాలలో క్యూబా మినహా మిగతా అన్ని దేశాలు ఈ తీర్మానాన్ని సమర్థించాయి.

ఎన్నో సంవత్సరాల మండలి చరిత్రలో సభ్యదేశాల విదేశాంగ మంత్రులస్థాయిలో ఈ సమావేశం జరిగింది. సోవియట్ విదేశాంగ మంత్రి ఎడ్వర్డ్ షెవర్డ్‌నాడ్జె అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారిలో అమెరికా విదేశాంగశాఖమంత్రి జేమ్స్‌బెకర్ కూడ వున్నారు.

ఇరాక్ ఈ సమావేశంలో పాల్గొనలేదు. అయినప్పటికీ సమావేశంలో జరుగుతున్న చర్చలను పరిశీలించడానికి ఇరాక్ దౌత్యాధికారిని అ

టి.డి.పి. కార్యకర్తలు ధ్వంసంచేసిన ఆర్.టి.సి.బస్సు. శాసనసభ్యులవద్ద ఫిర్యాదు చేస్తున్న పోలీసు పుర్షణలో గాయపడిన ఒక కార్యకర్త

మాస్కోలో బ్రిటిష్ పత్రిక

మాస్కో, సెప్టెంబర్ 26:

బ్రిటన్ మిర్రర్ గ్రూప్ పత్రికల అధినేత రాబర్ట్ మాక్స్‌వెల్ మాస్కో నుండి త్వరలో ఒక ఇంగ్లీషు పత్రికను ప్రచురిస్తారు.

'డెలాలిమీర్' అనే ఈపత్రికలో సోవియట్ చట్టాలననుసరించి మాక్స్‌వెల్‌కు 49 శాతం షేర్లు లభిస్తాయి.

ప్రాథమికస్థాయిలోనే దాని నర్క్యులేషన్ 50 నుండి 60 లక్షలు ఉంటుందని అంచనా. బ్రిటిష్ పత్రిక 'సైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్'కు సోవియట్ వెర్షన్‌గా ఉంటుంది. సోవియట్ వార్తాపత్రికల ప్రతినిధులతో మాట్లాడుతూ మాక్స్‌వెల్ ఈ విషయం వెల్లడించారు. ఈ పత్రిక పూర్తిగా సంపాదక సిబ్బంది ఆధ్వర్యంలో నడుస్తుంది. రష్యాలో పత్రిక ఈ విధంగా నడపడం ఇదే ప్రథమం. ప్రతిష్టాత్మకమైన "లిటరేచుర్నయాగజెట్టా"లో షేర్లు సంపాదించడంలో కూడా మాక్స్‌వెల్ కృతకృత్యులయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియాకన్నా పత్రికలకున్న ప్రాముఖ్యాన్ని వివరిస్తూ 'వార్తాపత్రికకన్న అనువైనదిలేదు. మీరు దానిని టాయిలెట్‌కు కూడా తీసుకుపోవచ్చు' అని ఆయన అన్నారు.

మాక్స్‌వెల్‌కు బ్రెజ్నెవ్‌కాలం నుండి క్రెమ్లిన్‌తో మంచి సంబంధాలున్నాయి. వోడ్కా చేతబట్టుకొని వివరిసారి ఛెర్నెంకోను కలిసిన క్షణాలను కూడా ఈ సమావేశంలో మాక్స్‌వెల్ గుర్తు చేసుకున్నారు.

పి.ఎఫ్. త్రిపుర ప్రాంతీయ కమిటి

అగర్తలా, సెప్టెంబర్ 26:

కార్మికసంఘాల ప్రతినిధులతో ప్రథమంగా ఏడుగురు సభ్యులు త్రిపుర ప్రాంతీయ కమిటిని కేంద్రప్రావిడెంట్ ఫండ్ కమిషన్ నియమించారు.

కార్మికసంఘాల, యాజమాన్యాల, ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన ఇటువంటి కమిటి నియమించాలని తమ సంఘం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చిందని ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర అధ్యక్షుడు నిరోదేబరన్ చెప్పారు.

విశాఖలో ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

విశాఖపట్నంలో నాలుగు వందల ఎకరాలస్థలంలో ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్ జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మహ్మద్ జానీ తెలిపారు. ఆయన మంగళవారం సాయంత్రం నగరంలో జరిగిన ఉత్తమ ఎగుమతులు, దిగుమతుల అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రం ఎగుమతుల్లో దినదినాభివృద్ధి చెందుతున్నదని అయినప్పటికీ ఇంకా అభివృద్ధి చెందవల్సిన అవసరం ఉందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1965-66 సంవత్సరంలో 45 కోట్ల రూపాయల విలువగల ఉత్పత్తులను ఎగుమతి చేయగా 1986-87 సంవత్సరంనాటికి రాష్ట్ర ఎగుమతి ఉత్పత్తుల విలువ 514 కోట్ల రూపాయలకు పెరిగిందని అన్నారు. ఎగుమతులవల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలంగా ఉంటుందని శ్రీ జానీ అన్నారు.

ఎగుమతుల ఉత్పత్తులు పెరిగితే అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుందని మంత్రి వివరించారు. ఈసందర్భంగా 1986-87, 1987-88 సంవత్సరాల్లో అధిక ఉత్పత్తుల్ని చేసిన పరిశ్రమల్ని, వాటి కార్మికులను, యజమానులను మంత్రి శ్రీ మహ్మద్ జానీ అభినందించారు. ఎగుమతిదారుల సమస్యలను తెలుసుకొని, పరిష్కరించడానికి ప్రతి నాలుగు నెలలకొకసారి అధికారులతో కూడిన సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీ మహ్మద్‌జానీ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ ఆర్.పి.అగ్రవాల్ కమిషనర్ శ్రీ రఘోత్తమరావు పాల్గొన్నారు.

అంతకు ముందు మంత్రి శ్రీ మహ్మద్ జానీ 1987-88 సంవత్సరానికిగాను అధిక ఎగుమతులు, దిగుమతులు జరిగిన పరిశ్రమలకు అవార్డులు అందజేశారు.

అవార్డులు అందుకున్న పరిశ్రమలో పి. అప్పలరాజు అండ్ సన్స్ నిడదవోలు, చార్లామైజ్ అండ్ కంపెనీ (విశాఖ), ఎవర్‌సైన్ మోన్యూమెంట్స్ (కుప్పం) గుప్తా ఎంటర్‌ప్రైజెస్ (ఏలూరు), కోరారి ఇండస్ట్రియల్ కార్పొరేషన్ (ఆదోని), పి.వెంకన్న అండ్ కంపెనీ (పాలకోలు), సికింద్రాబాద్‌కు చెందిన ప్రాగాటూల్స్ లిమిటెడ్ ఉన్నాయి.

బీజింగ్‌లో భారత్ 'కంచుమోత'

బీజింగ్, సెప్టెంబర్ 26:

బీజింగ్ 11వ ఏసియాడ్‌లో పతకాల బాటలో పయనిస్తున్న ఇండియా బుధవారంనాడు మరికొన్ని కాంస్యపతకాల్ని సాధించింది.

భారత రోయింగ్ ఛాంపియన్‌లు రెండు కాంస్యపతకాల్ని సాధించారు. 'లైట్ వెయిట్ డబుల్స్ స్కల్స్' పోటీలో రంజిత్‌సింగ్ దల్‌బీర్‌సింగ్‌ల జంట, ఒక కాంస్యపతకాన్ని, 'కాక్స్ వెయిన్ ఫోర్ వెయిర్ ఓర్స్' పోటీలో అర్.ఎస్.భన్‌వాలా, సురేందర్ జంట మరో కాంస్యపతకాన్ని సాధించిపెట్టారు.

షూటింగ్‌లో మరొకటి

బుధవారంనాడు ఒకప్రక్క భారతరోయింగ్ ఛాంపియన్‌లు రెండు కాంస్యపతకాల్ని సాధించేదశలోకి, మరోప్రక్క షూటింగ్‌లో భారత్ క్రీడాకారిణి సోమా దత్ మహిళా స్మాల్‌బోర్ స్టాండర్డ్ రైఫిల్ షూటింగ్‌లో 590 పాయింట్లు సాధించి కాంస్యపతకాన్ని సాధించింది. దీంతో బుధవారంనాడు భారత్‌కి మూడు కాంస్యపతకాలు వచ్చాయి.

'కబాడీ'కి వర్షందెబ్బ

బీజింగ్‌లో జరుగుతున్న 11వ ఏసియాడ్‌లో ప్రవేశపెట్టిన కబాడీ పోటీలలో బుధవారంనాడు జరగాల్సిన పోటీకి వర్షం దెబ్బ ఎదురైంది.

భారత్, పాకిస్తాన్‌తో మంచి రసవత్తర పోటీలో వున్నప్పుడు వర్షంరాగా, పాడువిడిగా గ్రౌండ్‌మీద టార్పాలిన్లు కప్పేశారు. కబాడీ పోటీలలో భారత్, పాకిస్తాన్, బాంగ్లాదేశ్, నేపాల్, జపాన్, చైనాలు పోటీ పడుతున్నాయి. అయితే భారత్, పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌లు ఓటమి చవిచూడనిదే గురువారం ముగిసే కబాడీ పోటీలలో బంగారుపతకం ఎవరు సాధిస్తారో వేచి చూడాల్సిందే.

పాకిస్తాన్ గెలుపు

ఆసియన్ క్రీడోత్సవాల పోలోక్రీపోటీలలో పాకిస్తాన్ జట్టు 4-2 గోలుల తేడాతో మలేషియాను ఓడించింది. పాకిస్తాన్ ఆటగాళ్లలో ఖమైర్ ఇబ్రహీమ్ 2 గోలులు, మహమ్మద్ ఇఫ్రాన్, వసీమ్‌ఫిరోజ్‌లు చెరొకగోలు సాధించారు.

కబాడీలో భారత్‌కు మూడవ విజయం

బీజింగ్, సెప్టెంబర్ 26:

బీజింగ్ ఏషియాడ్ కబాడీ పోటీలలో మొదటిమ్యాచ్‌లో చైనాను, రెండవ మ్యాచ్‌లో నేపాల్‌ను ఓడించిన భారతజట్టు, తమ మూడవ మ్యాచ్‌లో జపాన్‌పై 45-18 స్కోరుతో విజయం సాధించింది.

తెలంగాణా 4వ తరగతి సిబ్బందియూనియన్

తెలంగాణా 4వ తరగతి సిబ్బంది యూనియన్ రంగారెడ్డి జిల్లా శాఖ నూతన కార్యవర్గం.

అధ్యక్షుడు : కె.బలరామ్, ఉపాధ్యక్షుడు: ఎం.నరసింహులు, కార్యదర్శి: స్వామి, సహాయకార్యదర్శి: షౌకత్ అలీ, కోశాధికారి: జి.శంకరయ్య.

గ్యాస్‌ట్రక్కు బోల్తా:

బంకాక్, సెప్టెంబర్ 26:

ఇక్కడ రద్దీగావున్న చౌరస్తాలో ఒక గ్యాస్‌ట్రక్కు బోల్తాపడి పేలిపోయింది. ఫలితంగా కార్లు, దుకాణాలకు నిప్పు అంటుకొని కనీసం 44 మంది చనిపోయారు. మరో 97 మంది గాయపడ్డారు.

ట్రక్కు బోల్తాపడగానే టాంకుల నుండి గ్యాస్ బయటకు చిమ్మింది. అది మంటలకు లోనై 43 కార్లు, 30 దుకాణాలు, రోడ్డుకిరువైపుల వున్న భవనాలు తగులబడిపోయాయి.

మాదకద్రవ్యాలముఠా కాల్పుల్లో 26మంది కూలీల మృతి

బొగోట, సెప్టెంబర్ 26:

పశ్చిమ కొలంబియాలోని ఒక ప్రాంతంలో మాదక ద్రవ్యాల ముఠా జరిపిన కాల్పుల్లో 26 మంది కూలీలు మృతి చెందారు.

బంద్ ప్రశాంతం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

మండల్ కమిషన్ సిఫారసులకు అనుకూలంగా బి.సి. ఎస్.సి., ఎస్.టి. నాయకులు మంగళవారం ఇచ్చిన బంద్ పిలుపు మొత్తం మీద ప్రశాంతంగా జరిగినట్లు నగరపోలీసు కమిషనర్ శ్రీ జి. గురునాథరావు తెలిపారు.

మంగళవారం సాయింత్రం ఆయన పత్రికా విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ నగరంలో అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు తప్ప మొత్తం మీద బంద్ ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, దుకాణాలను బలవంతంగా మూసివేయించినందుకుగాను నగరంలో 90 మందిని బంద్ సందర్భంగా అరెస్టు చేసినట్టు ఆయన తెలిపారు. ఆందోళనకారులు సుమారు 31 బస్సులపై రాళ్ళురువ్వి ధ్వంసం చేశారని అలాగే ఆరుబస్సులకు టైర్స్ లోగాలి తీసివేసారని పోలీసుకమిషనర్ తెలిపారు.

ముందు జాగ్రత్త చర్యలుగా గతరాత్రి సుమారు 91 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు ఆయన తెలిపారు. గత రాత్రి 12 గంటల నుంచి పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసినప్పటికి ఆందోళనకారులు ఉదయం మూడున్నర గంటల నుంచే బస్సులపై రాళ్లురువ్వటం ప్రారంభించారని ఆయన చెప్పారు.

బహదూర్‌పురా ప్రాంతంలో ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ మూసివేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ ఆందోళనకారులు ఆ కంపెనీ కార్మికునిపై దౌర్జన్యం జరిపారని ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

8 మంది మంత్రులకు అదనపుశాఖలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మరోసారి మంత్రిమండలిశాఖలలో మార్పులు చేశారు. ఎనిమిది మంది మంత్రులకు అదనపు శాఖలను కేటాయించారు.

ఈ మార్పులమేరకు ముఖ్యమంత్రి నిర్వహిస్తూ వచ్చిన వాణిజ్యపన్నులశాఖను శ్రీ చెంగారెడ్డి, అటవీశాఖను శ్రీ హరిరామజోగయ్య, ఎక్సైజ్‌శాఖను శ్రీ డి.శ్రీనివాస్, చిన్నతరహాపరిశ్రమలశాఖను శ్రీ అల్లూరిసుభాష్‌చంద్రబోస్ నిర్వహిస్తారు.

ఇది ఇలావుండగా ఇంతవరకు శ్రీ చెంగారెడ్డి నిర్వహించిన మద్యతరహా నీటిపారుదలశాఖను శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డికి, శ్రీ దివాకర్‌రెడ్డి నిర్వహిస్తువచ్చిన మత్స్యశాఖను శ్రీ డి.కె.సమరసింహారెడ్డికి, శ్రీ డి. శ్రీనివాస్ నిర్వహిస్తూ వచ్చిన క్రీడలు యువజనసర్వీసులు శాఖను శ్రీ జి. వి.శేషుకు, శ్రీ హరిరామజోగయ్య అధీనంలోవున్న ప్రింటింగ్ మరియు స్టేషనరీ శాఖను శ్రీ కె.భీమ్‌రావులకు ముఖ్యమంత్రి కేటాయించారు.

ఐ.టి.సి. లిమిటెడ్ ఆసియాడ్ ఉద్భవించనున్న 'తారలు'

ఈరోజు ఫైనల్స్: స్విమ్మింగ్ 400మీ.ఫ్రీ, 100మీ బాక్, 4x100మీ ఫ్రీ, 100 మీ. ఫ్రీ, 200మీ. బ్యాక్‌స్ట్రోక్; వెయిట్‌లిఫ్టింగ్: 75, 82.5, 82.5+కేజీలు; జిమ్నాస్టిక్స్: ఆల్‌రౌండ్ షూటింగ్ (స్త్రీలు, పురుషులు), స్పోర్ట్స్ ఫిస్టల్ (మహిళలు), ఎయిర్ రైఫిల్ (పురుషులు), ఫ్రీ పిస్టల్

దోత్నూరదత్తా

రెజ్లింగ్: గ్రికోరోమన్ 48, 57, 68, 82, 100 కేజీలు

వెయిట్‌లిఫ్టింగ్ 'దత్తా'

ఆసియా క్రీడలలో వెయిట్‌లిఫ్టింగ్ తొలిసారిగా బీజింగ్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. మన భారతీయ మహిళలు వెయిట్ లిఫ్టింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరిచి పతకాలు సాధించారు.

82.5 కేజీల కాటగిరీలో జోత్స్నా దత్తా మనకు పతకం సాధించగలదన్న ఆశ ఉంది. హెవీ వెయిట్ ఛాంపియన్‌షిప్‌లో చైనాతో మన వెయిట్ లిఫ్టర్లు పతకాలు పంచుకోవలసి వుంటుంది. భారత్ వెయిట్ లిఫ్టర్లకి అంతర్జాతీయ స్థాయిలో ఉన్న అనుభవమే బీజింగ్‌లో పతకాలు సాధించడంలో తోడ్పడుతుంది.

హాకీ 'తోషిబా'

ఇరవై ఐదు సంవత్సరాల క్రితం ఆసియా క్రీడలలో బంగారుపతకం సాధించిన భారత్ ఈసారి బంగారుపతకం కోసం తీవ్రంగా పోటీ పడుతోంది. జూన్‌లో జరిగిన బి.ఎమ్.ఓ. హాకీ టోర్నమెంట్‌లో పాకిస్తాన్‌పై 4-2 ఆధిక్యతతో విజయం సాధించింది. ఒలింపిక్ ఛాంపియన్ బ్రిటన్‌ని కూడా బి.ఎమ్. డబ్ల్యు. టోర్నమెంట్‌లో ఓడించింది. ఈ విజయాలలో 'తోషిబా సింగ్' కీలక పాత్ర వహించాడు. మంగళవారం చైనాతో భారత్ తొలి మ్యాచ్ ఆడుతుంది. బీజింగ్‌లో భారత హాకీ అధిక్యత సాధించడంలో తోషిబా కీలకపాత్ర వహిస్తాడు.

బాక్సింగ్ 'దేవంగ్'

1984 నుండి లైట్ మిడిల్ వెయిట్‌లో జాతీయ ఛాంపియన్‌గా నిలబడుతున్న గోపాల్ దేవంగ్ బీజింగ్‌లో భారత్‌కు పతకం సాధించగలడని భావిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో గోపాల్‌దేవంగ్ భారత్‌కు ఏడు పతకాలు సాధించాడు. ఖాట్మండ్, ఢాకా, కలకత్తా ఎన్.ఎ.ఎఫ్. గేమ్స్‌లో మూడు బంగారు పతకాలు సాధించాడు. 1985 జకర్తా ప్రెసిడెంట్ కప్‌లో, 1986 ఆసియా క్రీడలలో కాంస్య పతకాలు సాధించాడు. ఆసియన్ బాక్సింగ్ ఛాంపియన్‌గా 1987, 1989లో రజిత, కాంస్య సాధించాడు.

గోపాల్ దేవంగ్

మొయినుద్దౌలా గోల్డ్‌కప్ క్రికెట్

ఫైనల్లో ఎస్కార్ట్స్

(ఆంధ్రపత్రిక క్రీడాప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

ఎస్కార్ట్స్ జట్టు, మొయినుద్దౌలా గోల్డ్‌కప్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ సెమీ ఫైనల్‌లో భారతీయ స్టేట్‌బ్యాంక్ జట్టుపై 105 పరుగులతేడాతో గెలుపొంది ఫైనల్‌లో ప్రవేశించింది. హైదరాబాద్, కర్ణాటక జట్లమధ్య జరిగే పోటీ విజేతతో ఎస్కార్ట్స్ జట్టు తలపడుతుంది.

నిరుటి విజేత అయిన భారతీయ స్టేట్ బ్యాంక్ జట్టు ఈరోజు మంచి ఆట ప్రదర్శించలేకపోయింది. ఎస్కార్ట్స్ బౌలర్ చేతన్‌శర్మ ఐదు ప్రధాన వికెట్లు సాధించి ఎన్.బి.ఐ పరాజయానికి కారకుడయ్యాడు.

ఆట ప్రారంభంలోనే స్కోరు 10 పరుగులుండగా ఎన్.బి.ఐ ఓపెనర్ శశికాంత్ ఖాండ్‌కర్ రనౌట్ అవడంతో వికెట్లపతనం ప్రారంభమయింది. కేవలం 4.2 ఓవర్ల వ్యవధిలోనే ఎన్.బి.ఐ మరో రెండు వికెట్లు కోల్పోయింది. అబ్దుల్ అజీమ్, కపిల్‌దేవ్ బౌలింగ్‌లో రెండవస్లిప్‌లో వున్న లాంబాకు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. మూడవ నంబర్ బ్యాట్స్‌మన్ అరుణ్‌పాల్, మనోజ్ ప్రభాకర్ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కి క్యాచ్ ఇచ్చి పరుగులేమీ చేయకుండానే వెనుదిరిగాడు.

తరువాత యశ్‌పాల్‌శర్మ, మనోజ్ ప్రభాకర్‌లు స్కోరును 11 పరుగుల వద్దనుండి 50 పరుగులకు చేర్చారు. వీరిద్దరూ పెద్ద స్కోరు సాధిస్తారనుకుంటున్న తరుణంలో బౌలింగ్‌కి వచ్చిన చేతన్‌శర్మ తన రెండవ ఓవర్‌లో వరుసగా రెండు వికెట్లు పేలకూల్చడంతో ఎన్.బి.ఐ తిరిగి కోలుకోలేకపోయింది.

కేవలం 6 పరుగులు చేసిన యశ్‌పాల్‌శర్మ చేతన్ బౌలింగ్‌లో బంతిని సరిగా అంచనా వేయలేక క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అతని స్థానంలో వచ్చిన కిర్మాణీ కూడా పరుగులేమీ చేయకుండా వికెట్ కీపర్‌కి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారిపట్టాడు. అప్పటికి స్కోరు 50 పరుగులే. మరో మూడు పరుగుల అనంతరం ఎన్.బి.ఐ కెప్టెన్ రోజర్ బిన్నీ అజయ్ జడేజా బౌలింగ్‌లో స్లిక్ చేయబోయి బౌల్డ్ అయ్యాడు.

అయితే మరోవైపు అశోక్ మల్హోత్రా చక్కని ఆట ప్రదర్శించాడు. అవకాశం వచ్చినప్పుడల్లా మంచి షాట్లు కొడుతూ స్కోరు పెంచుతూపోయాడు. మల్హోత్రా టెయిల్ ఎండర్ అయిన వికాస్ గవాత్‌తో కలిసి ఎనిమిదవ వికెట్ భాగస్వామ్యానికి 80 పరుగులు కేవలం 73 నిముషాలలో 20.2 ఓవర్లలో సాధించాడు. ఎస్కార్ట్స్ బౌలింగ్‌ని తీవ్రంగా ప్రతిఘటించిన గవాత్ చివరికి కపిల్‌దేవ్ బౌలింగ్‌లో మొదటిస్లిప్‌లో వున్న రామన్ లాంబాకు క్యాచ్ ఇచ్చి 34 పరుగులకు అవుటయ్యాడు. ఈ 34 పరుగులను అతను 73 నిముషాలలో, 81 బంతులలో 3 బౌండరీలతో సాధించాడు. అప్పటికి 50 పరుగులతో ఆడుతున్న మల్హోత్రా తరువాత బౌన్ నిర్వహిస్తారు.

ఎస్.బి.ఐ పరాజయం

విజృంభించి ఆడుతూ 82 పరుగులు చేసిన అనంతరం చేతన్‌శర్మ బౌలింగ్‌లో మూడవస్లిప్‌లో వున్న రామన్ లాంబాకు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఎన్.బి.ఐ ఇన్నింగ్స్ మొత్తంలో ఒంటరి పోరాటం సాగించిన మల్హోత్రా మొత్తం నూట ఇరవై నాలుగు బంతులనెదుర్కొని, నూట ఎనభైనాలుగు నిముషాలలో, తొమ్మిది బౌండరీలు, అప్రిందర్ బౌలింగ్‌లో లాంగ్ ఆన్‌మీదగా కొట్టిన భారీ సిక్సర్‌తో సాధించాడు. మల్హోత్రా 183 పరుగులవద్ద అవుటవగా వివరి బ్యాట్స్‌మన్ ప్రకాశ్ (28) గుడ్లే (7)లు 203 పరుగులకు చేర్చారు. చివరగా గుడ్లే శర్మ బౌలింగ్‌లో అవుటయ్యాడు.

చేతన్‌శర్మ 66 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీసుకున్నాడు.

రేపు హైదరాబాద్, కర్ణాటకలమధ్య 45 పరిమిత ఓవర్ల పోటీ జరుగుతుంది. ఆ పోటీ విజేతతో ఎస్కార్ట్స్ జట్టు తలపడుతుంది. మనోజ్ ప్రభాకర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

జనతాదళ్‌లో గుల్లమల్లాలు

(5వ పేజీ తరువాయి)

కూల ఉద్యమం, వ్యతిరేకోద్యమమంత బలం పుంజుకోకపోవటానికి ఇదే కారణమని పరిశీలకులు భావిస్తున్నారు.

రక్షణ, శాస్త్రీయ పరిశోధన వంటి రంగాలను రిజర్వేషన్ నుంచి ఎందుకు మినహాయించారని గత ఆదివారంనాడు త్రివేంద్రంలో అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "ఇది మండల్ నివేదిక అమలులో మొదటిదశ మాత్రమే" అన్నారు. ఈ సమాధానంలో మండల్ నివేదికను విద్యారంగంతోసహా యితర రంగాలకు క్రమక్రమంగా విస్తరింపచేయటం జరుగుతుందనే ధ్వనివుంది. రిజర్వేషన్లు అందరూ అనుకుంటున్నట్లు అజాగళస్తనాలు కథ అన్న సూచన వుంది. అంతవరకూ బాగానే వుది. ప్రధానిలో చిత్తశుద్ధి వుందన్న అభిప్రాయం కలిగింది. అయితే ప్రధాని ఢిల్లీ చేరగానే పరిస్థితి మారిపోయింది. రిజర్వేషన్లను విస్తరింపచేసే రెండవదశను త్రివేంద్రంలో ప్రధాని మాట్లాడనేలేదని అధికార ప్రతినిధి ఒకరు ఢిల్లీలో వివరించారు. త్రివేంద్రంలో ప్రధాని అన్నది పత్రికల్లో తప్పుగా ప్రకటించారన్నారు. ఒక విలేఖరి తప్పుగా వివరచ్చు. అందరు విలేఖరులూ తప్పుగా గ్రహించారా. అన్ని పత్రికలూ తప్పుగా, అందులోనూ ఒకే విధమైన తప్పు ప్రకటిస్తాయా?

అసలు విషయం ప్రధానికి మండల్ కమిషన్ నివేదికపైనగానీ, దానివల్ల తనకు రాజకీయంలో ఓట్ల రూపంలో లభించే ప్రయోజనాన్ని గురించిగానీ ఇంతవరకూ ఒక అవగాహనలేదని అభిజ్ఞుల అభిప్రాయం.

శ్రీ విశ్వనాథప్రతాప్‌సింగ్ ప్రధాని పదవిచేపట్టిన నాటినుంచీ ఇంతవరకూ తీసుకున్న ఖచ్చితమైన నిర్ణయం అంటూ ఏమీలేదు. అది పంజాబ్ కానివ్వండి, కాశ్మీర్ కానివ్వండి. ఉపప్రధాని బర్రహ్ కానివ్వఢి ప్రతివిషయంలోనూ, ఆఖరికి అరకొరగా తీసుకున్న రిజర్వేషన్లతోసహా అన్ని విషయాలలోనూ ఊగిసలాట నిర్ణయాలే. రామజన్మభూమి విషయంలో తీసుకోక తీసుకోక ఖచ్చితమైన నిర్ణయం తీసుకుంటే మైనారిటీ ప్రభుత్వానికి బి.జె.పి ఇస్తున్న మద్దతుకీ ఎసరు వచ్చింది. విదేశాల్లో మన పరువు దిగజారిపోయిందనటానికి ప్రధాని సోవియట్ పర్యటనే నిదర్శనం. ప్రధాని మాస్కోనుంచి తిరిగివచ్చిన వారంరోజులు గడువకముందే సోవియట్ అధికారపత్రిక శ్రీ వి.పి.సింగ్ ప్రధాన మంత్రిత్వం అశ్టే కాలం కొనసాగకపోవచ్చని జోస్యం చెప్పింది. శ్రీ సింగ్ ప్రధాని అయిన తరువాత మనదేశం సందర్శించిన విదేశీ ప్రభుత్వాధినేతల జాబితా చూస్తే అంతర్జాతీయ రంగంలో మనం ఎంతగా దిగజారిపోయామో తెలుస్తుంది. ఇటీవల కాలంలో ఇరాక్ అధ్యక్షుడు మన ప్రభుత్వాన్ని నిలువునా బ్లాక్‌మెయిల్ చేయటానికి సాహసించాడన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రధాని తొందరపాటు నిర్ణయాలవల్ల ఉత్తర భారతంలోని అధికారపార్టీ ఎం.ఎల్.ఎ.లు, ఎం.పి. స్థానాలకు వెళ్ళే అవకాశాలు అంతరించాయనటానికి రోటక్ సంఘటనలే నిదర్శనం.

దేశ విదేశాల్లో ప్రధాని పరువు దిగజారుతున్నకొద్దీ, మరో విధంగా చెప్పాలంటే శ్రీ సింగ్ తెచ్చిపెట్టే ఓట్లుకావని తేలినకొద్దీ జనతాదళ్‌లో అసంతృప్తి పెరుగుతున్నది. ప్రధానిని మార్చాలనేవర్గం క్రమక్రమంగా బలం పుంజుకుంటున్నది. శ్రీ చంద్రశేఖర్, శ్రీ దేవీలాల్, శ్రీ బిజూపట్నాయక్ నాయకత్వాన సరికొత్త ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ప్రధానిని గద్దె దించాలంటే 72 ఓట్లు అవసరం. ఈ సంఖ్యను చేరుకోవాలంటే అజిత్‌సింగ్ బలం అవసరం. అజిత్‌సింగ్‌ను బలపరచేవారు 32 మంది ఎం.పి.లు వున్నారు. అజిత్‌సింగ్ ఇంతవరకూ ప్రధాని షణ్షానే వున్నారు. జాట్ నాయకత్వంకోసం దేవీలాల్, అజిత్‌సింగ్ పోటీపడటమే ఇందుకు కారణంకావచ్చు. అయితే జండా తిప్పవలసిందిగా తనపై వస్తున్న ఒత్తిడిని శ్రీ అజిత్‌సింగ్ అల్పేకాలం తట్టుకోలేడనీ, భారతీయ కిసాన్ యూనియన్ నాయకుడు శ్రీ మహేందర్‌సింగ్ తికాయత్ మండల్ వ్యతిరేకులకు మద్దతు ప్రకటించటంతో శ్రీ అజిత్‌సింగ్ విషయం ఎలావున్న ఆయనను బలపరచే ఎం.పి.లు తమ ఓట్లు కాపాడుకోవటానికి జండా తిప్ప కతప్పదనీ పరిశీలకులు భావిస్తున్నారు.

ఇదిలా వుండగా ఒరిస్సా జనతాదళ్ ఎం.పి.లపై బిజూపట్నాయక్ పట్టును సడలించటంలో వి.పి.సింగ్ విధేయులు విజయం సాధించారని తెలుస్తున్నది. వెనుకబడిన తరగతులకు చెందిన కొందరు ఒరిస్సా ఎం.పి.లు బిజూకు వ్యతిరేకంగా నమ్మతించారని అంటున్నారు. వేరొక ప్రక్క శ్రీ వి.పి.సింగ్ వాణిజ్య మంత్రి శ్రీ అరుణ్‌నెహ్రూతో ఇటీవల తలఎత్తిన విభేదాలను సర్దుబాటు చేసుకున్నారనికూడ తెలియవచ్చింది. ఈ విషయంలో కేంద్రమంత్రి శ్రీ సత్యపాల్‌మాలిక్ ప్రముఖ పాత్ర నిర్వహించారు. ఇదే నిజమైతే బోఫోర్స్ దర్యాప్తుకు తెరపడినా ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. వర్తమాన శీఘ్రగతి రాజకీయాలలో ఎవరు ఎవరితో వున్నారు. ఎవరి మనస్సులో ఏముంది ఎవరూ చెప్పలేకపోతున్నారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

నేడిక్కడ వ్యవసాయోత్పత్తులు, పప్పుదినుసులు, నూనెవిత్తులు క్వింటాల్ టోకుధరలు యిలా వున్నాయి.

బియ్యం:	
హాంసలు(పాతవి)	రూ.340.00
జొన్నలు తెల్లవి	రూ.280.00
పచ్చవి	రూ.200.00
చపాతి	రూ.180.00
సజ్జలు	రూ.185.00
రాగులు	రూ.170.00
గోదుమ:	
షర్బతి	రూ.450.00
కందిబేడలు	రూ.1490.00
ఉద్దిపప్పు	రూ.1017.00
పెసరపప్పు	రూ.940.00
శెనగపప్పు	రూ.1008.00
మసూర్‌గ్రామ్‌దాదులు	రూ.945.00
నూనెవిత్తులు	రూ.1050.00
వేరుశనగవిత్తులు	రూ.1125.00
ఆముదాలు	రూ.490.00
కరడ్‌విత్తులు	రూ.625.00
వేరుశనగనూనె	రూ.3100.00
ఆముదం	రూ.1180.00
నువ్వులనూనె	రూ.3000.00
ఆముదంపిట్టు	రూ.270.00
ఎండుమిర్చి	
మొదటిరకం(నన్నవి)	రూ.950.00
2వ రకం	రూ.700.00
ఉల్లిపాయలు	రూ.300.00
చింతపండు	రూ.1200.00
పసుపు	రూ.850.00
వెల్లుల్లి	రూ.1000.00
అల్లం	రూ.900.00
ధనియాలు	రూ.950.00
అనకాపల్లిరకం	రూ.540.00
నిజామాబాద్‌రకం	
ఉప్పు	రూ.75.00
చక్కెర-డి-30	రూ.760.00
కోడిగ్రుడ్లు(డజన్)	రూ.7.20
సికింద్రాబాద్	రూ.19.00
నల్లీమండి	రూ.19.00
మీరాలంమండి	రూ.18.00
టమెటోలు:	
మలక్‌పేట	రూ.16.00
సికింద్రాబాద్	రూ.15.00
నల్లీమండి	రూ.20.00
మీరాలంమండి	రూ.19.00
వంకాయలు	
మలక్‌పేట	రూ.18.00
సికింద్రాబాద్	రూ.22.00
నల్లీమండి	రూ.22.00
మీరాలంమండి	రూ.20.00
బెండకాయలు:	
మలక్‌పేట	రూ.26.00
సికింద్రాబాద్	రూ.25.00

Printed and Published By Nageswararao Estates Ltd., at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-500029, Editor: G. Sreerama Mur

హైదరాబాద్ రోడ్ మీద నెలకొల్పిన స్వాగత మంటపం



కనకదుర్గ అమ్మవారి ఆలయం దృశ్యం.

"ఝణ ఝణ హింకృత సురవర నూపురశింజితమోహిత భూతపతే
నటిత నటార్ధ నటీనటనాయిక నాటిత నాటక నాట్యరతే
వదనతపాలిని ఫాలవిలోచని వద్మవిలాసిని విశ్వధురే
జయజయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే"

వాత్సల్యామృత వర్షిణీగుణమణీ వాగ్వాదినీప్లాదినీ
శబ్దబ్రహ్మమయీత్రిలోకజనినీ సౌందర్యమందాకినీ
రాకాచంద్రనవాస్రచారు వదనా రాజీవమధ్యస్థితా
దుర్గాంబా నవకోటిమూర్తిసహితామాంపాయ మాహేశ్వరీ

బ్రహ్మీమాహేశ్వరీచైవ, కామారీ వైష్ణవీతథా, వారా హీచైవ చేంద్రాణీ చాముండా సప్తమాతృకాః అని ప్రసిద్ధిపొందిన ఏడు మాతృకలలో విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసివున్న శ్రీ కనకదుర్గ ఐదవరూపం శ్రీ కనకదుర్గ స్వయంవ్యక్తమైన దేవతామూర్తి.

భారతదేశంలోని పుణ్యక్షేత్రాలకు ఒక విలక్షణమైన ప్రతిపత్తి ఉంది. పవిత్ర పుణ్యక్షేత్రాలలో, పుణ్యతీర్థాలలో ఋషులు, దేవతలు, యోగులు అఖండమైన తపస్సుచేసి వారి తపశ్శక్తిని ఆయా ప్రదేశాలలో గల దేవతామూర్తులలో ఇమిడ్చివేసారు. అందుచేతనే ఇప్పటికీ మనం భక్తిభావాలను తొలిగిస్తూ ఆ పుణ్యక్షేత్రాలు పవిత్రస్థానాలుగా విరాజిల్లుతున్నాయి. అటువంటి దివ్య క్షేత్రాలలో విజయవాడ నగరం పవిత్ర క్షేత్రంగానూ, అనేకమంది రాజులచే పరిపాలించబడిన ఐశ్వర్యవంతమైన ప్రదేశంగానూ, ప్రాముఖ్యతను కలిగిఉంది. విజయవాడ శక్తి పీఠంగానే కాకుండా శివక్షేత్రంగా కూడా పేరెన్నికగన్నది. ఈ విషయాన్ని గురించి స్కాందపురాణంలో వర్ణించడం జరిగింది. అలాగే భవిష్యత్తర పురాణంలో కూడా ఇంద్రకీలాద్రి పర్వతం గురించి దుర్గామల్లేశ్వరక్షేత్రం గురించి చెప్పబడి ఉంది.

మాత సంహిత శివమాహాత్మ్య ఖండంలో ఇంద్రకీలాద్రిని గురించి ఈ విధంగా ఉవర్ణించబడి ఉంది.

శ్లో: కృష్ణవేణీతీరయోశ్చోక్తాత్రి ప్రామవాసీ
సర్వయోగీశ్వరారాధ్యాసాధ్యా దేవాద్గతాశుభా
శ్లో: ఇంద్రకీలగిరి ర్యస్యాంత్వాభూచ్ఛంకరాసనం
నిత్యంయస్యామహాదేవస్సత్వాదిష్ట్యా దివిస్పృహ
శ్లో: తస్మిన్‌గిరివరే శ్రీమాన్‌వర్తతేశివయానహ
స్నాత్వాతస్యాంసనరః పర్వణ్యుపోష్యబ్రహ్మాదిత్తమాంలభేత్

క్షేత్రమాహాత్మ్యం చెప్పబడి ఉంది.

దక్షిణభారత దేశంలో విశేష ప్రఖ్యాతిపొందిన కనకదుర్గ అమ్మవారు కృష్ణానదితీరంలోని ఇంద్రకీలాద్రిపై నేడు భక్తులచే విశేషమైన సేవలు అందుకుంటూ ఉంది. మన దేశంలో 18 దేవీ పీఠాలు మహాశక్తి సంపన్నమైన ఉనంటివిగా ప్రసిద్ధి కెక్కాయి. ఇవికాకుండా మరో 52 దేవీపీఠాలు ఉన్నాయి. అయితే విజయవాడ లోని కనకదుర్గ ఈ దేవతామూర్తులకు అతీతంగా ఉంది. అలాగే దుర్గామాత 9 పేర్లతో ఆవిర్భవించింది. శ్రీ శైల, బ్రహ్మచారిణీ, చండ, కూష్మాండ, స్కంధమాత, కాత్యాయని, కాళరాత్రి, మహిగౌరి, సిద్ధి అనే వివిధ దుర్గల అవతారాలు.

ఇంద్రకీలాద్రి

కృతయుగంలో ఇంద్రనీలుడనే యక్షుడు శక్తి ఆరాధనను చేస్తూ విజయవాడ వచ్చి దేవీ అనుగ్రహం కోసం ఘోరమైన తపస్సు చేసాడు. ఇంద్రనీలుని తపస్సుకి దేవి సంతోషించి అతనికి ప్రత్యక్షమై ఏమి వరం కావాలో కోరుకోమని చెప్పింది. అప్పుడు ఆ ఇంద్రనీలుడు తాను పర్వతాకారం పొందుతానని ఆ పర్వతానికి తన పేరు పెట్టి దానిపై దేవి నివాసం ఏర్పచుకొని భక్తుల కోరికలు తీర్చాలని కోరాడు. అప్పటి నుండి ఆ జగన్మాత దుర్గాదేవి అవతారం ధరించి ఇంద్రనీలాద్రి పర్వతంపై నివసిస్తూ భక్తులను అనుగ్రహిస్తూ ఉంది. ఇందనీలాద్రియే క్రమంగా ఇంద్రకీలాద్రి అనే నామాంతరం పొందింది.

శౌనకాది మునులకు, మాతమహిల్లి మహిషాసుర సంహారం గురించి చెప్పిన విధానాన్నిబట్టి దంబాసురడనే రాక్షసుని కొడుకు మహిషాసురుడనే వాడు బ్రహ్మను గురించి తపస్సు చేసాడు. బ్రహ్మదేవుడు అతని తపస్సుకి మెచ్చి కోరిన వరాలన్నీ ఇచ్చాడు. బ్రహ్మదేవుడు ఇచ్చిన వరాల బలంతో విర్రవీగుతూ మహిషాసురుడు మూడులోకాలనూ బాధించడం మొదలుపెట్టాడు.

అప్పుడు దేవతలు ఋషులు విష్ణుమూర్తిని శరణుచేడారు. విష్ణుమూర్తి ఈ పని పరాశక్తివల్లే సాధ్యం అవుతుందని భావించి శక్తి స్వరూపాదేవి ధ్యానించారు. అప్పుడు 18 భుజాలతోను, త్రిశూలం, పరశువు, ఖడ్గం, మొదలైయిన ఆయుధాలు ధరించిన అపరశక్తిగా పరాశక్తి అవతరించింది. దేవతలకు అభయం ఇచ్చింది. మహిషాసుర సంహారానికి బయలుదేరింది. ఆమెనే దేవతలు దుర్గాదేవిగా గుర్తించారు. మహిషాసురునికీ దుర్గాదేవికీ మధ్య ఘోరమైన యుద్ధం జరిగింది. ఆశ్వయుజశుద్ధ పాడ్యమిరోజున మొదలయిన యుద్ధం 8 రోజులు ఏకధాటిగా సాగింది. 9 వ నాడు దుర్గ మహిషాసురుని సంహరించి లోకాలకు సంతోషాన్ని కలిగించింది.

అమ్మలగన్నయమ్మ! ముగ్గురమ్మల మూలపుటమ్మ!

ఆ తరువాత లోక కంటకులయిన శుంభ నిశుంభులను, దుర్గాసురుని సంహరించి లోకాలను కాపాడింది. రాక్షస వధానంతరం దుర్గామాతతో ప్రజలు అమ్మవారి మూర్తిని దర్శించడానికి భయపడుతుండేవారు. ఆ సందర్భంలో ఒకసారి జగద్గురులు ఆదిశంకరాచార్యులు ఇంద్రకీలాద్రికి వచ్చి దుర్గామాతను దర్శించి ఆమెలోని రౌద్రాన్ని తగ్గించి శాంత దర్శనాన్ని కలిగించారు. ఆ తరవాత శ్రీ ఆదిశంకరాచార్యులు అక్కడ శ్రీ చక్రస్థాపన చేశారు. శ్రీ శంకరాచార్యులు 103 శ్లోకాలతో దుర్గాదేవిని స్తోత్రంచేసారు. ఆ స్తోత్రం ఇప్పటికీ అభ్యమానంగానే ఉంది.

నవరాత్రి ఉత్సవాలు

ఇంద్రకీలాద్రి పవిత్ర పుణ్యక్షేత్రంలో ఆశ్వయుజమాసంలో దేవీనవరాత్రి ఉత్సవాలు అతివైభవంగా ప్రతి ఏటా జరుగుతాయి. ఈ ఉత్సవాలలో దేవిని 9 అలంకారాలతో భక్తులు ఆరాధిస్తూ వస్తున్నారు. బాల లక్ష్మి, సరస్వతి, రాజరాజేశ్వరి, దుర్గకాళి, త్రిపుర సుందరి, గాయత్రి రూపాలు ధరించిపజేస్తారు. అశేషజనసందోహం ఈ అలంకారాలను చూచి తరించడానికి లక్షల సంఖ్యలో తరలివస్తారు. అంతేకాకుండా ప్రతిఏటా శివరాత్రి పర్వదినాన మహావైభవంగా శివరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. శ్రీ భ్రమరాంబా అమ్మవారికి మల్లేశ్వరస్వామివారికి ఆరోజున కల్యాణోత్సవం జరుగుతుంది.

కనకదుర్గ ఆలయం శక్తి ప్రధానమైన క్షేత్రమే అయినప్పటికి ఇక్కడ వామాచార క్రమంలో పూజాదికాలు జరగడంలేదు. శాలేయ ఆరాధనాక్రమం ఇక్కడ ఆచరణలో లేదు. ఇదే ఇక్కడి ప్రధానమైన విశిష్టత. ఈ దేవి మనకు మహిషాసురమర్దినిగా కనపడుతూ ఉంది. ఈమెనే దుర్గాదేవిగా భక్తులు కొలుస్తూన్నారు.

దుర్గాపుష్కరిణి

ఇంద్రకీలాద్రిపై దుర్గామాత ఆలయానికి బయట దుర్గాపుష్కరిణి అనే పవిత్రతీర్థం (కొలను) ఉంది. దీనిలో కొండ పై భాగం నుంచి వచ్చిన నీరు పాతాళగంగతో కలిసి ఉంటుంది. దీనిని ప్రస్తుతం భక్తులు అంతగా వినియోగించడంలేదు. అయితే ఈ పుణ్యతీర్థంలో ఎవరు స్నానం చేస్తారో లేక ఆ పవిత్ర ఉదకాన్ని ఎవరు నెత్తిన చల్లుకుంటారో వారికి నమస్తమైన భయాలు తొలిగిపోతాయని నమ్మకం ఉంది.



అర్జునుడు పాశుపతాస్త్రాన్ని పొందటం

ద్వాపర యుగంలో పాండవ మధ్యముడయిన అర్జునుడు శివుని గురించి ఇంద్ర కీలాద్రిపై తపస్సు చేసాడు. అతనిని పరీక్షించడానికి కిరాతుని రూపంలో శివుడు దర్శనం ఇచ్చాడు. శివుడిని గుర్తించలేకపోయిన అర్జునుడు కిరాత రూపంలో ఉన్న శివునితో ఘోరమయిన యుద్ధం చేసాడు. అప్పుడు అర్జునుని శక్తికి మెచ్చి శివుడు అతనికి పాశుపతాస్త్రం బహూకరించాడు. దీనికి సంబంధించిన శిలాశాసనం ఇంద్రకీలాద్రి నుండి తరలించి అక్కన్న మాదన్న గుహల వద్ద భద్రపరిచారు. నేడు కూడా వాటిని మనం చూడవచ్చు. ఆదిశైవబ్రాహ్మణుడయిన శ్రీపతి పండితారాధ్యుడు క్రీస్తు శకం 930 సంవత్సరంలో ఈశ్వరుని ఆరాధించాడు. శివుని మహిమను తెలియజెప్పడానికి తన ఉత్తరీయంలో నిప్పులు మూటకట్టుకొన్నాడు. అయినా ఆయన ఉత్తరీయం ఎంతమాత్రమూ తగులబడలేదు. శ్రీపతి పండితుడు ఎన్నో గ్రంథాలను రచించాడు.

చారిత్రక అంశాలు

శాలివాహనశకం 117 వ సంవత్సరం ప్రాంతంలో మాధవవర్మ అనే రాజు విజయవాడను అనాడు రాజధానిగా చేసుకుని పరిపాలించినట్లు తెలుస్తోంది. ద్రాక్షారామంలో మాధవవర్మకు చెందిన ఒక శాసనం ఉంది. ఇతడు ప్రజారంజకంగా పరిపాలన సాగించినట్లు ఆధారాలు ఉన్నాయి. ఇక్కడ అనేక కట్టడాలను కట్టి ఆలయప్రాంగణంలో పురాణప్రవచన మందిరాలు, గాన కళా మందిరాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. అయితే మాధవవర్మ పేరు గలిగిన వారు మొత్తం 11 మంది ఉన్నట్లుగా స్పష్టమవుతోంది. దీనితో ఈ మాధవవర్మ ఎవరనే విషయం వివాదంగా తయారయింది.

విక్రమశీలవిశ్వవిద్యాలయం

వారణాసి, నలంద, తక్షిశిల జగద్దల మొదలయిన మహాప్రసిద్ధ విద్యా కేంద్రాల లాగానే ఇక్కడకూడా మాధవవర్మ తన పరిపాలనాకాలంలో దేవాలయ ప్రాంగణంలో 'విక్రమశీల' విశ్వవిద్యాలయాల్ని ఏర్పాటుచేసినట్లు స్పష్టమౌతోంది.

ఇక్కడ దేశ విదేశాల నుండి విద్యార్థులు వచ్చి విద్యనభ్యసించేవారని తెలుస్తోంది. అయితే ఈ విశ్వవిద్యాలయం గురించి కూడా కొంత వివారణ ఉంది. నాగార్జునసాగర్ వద్ద ఈ విద్యాలయం ఉందని కొందరు, కృష్ణా నదీతీరంలోని ధాన్యకటకంలో ఉందని కొందరు చెప్పడం జరిగింది. అయితే తెలుగు విజ్ఞానసర్వస్వంలో ధాన్యకటకమే విజయవాడ అన్నట్లు వ్రాయబడి ఉంది.

శాతవాహనులు, చాళుక్యులు, క్రీస్తు శకం 1000 నుంచి 1500 వరకు కొందరు రెడ్డిరాజులు విజయవాడను కేంద్రస్థానంగా పరిపాలన జరిపినట్లు తెలుస్తోంది. క్రీస్తుశకం 1515 లో కృష్ణదేవరాయల ఆధ్వర్యంలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే.

1885 లో సైక్లోటారల్, క్రీస్తు శకం 639 లో చైనా దేశీయుడు యువాన్‌చ్వాంగ్ ఇక్కడికివచ్చి ఆలయ వైభవాన్ని దుర్గాదేవి మహిమను పొగిడినట్లు సంగ్రహంగా పేర్కొనడం జరిగింది.

ఈనాడు కూడా [illegible] లోనూ పూజారివారి వీధి [illegible] బాని వీధిలోనూ కొందరు ఇళ్లు కట్టుకోవడానికి పునాదులు త్రవ్వినప్పుడు శివాలయం తాలూకు రాతిస్తంభాలు దూలాలు బయటపడడంతో తిరిగి వారు ఆ పునాదులను పూడ్చివేసారని కొందరు చెప్పడం కనిపించింది.

అందుచేత దేవాలయం కాలగర్భంలోనూ, ముస్లింల దండయాత్రలలోనూ శిథిలమైపోగా ప్రజలు నేడు వాటిని ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్నట్లుగా తెలుస్తోంది. ఈనాడు ఆలయం దగ్గరివరకు మెట్లవీధి వెంబడి ఆక్రమణలు ఉన్నాయి.

ఇప్పటికి మొత్తంమీద తార్కికంగా ఆలోచిస్తే విజయవాడ మొదటి నగరంలో విశాలమైన ముఖమండపాలు ఆవరణలుకలిగి దేవాలయాలు ఎన్నో వున్నాయి. వీటి వైభవాన్ని గూర్చి చెప్పడం అసాధ్యం. ఈనాటికి శత్రు రాజుల తాకిడులకు కాలవైపరీత్యాలకు తట్టుకొని ఎన్నో దేవాలయాలు భారతీయ సంప్రదాయాన్ని వేనోళ్ల ఎలుగెత్తి చాటుతూనే ఉన్నాయి.

శ్రీరాముడు, పరశురాముడు, అర్జునుడు, శ్రీపతిపండితుడు, ఆదిశంకరులు, రాజా మాధవవర్మ, కృష్ణదేవరాయలు, రాజరాజ నరేంద్రుడు మున్నగు చరిత్ర పురుషులు ఎందరో దుర్గామాతను దర్శించి తరించారు.

దేవస్థానం వారిచే విస్తృత ఏర్పాట్లు

ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు శ్రీ జి.ఎస్. రాజు అధ్యక్షతన ఇక్కడ ఉత్సవ కమిటీ ఏర్పాటయింది. ఈ కమిటీలో మొత్తం 15 మంది సభ్యులున్నారు.

వీరిలో కొందరు శాసనసభ్యులతోపాటు స్థానిక ప్రముఖులుకూడా ఉన్నారు.

భక్తుల సౌకర్యార్థం మంచినీరు, శీతలపానీయాలను అందించడానికి ఏర్పాట్లు విస్తృతంగా చేసామని, అలాగే నేటినుండి మజ్జిగకూడా విక్రయించే కేంద్రాన్ని ఏర్పాటుచేయిస్తున్నామని శ్రీ కనకదుర్గ దేవస్థానం కార్యనిర్వహణాధికారి పర్సనల్ అసిస్టెంట్ శ్రీ వై.జి. కృష్ణమూర్తి తెలియచేసారు.

రోజుకి దాదాపు 20 వేల మంది దర్శనం చేసుకుంటున్నారని, అయితే టిక్కెట్టు లేకుండా ధర్మదర్శనం చేసుకున్న వారి సంఖ్య చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

శుక్రవారాలలో దాదాపు 30 నుండి 40 వేల మంది దర్శనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు.

అలాగే పూజా నిర్వహణ కార్యక్రమాలకిగాను అదనంగా 25 మంది అర్చకస్వాములు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

విశ్వహిందూపరిషత్‌లో నేడు పలు కళాశాలలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు ఇక్కడ భక్తులకు మార్గదర్శకం అవుతూ మంచినీటిని సరఫరా చేస్తున్నారని శ్రీ కృష్ణమూర్తి తెలిపారు.

ప్రసాదాలుగా పులిహోర, చక్రపొంగలి, దద్దోజనం, లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచుతున్నామని ఆయన చెబుతూ దాదాపు ఈ ఉత్సవాలకు 3 లక్షల వ్యయం అవుతుందని శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

పోలీసు సిబ్బంది పేయికళ్లతో అవాంఛనీయసంఘటనలు జరగకుండా పర్యవేక్షిస్తున్నారని ఆయన తెలిపారు.

-ఐలూరి నాగభూషణమ్

దేవాలయం ఆవరణలోని దేవతామూర్తుల చిత్రాలవద్ద పూజలు చేస్తున్న మహిళలు.

'అమ్మ'కు సమర్పించడానికి నైవేద్యంతో వెడుతున్న భక్తురాండ్రు.

క్యూలలో క్రిక్కిరిసివున్న భక్తజనసందోహం.

విశ్వదర్శనం

సముద్రతీరంలో బడబాగ్ని!

ఫ్రెంచి మధ్యధరా సముద్ర తీరంలోను, కోర్సికా ప్రాంతంలోను యిటీవల బడబాగ్ని ప్రజ్వరిల్లి అపారమయిన నష్టాన్ని కలుగజేసింది. గంటకు 80 కిలోమీటర్ల వేగంతో గాలి కూడా తోడు కావడంతో మంటలు వేవేగంగా వ్యాపించి 23 వేల హెక్టార్ల విస్తీర్ణంలోని చిట్టడవులను, అడవులను మసిచేశాయి. ఈ మంటలను ఆర్పడానికి వేలా

దిగా సైనికులు, అగ్నిమాపక దళాల సిబ్బంది రంగంలోకి దిగారు. ఆకాశంలో నుంచి కూడా హెలికాప్టర్ల ద్వారా, నీటిని మంటల మీద చిమ్మారు. సముద్రతీర విశ్రాంతి కేంద్రాలలో సెలవుళ్లు సరదాగా గడపడానికి వచ్చిన వేలాది యాత్రికులు అర్ధాంతరంగా సామాన్లతో ప్రాణాలు అరచేత పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు పారిపోవలసి వచ్చింది. మంటలు హార్సెప్లాన్స్ వరకు వ్యాపించాయి. అయితే ఇటీవి అడవులో పెట్టగలిగారు. కాషిష్ రేవులో పడవులు చాలా వరకు కాలిపోయాయి. వారం రోజుల తరువాత కూడా కొన్నిచోట్ల మంటలు కన్పిస్తూనే వున్నాయి!

బ్రెజిల్‌లో సామూహికసమాధి

బ్రెజిల్‌లోని అతి పెద్ద నగరమయిన సావోపాలో శివార్లలోని పెరూస్ వద్ద కొండ ప్రక్క సామూహిక సమాధి ఒకటి బయటపడింది! ఈ రహస్య సమాధిలో 1700 శవాల తాలూకు అవశేషాలు కన్పించాయట! బ్రెజిల్ మాజీ సైనిక నియంతకు రాజకీయ ప్రత్యర్థులయిన వారు దారుణంగా చంపబడి యిలా సమాధి చేయబడి వుంటారని అనుకుంటున్నారు. అస్థిపంజరాలను నీలపు ప్లాస్టిక్ సంచులలో పెట్టి, వాటిని భూమి లోపల పాతి పెట్టారట! 1970లో యిలా సమాధి అయిన వారిలో పేద ప్రజలు కూడా వున్నారని అంటున్నారు. పేదరికాన్ని నిర్మూలించడానికి అప్పటి నియంత అమలు జరిపిన పద్ధతిలో ఇది ఒకటి కాబోలు!

పాలెస్తీనీయుల అవస్థ !

కువయిట్ మీద దాడిచేసిన ఇరాక్ బాగానే వుంది. ఇరాక్ చర్యను సమర్థించిన పాలెస్తీనా విమోచన సంస్థ బాగానే వుంది. కాని గల్ఫ్‌లోని యితర అరబ్ దేశాలలో వుంటున్న పాలెస్తీనీయులకు మాత్రం పిల్లికి చెలగాటం-ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుందట!

కువయిట్ మీద ఇరాక్ దాడి చేసినప్పుడు అక్కడి పాలెస్తీనీయులు ఇరాకీ సైనికులకు చేయూత యిచ్చారన్న వార్తలు విస్తృతంగా ప్రచారంలోకి రావడంతో గల్ఫ్‌లోని ఇతర అరబ్ దేశాలలో వుంటున్న వేలాది పాలెస్తీనీయులను అక్కడివారు "ద్రోహులను" చూసినట్లు చూస్తున్నారట! ఖాతర్‌లోఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న 250 మంది పాలెస్తీనీయులను కడచిన వారంలో అక్కడి నుంచి గెంటివేశారు. దాడి సమయంలో సెలవుమీద స్వస్థలాలకు వెళ్లిన పాలెస్తీనీయులు తిరిగి వచ్చి పనులలో చేరడానికి ఆయా అరబ్ దేశాలు అనుమతి యివ్వడంలేదు.

కాగా ఆ దేశాల నుంచి కూడా పాలెస్తీనీయులను బహిష్కరించివేస్తున్నారు. యిలా బహిష్కరించబడిన కుటుంబాల వారు టూనిస్, అమ్మాన్ నగరాలను చేరుకుంటున్నారు.

కాగా కువయిట్‌లో వున్న నాలుగు లక్షల మంది పాలెస్తీనీయులు భయం నీడలో బ్రతుకు సాగిస్తున్నారు. వారి జీవన పరిస్థితులు రోజు రోజుకు దుర్భరంగా తయారవుతున్నాయి. ఈజిప్ట్ నుంచి సెలవు మీద వెళ్లిన 20మంది పాలెస్తీనీయులను తిరిగి రానివ్వలేదు. కయారో విమానాశ్రయంలో దిగే పాలెస్తీనీయులను క్షుణ్ణంగా తనిఖీ చేయవలసిందిగా ప్రభుత్వం రహస్య ఆదేశాలు జారీ చేసిందట! పాలెస్తీనీయులు ఆలస్యంగా ప్రేలే బాంబులు వంటివారని, వారినందరిని "గెంటివేసే"విషయం ఆలోచించాలని ఈజిప్షియన్ దినపత్రిక "అల్‌అక్బర్" అరబ్ రాజ్యాలకు పిలుపు యిచ్చింది. "మొగుడు కొట్టినందుకు కాదు తోడికోడలు నవ్వినందుకు..." అన్నట్లు వుంది యిదంతా!

యోగ అంటే.....

యోగాధ్యయనం అంటే భూతాలను ఆరాధించడమా! భారతదేశంలో ప్రాచీన కాలం నుంచి అధ్యయనం చేయబడుతున్న యోగ శాస్త్రానికి అమెరికాలో కొందరు చెబుతున్న భాష్యం యిది!

ముఖ్యంగా జార్జియా రాష్ట్రంలోని టోక్కోవాలోని క్రియిస్తవులు ఈ ప్రచారం చేస్తున్నారట! యోగాభ్యాసాలవల్ల భూత, ప్రేత, పిశాచ గణాలను ఆరాధించడమేనని క్రియిస్తవులు అభ్యంతరం తెలుపడంతో ప్రభుత్వ ఆధ్వర్యాన నడవవలసిన యోగా తరగతులను రద్దు చేశారు. ఈ తరగతులు సెప్టెంబర్ 10న ప్రారంభం కావలసి వుంది. 26 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. -విఆర్.

సైన్స్-సైన్స్

ఆస్త్మా వస్తే అయ్యోరామా అనుకోవలసిందేనా?

ఆస్త్మా అంటే ఒకప్పుడు పెద్ద జబ్బని అనుకునేవారు కాని ఇప్పుడుమాత్రం ఈ ఆస్త్మాతో బాధపడుతున్నవారు కొన్ని లక్షలమంది ఉంటారు. దమ్ము అని, ఉబ్బసం అని పిలవబడే ఈ వ్యాధి వల్ల శ్వాస పీల్చడం చాల కష్టమవుతుంది.

శ్వాసనాళాల చుట్టూ ఉండే కండరాలు బాగా బిగుసుకోవడం వల్ల ఆ నాళాలు బాగా ఇరుకైపోతాయి. శ్వాస ఆడడం చాల కష్టంగా ఉంటుంది. అతి కష్టంమీద గాలి పీల్చడం వల్ల పిల్లికూతల వంటి శబ్దాలు కూడా వస్తాయి.

ఈ ఉబ్బసం వ్యాధితో బాధపడేవారిని చూస్తే జాలి వేస్తుంది. ఉబ్బసానికి తోడుగా దగ్గుకూడా పట్టుకుంటే ఇక ఆ రోగి బాధ వర్ణనాతీతం. ఎంఫైసీమా, బ్రాంకైటిస్, ఇయసనోఫిలియా, ఎనీమియా వంటి వ్యాధులు సోకినప్పుడు కూడా శ్వాస ఆడడం కష్టంగానే ఉంటుంది కాని ఈ వ్యాధులను చూచి ఆస్త్మా అని భ్రమపడరాదు.

ఒక్కోమారు శ్వాసనాళాలలో బాక్టీరియా పేరుకుపోతుంది. ఇందువల్ల కూడా శ్వాస ఆడదు. అటువంటప్పుడు ఆంటీబయాటిక్స్ తీసుకోవడం వల్ల ఆ బాక్టీరియా నశించిపోతుంది.

కారణాలు:

ఆస్త్మా రావడానికి కారణం శ్వాసనాళాల చుట్టూ ఉన్న కండరాలు బిగుసుకుపోవడం అని చెప్పవచ్చు. ఇందుకు అల్లర్జీ కారణం కావచ్చు, వయస్సు కూడా కారణం కావచ్చు.

మానసికంగా అశాంతి, అసంతృప్తి, గుబులు, దిగులు, ఆందోళన, ఉద్రిక్తత, బడలిక, అలుపు వంటివి ఎక్కువైనప్పుడు ఉబ్బసం రావడానికి బాగా అవకాశం ఉంటుంది.

కాబట్టి దమ్ము ఎందువల్ల వచ్చిందో తెలుసుకుని చికిత్స చేయించుకోవాలి. అల్లర్జీ కారణంగా వచ్చే దమ్ముకైతే, ఆ అల్లర్జికి కారణమైన అల్లర్జిన్ ఏదో తెలుసుకుని దానిని దూరంగా ఉంచాలి. డీసెన్సిటైజేషన్ ప్రక్రియ వల్ల కొంతవరకు లాభం ఉండవచ్చు కాని కాలహరణం జరగవచ్చు. పైగా ఖర్చు కూడా. టెన్షన్ వంటి మానసిక కారణాలవల్ల వచ్చే దమ్ముకు చికిత్స అంత తేలికకాదు. మానసిక సమతూల్యతను సాధించడం ఎంతో కష్టసాధ్యంతో కూడుకున్న పని. ముందు భయాన్ని తొలగించాలి. లేకపోతే ఆ భయం వల్ల "స్టాటస్ ఆస్త్మాటిక్స్" రావచ్చు. శ్వాసనాళాలలోని తెమడ ఎండిపోవడం వల్ల శ్వాసనాళం పూర్తిగా, మూసుకునిపోయి ఊపిరి పీల్చలేకపోవచ్చు. ఫలితంగా మరణం సంభవిస్తుంది. అయితే ఇటువంటి పరిస్థితి ఎప్పుడోకాని తారసిల్లదు.

దిగులు పడరాదు:

ఉబ్బసం వచ్చి ఊపిరి సరిగా పీల్చుకోలేనంత మాత్రాన కొంప మునిగిపోయినట్లుగా భయపడి ఊపిరి పీల్చడం మానివేయరాదు. ముందు భయాన్ని తొలగించుకోవాలి. డాక్టర్లను సంప్రదించి అచ్చితమైన డయాగ్నోసిస్ జరిగేలా చూచుకోవాలి. రోగం ఎందుకు వచ్చిందో తెలిస్తే మందు ఇవ్వడం ఎంతసేపు? ఒకవేళ మానసిక వాంఛల్యం వల్లనో, ఆందోళనవల్లనో వచ్చి ఉన్నా వాటిని దూరం చేసుకునే ప్రయత్నాలు చేయాలి. మనిషి అనుకుంటే వ్యాధిని నయం చేసుకోవడం ఎంతసేపు?

అయితే జాప్యం చేయకుండా, వ్యాధి ముదిరిపోనీకుండా జాగ్రత్తపడడం అవసరం. పరిస్థితి చేయిదాటిపోయాక ఎవరు చేయగలిగింది ఏమీ ఉండదు.

ఉబ్బసం తగ్గదు, దానికి మందులేదు- అని అనుకోవడం సరికాదు. ఊపిరితిత్తులకు పనికల్పించే ఎక్సర్‌సైజ్‌లు చేస్తే ఎంతో సజావుగా ఉంటుంది.

ఎటువంటి పరిస్థితులలోనూ వైద్య సలహాలను పాటించాలి.

-డాక్టర్ బాబు

విజ్ఞానఖనిపొన్నూరు గ్రంథాలయం

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో 35 సంవత్సరాల నుండి సారస్వత సేవ చేస్తున్న ప్రముఖ గ్రంథాలయాన్ని శ్రీ భావనారాయణస్వామి దేవస్థానం వారు నిర్వహిస్తున్నారు. ఈ గ్రంథాలయం స్వచ్ఛమైన వాతావరణంలో సంస్కృత ఉన్నత పాఠశాల, సంస్కృత కళాశాలలకు సమీపంలో స్వామివారి ప్రాంగణంలో నిత్యమూ పాఠక సమూహముతో కళకళలాడుతూ ఉంటుంది.

భిషగ్‌రత్న డా. ఆచంట లక్ష్మీపతి, కళాప్రపూర్ణ స్వామి శివశంకరశాస్త్రి, మొదలుగాగల మహనీయుల పాదస్పర్శచే పునీతమై వారి ఆశీస్సులతో ఇది దినదినాభివృద్ధి చెందుతున్నది. దేవస్థానం అనువంశిక ధర్మకర్తలు కీ.శే. శ్రీ రాజా వాసిరెడ్డి హరిహరప్రసాద్ గ్రంథాలయోద్యమ హృదయం తెలిసిన వారగుటచేతను, ఇక్కడ గ్రంథాలయం ఉండుట గ్రామాభివృద్ధికి దోహదకారి కాగలదని ఊహించి 1955 జూన్ 24 వ తేదిన గ్రంథాలయాన్ని నెలకొల్పి చిరస్మరణీయులయినారు. నాటి దేవస్థానం మేనేజర్ శ్రీ కె.ఎ.పి. చౌదరి నేతృత్వంలో అప్పటి దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి గ్రంథాలయమునకు ప్రారంభోత్సవం చేశారు. పట్టణంలోని దాతలే గాక, గుంటూరు, తెనాలి పట్టణంలోని వారుకూడా అనేక గ్రంథములను గ్రంథాలయమునకు విరాళంగా ఇచ్చారు.

గ్రంథాలయంలో సంస్కృతం, తెలుగు, ఇంగ్లీషు, హిందీ, బెంగాలీ గ్రంథములు పదివేల వరకు వున్నాయి. గ్రంథాలయ ప్రారంభంలో 640 పుస్తకాలు మాత్రమే. గ్రంథాలయంలో శతకాలు 100, రామాయణాలు 60, భారత, భాగవత, భగవద్గీత, ఉపనిషత్తులు, వేదాంతం, హిందూమతం, దేవాలయ శిల్ప, వాస్తు ఒక్కమాటలో చెప్పాలంటే ఇక్కడ పెద్దబాలశిక్ష పుస్తకం నుండి వైద్య గ్రంథాల వరకు ఉన్నాయి.

1955 నుండి భారతి మాసపత్రికల సంపుటాలు, 1956 నుండి దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆరాధన పత్రికల సంపుటాలు, భవాన్స్ జర్నల్ మొదలగు పత్రికల సంపుటాలు ఉన్నాయి. 1878 నుండి పంచాంగములు ఇచ్చట భద్రపరచబడి యున్నవి.

1900 సంవత్సరానికి ముందు అచ్చయిన సంస్కృత గ్రంథాలు సుమారు ఒక వంద ఉన్నాయి. గ్రంథాలయమునకు స్వంత భవనం వుంది. ప్రతిరోజూ గ్రంథాలయమునకు 300 మంది పాఠకులు, 40 మంది ఇండ్లకు పుస్తకాలు తీసుకు వెళ్లేవారు, గ్రంథాలయంలో సభ్యులు 875 మంది ఉన్నారు.



ఎంతోమంది రచయితలు, రచయిత్రులు శ్రీయుతులు వాడరేవు సీతారామాంజనేయులు (నెల్లూరు) "హరికథావాఙ్మయము", శ్రీ తాళ్లూరి జియ్యర్‌దాస్ (తాళ్లపాలెం) "జియ్యర్‌దాసీయం", శ్రీ పరాశరం కృష్ణచార్యులు (వేదాంత తత్త్వలోకనం), శ్రీ డి. బి. ఆర్. మూర్తి (చింతలపూడి) "సమాజంలో స్త్రీ" గ్రంథాలు ఈ గ్రంథాలయంలోని పుస్తకాల ఆధారం రచియించి ప్రకటించారు.

అనేక విశ్వవిద్యాలయముల నుండి ఈ గ్రంథాలయంలో పరిశోధనకు వచ్చిన వారిలో ఇప్పటికి 25 మంది పి.హెచ్.డి.లు పొందారు.

పొన్నూరు పట్టణం మండల కేంద్రం అగుటయే గాక, ఇక్కడ అనేక విద్యాసంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, దేవాలయాలు నెలకొని ఉన్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం అనువంశిక ధర్మకర్తలు శ్రీ రాజా వాసిరెడ్డి శ్రీరామ భానుభూపాల్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి గ్రంథాలయాభివృద్ధికి ఇతోధికంగా కృషిచేస్తున్నారు.

- పి. వి. ఆర్. అప్పారావు

వస్త్రాల ఎగుమతిపై గల్ఫ్ ప్రభావం

అసలే విదేశీమారక ద్రవ్యనిల్వలు తక్కువగా ఉండటంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న భారతదేశానికి గల్ఫ్ సంక్షోభం పెనుభూతంవలె, గోరుచుట్టుపై రోకటిపోటువలె సంభవించింది. విమానాల కొరత కారణంగా విదేశాలకు ఎగుమతి కావలసిన దుస్తుల నిల్వలు పేరుకొనిపోతున్నాయి. ఇకపోతే పెట్రోలుధర పెరిగి పోవడంతో పడిన ఆర్థికభారం సంగతి సరేసరి.

కువైట్‌లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తరలించుకు వచ్చేందుకే మన విమానాలను వినియోగించడంతో యూరప్, అమెరికా దేశాలకు వస్త్రాల ఎగుమతులు నిలిచిపోయాయి. నౌకా సంస్థలు రవాణా ఛార్జీలను పెంచడం కూడా వస్త్రాల ఎగుమతి నిలిచిపోవడానికి మరో కారణం. విమానాల కొరత కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో 2 వేల టన్నుల దుస్తుల నిల్వలు పేరుకొనిపోయాయి. ఇరాక్, కువైట్ దేశాలకు ఎగుమతికి ఉద్దేశించిన వస్త్రాల నిల్వలు కూడా విమానాశ్రయంలో పేరుకొనిపోతున్నాయి.

ప్రభుత్వం వెంటనే మేల్కొని తగు చర్యలు తీసుకోకపోతే దేశం వందలకొద్దీ కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని కోల్పోవలసి వస్తుందని ఉత్తర భారతనౌకల యజమానుల సంస్థ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకున్నప్పటికీ ఈ సరుకును ఆర్డర్లవారీగా పంపిణీ చేసేందుకు కనీసం 8 వారాలు పడుతుందని ఆ సంఘం పేర్కొంది.

రిజర్వేషన్లపై

రిజర్వేషన్లు అవసరం

శతాబ్దాల తరబడి అణచివేతకు, దోపిడికి గురవుతూ సామాజికంగా తక్కువగా చూడబడుతున్న ఒకభాగం ప్రజానీకానికి సమాన సామాజిక హోదా కల్పించే ఉద్దేశ్యంతో ఈ రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. చదువుకోడానికి అన్ని అవకాశాలువున్నవారితో ఓపెన్ కాంపిటీషన్‌లో పోటీపడలేని అట్టడుగు అభ్యర్థులకు కొంత ప్రాధాన్యం యివ్వడమే ఈ రిజర్వేషన్ల ఉద్దేశ్యం. కులాల ప్రాతిపదికగా వృత్తులు ఏర్పడిన వ్యవస్థను భగ్నంచేయడానికి రిజర్వేషన్‌లు చాలావరకు వుపయోగపడతాయి.

1970 జనాభా లెక్కల్లో చూపిన అసంఖ్యాక కులాల్లో అన్ని కులాలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే మండల్ కమిషన్ సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాల జాబితాను రూపొందించింది. ఎస్.సి, ఎస్. టి, బి.సి. లకు సామాజిక స్థాయిని, హోదాను కల్పించడానికి ఈ రిజర్వేషన్లు అవసరం. బి.సి.లు వారికంటే సామాజిక హోదా, స్థాయిలలోను వున్నతంగావున్న వారికి రిజర్వేషన్లు ఎందుకు? అగ్రవర్ణాలవారు ప్రతిభలేకపోయినా సామాజిక, రాజకీయ ప్రాబల్యం వలన ఉద్యోగాలు సంపాదించుకోగలుగుతున్నారు. ఆర్థిక ప్రాతిపదికపై రిజర్వేషన్లు కల్పించాలి అని అంటున్నారు. సమాజంలో హోదా ఆర్థిక ప్రాతిపదకపై ఆధారపడివుంటే రిజర్వేషన్లు ఆర్థిక ప్రాతిపదికపై అమలు జరపవచ్చు. కాని సమాజంలో హోదా కులాన్నిబట్టి హెచ్చుతక్కువలుగావుంది. కాబట్టి ఈ కుల వ్యవస్థ వున్నంతవరకు రిజర్వేషన్లు వుండితీరవల్సిందే.

రాజ్యాంగప్రకారం సామాజికంగా, విద్యా విషయకంగా వెనుకబడిన తరగతులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని వుందిగాని ఆదాయ ప్రాతిపదికపై కాదు. ఒకవేళ ఆదాయ ప్రాతిపదికపై కల్పించిన ధనికులు అంచాలిచ్చి ఆదాయ సర్టిఫికెట్లు పొందే అవకాశం లేకపోలేదు. అయితే రిజర్వేషన్ల విధానం వలన వెనుకబడిన తరగతులన్ని సముద్ధరణ జరగదని, అందులోని కొన్ని శాఖలుమాత్రమే లాభం పొందుతాయన్నది రిజర్వేషన్ వ్యతిరేకుల వాదన. అయితే యిందులో నిజం లేకపోలేదు. రాజీవ్‌గాంధీ ఫార్ములాను అమలుపరచడమే దానికి పరిష్కారం. ఆద్వారా వెనుకబడిన కులాలలోని సంపన్నులను, అధికారులను లబ్దిపొందకుండా నివారించి నిజంగా వెనుకబడినవారికి న్యాయం చేకూర్చవచ్చు.

ప్రధాని శ్రీ వి. పి. సింగ్ చెప్పినట్లు "వెనుకబడిన తరగతులకు సామాజిక హోదాను కల్పించడమే రిజర్వేషన్లయొక్క ముఖ్యోద్దేశ్యం". కనుక సంఘంలో కుల అంతరాలు నిర్మూలించబడినప్పుడు రిజర్వేషన్ల అవసరమే వుండదు. కాబట్టి ప్రతి యువతీయువకుడు కులవ్యవస్థను క్షణాలన గావించుటకు కంకణబద్ధులు కావాలి.

డి. శ్రీనివాసరావు,
భీమవరం.



హర్షదాయకం

ఇటీవల కేంద్ర ప్రభుత్వము తీసుకొన్న ఎస్.సి., ఎస్.టి. కులాలకు ఆర్థికంగా వెనుకబడినవారికి రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్రము తీసుకొన్న నిర్ణయము హర్షదాయకము. దీనికి అనుకూలంగా అన్ని పార్టీలు మద్దతు యిచ్చుట ఒక నూతన సాంప్రదాయకమైన విషయము. కాని కొన్ని రాష్ట్రాలలోను, ముఖ్యముగా కాంగ్రెసు అధికారములో ఉన్న ఆంధ్రలో కొన్ని అరాచకశక్తులు దీనిని అనరాగా తీసుకొని అరాచకాలు రేకెత్తించటము ప్రభుత్వము గమనించిట్లులేదు. రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా అల్లర్లు రేపుతున్నవారు ప్రభుత్వానికి ఎనలేని నష్టము కల్పించుచున్నారు. అనేక చోట్ల ప్రయాణీకులను భయభ్రాంతులనుచేసి బస్సుల లారీల, అద్దాలు పగులగొట్టి తగులబెడతున్నారు. కాని యిలాంటివాటివల్ల జరిగే కోట్లాది నష్టాలను ఏ ప్రభుత్వమైన నష్టాన్ని పూడ్చుటకు ఏదో ఒక రూపములో ప్రజలపై భారముమోపి పరిష్కరించుకోగలదు. కేంద్రం ప్రకటించిన రిజర్వేషన్‌లు వెంటనే అమలులోకి వచ్చి పేద, మధ్యతరగతి ప్రజల విశ్వాసాన్ని చూరగొని నూతన శకాన్ని నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

లింగనేని వెంకటేశ్వరరావు,
విజయవాడ.

రిజర్వేషన్లు అవసరం

ఆధునిక భారతీయ సమాజాన్ని కదిలిస్తున్న సమస్యలలో రిజర్వేషన్లు ముఖ్యమైనవి. మండల్ కమీషన్ ద్వారా రిజర్వేషన్లను పెంచడంవలన వెనుకబడిన, బలహీనవర్గాలవారి ఆర్థిక సాంఘిక విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. వారి సమాజంలో వున్న అసమానతలు తొలగి వెనుకబడిన బలహీనవారు విద్యా, ఆర్థిక సాంఘికరంగాలలోపాటు సమాసంమౌళిక మార్పులు సాధించేవరకూ ఈ రిజర్వేషన్లను కొనసాగించాలి.

వెద్దిరెడ్డి శశిధర్,
మచిలీపట్నం,

రిజర్వేషన్ ఎత్తివేయాలి

కేంద్రంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం 'మండల్' కమీషన్ సిఫార్సులను అమలుచేయాలని ఇటీవల గైకొన్న నిర్ణయ పర్యవసానం మనందరికి తెలిసున్నదే. లోగడ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు 'రిజర్వేషన్'లు పొందువరుస్తూ, ఇది ఎక్కువ కాలం కొనసాగరాదని గట్టిగా చెప్పారు.

అయినప్పటికి కేంద్రంలోని ప్రభుత్వాలు ఓట్ల రాజకీయల కారణంగా రిజర్వేషన్లని ప్రతిసారి పొడిగిస్తూ తమ స్వార్థ, సంకుచితనీతిని కొనసాగిస్తుకొనుచున్నారు. తరతరాలుగా అణగద్రొక్కపడిన ప్రజలకి ఉచిత విద్యాబోధన, పోటీ పరీక్షలలో అత్యుత్తమ శిక్షణ ఉచితంగా కల్పిస్తూ వారిని జాతీయ స్రవంతిలోకి తీసుకు రావాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్‌ని పూర్తిగా ఎత్తివేయాలి.

-చెరుకుపల్లి మురళీకృష్ణ,
రాజమండ్రి.

సినిమా

కె.వి.ఆర్. ప్రొడక్షన్స్ ద్వారా పరిచయమవుతున్న కొత్తతరం

కె.వి.ఆర్. ప్రొడక్షన్స్ వారు తమ చిత్రం ద్వారా కొత్త వారిని సంగీత దర్శకులు బొబ్బిలి భాస్కర్, మాటల రచయిత మారేమండ, గేయ రచయిత జోశ్యుల నాగభూషణరావు, గాయని శ్రీమతి రమాజగన్, కుమారి పూర్ణిమా విజయన్‌ని పరిచయం చేస్తున్నారు.

సంగీత దర్శకుడు బొబ్బిలి భాస్కర్ రెండు డాక్యుమెంటరీ చిత్రాలకు దర్శకత్వం వహించడంతో పాటు పలు టి.వి. నాటికలకు సంగీత దర్శకత్వం వహించారు.

మాటల రచయిత మారేమండ పదికైగా డాక్యుమెంటరీ చిత్రాలకు కామెంటరీలు, గేయాలు, కథలువ్రాశారు. గేయరచయిత జోశ్యుల నాగభూషణరావు ఆకాశవాణి, దూరదర్శన్‌లకు పాటలు వ్రాశారు. గాయని శ్రీమతి రమాజగన్ సిరిమువ్వల సింహనాదం చిత్రంలో తొలిసారిగా పాడారు. ఆమెకు ఇది రెండవ చిత్రం. కుమారి పూర్ణిమా విజయన్ విశ్వామిత్ర టి.వి. సీరియల్‌లో పాడారు. తమిళ, మలయాళ చిత్రాలలో ప్రస్తుతం ఈమె పాటలు పాడుతున్నారు.

రమాజగన్

పద్మావతి కళ్యాణం

పలు ప్రయోజనాత్మక చిత్రాలను విజయవంతం చేసిన నిర్మాత పై. పాలకృష్ణ సారధ్యంలో తాజాగా 'పద్మావతి కళ్యాణం' షూటింగ్ పూర్తి చేసుకున్న విషయం పాఠకులకు తెలుసు. ఈ చిత్రంలోని పాటలను సెప్టెంబర్ 19న హైదరాబాద్‌లోని సారధీస్టూడియోలో పాత్రికేయులకు ప్రదర్శించి చూపారు పాలకృష్ణ.

జాలాది రాసిన ఈ గీతాలకు చక్రవర్తి సంగీతం సమకూర్చారు. శిను నృత్య దర్శకత్వంలో ఈ గీతాలను దర్శకుడు రేలంగి నరసింహారావు హైదరాబాద్, ఊటి పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించారు. అక్టోబర్ 5న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్టు నిర్మాణ సారధి పాలకృష్ణ తెలిపారు.

-ఎల్. బాబూరావు

చర్చా వేదిక

ప్రతిభకు పట్టంకట్టండి

ఆజ్యమే ఈ రిజర్వేషన్. అవసరాన్ని మానవత్వంతో సామాజిక భాద్యతగా తీసుకోవాలే కాని దానిని పొక్కుగా లేదా మన సొత్తుగా తీసుకొని మన స్వార్థం కోసం అనేకమంది సంక్షేమాన్ని దెబ్బ తీయకూడదు. దీనికి తోడు ప్రభుత్వం కూడా మేధావులు, అన్ని కులాల ప్రజలతో చర్చలు జరుపటంలేదు, శాశ్వత పథకాలు చేపట్టటము లేదు.

ప్రతిభకు కులమతాలు ఉండవు అలానే కుల మతాలునుబట్టి ప్రతిభ ఉండదు. అన్నిరకాల ఉద్యోగాలు, విద్యా సంస్థలు, శాస్త్ర సాంకేతిక పరిశోధనాశాలల్లో, కులమతాలకు అతీతంగా ప్రతిభను ఆధారం చేసుకొని ప్రవేశాలు కల్పించాలి. ఆర్థికంగా ఎవరైనా వెనకబడితే వారికి ఉపకార వేతనాలు ఇచ్చి వారికి చదువు చెప్పించాలి. చదువులో వెనుకబడితే వారికి ఉపకార వేతనాలను ఇవ్వటం ఆపివేయాలి. అప్పుడే కులమతభేదం లేకుండా ప్రతిభ ప్రతి ఒక్కరిలోను ఊపిరి పోసుకుంటుంది.

భారతదేశ రాజ్యాంగ నిర్మాత సయితం రిజర్వేషన్లు కేవలం 10 సంవత్సరాల వరకే ఉండాలని చెప్పారు. నేటి రాజకీయ పరిస్థితి చూస్తుంటే రిజర్వేషన్లు కొనసాగింపు 100 ఏండ్లు ఉంటుందేమో? మూతబడిన పరిశ్రమలను తిరిగి తెరువకపోవటం, అవసరమున్నా విభిన్న రంగాల్లో ఉద్యోగాలను పెంచకపోవటం, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను కులాలు సాకుతో భర్తీ చేయకపోవటము, ప్రతిభావంతులను ప్రక్కకు నెట్టటము, నిరుద్యోగం నానాటికి పెరుగుటవల్లన యువతలో నిరుత్సాహం, ఉద్రేకం, దిక్కుతోచని స్థితిలోపడి దిక్కులేనివారు అగుచున్నారు. ఇకనైనా ప్రభుత్వం కన్నుతెరచి ప్రతిభావంతులకు పట్టంకట్టుట ద్వారా దేశాన్ని రక్షించాలి. రిజర్వేషన్లు తాత్కాలిక ఉపశమనం కొరకే అని చెప్తున్న ప్రభుత్వం శాశ్వత పథకాలను చేపట్టి, మిగులు భూములను పేదవారికి పంచుట బంజరు భూములను సస్యశ్యామలం చేయుట ద్వారా యువతను మంచిమార్గాన పెట్టవచ్చును. ఈ సమస్య పరిష్కారానికి పటిష్ఠమైన ప్రణాళికతోపాటు, అన్ని రాజకీయపక్షాలు, విద్యార్థి, సంఘాలు, సేవాసంస్థలు, మేధావులు ముందుకు కలసికట్టుగా రావలసిన అవసరం ఎంతైనా ఉంది.

-కె. బాలగోపాల్,
విజయవాడ.

ప్రతిభ గ్రుడ్డిదౌతుంది

ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ కల్పించి వారికి సహాయం చేయుట సమంజసమే కానీ ఎంతకాలం సహాయం చేయుటం. దాదాపు 4 దశాబ్దాలుగా బి.సి. ల అభివృద్ధికి ప్రభుత్వాలు అనేక చర్యలు గైకొన్నాయి. బి.సి విద్యార్థులకు హాస్టలువసతి, ఉచిత పుస్తకాల పంపిణీ, దుస్తులపంపిణీ మొదలుగా కలిగిన ఎన్నో సౌకర్యాలు కల్పిస్తూ వున్నప్పుడు వారికి నూటికి 85 శాతం మార్కులు రావాలి అన్న ఆక్షేపగాని, మరే యితర సౌకర్యాలు కల్పించకుండాగానీ ఉండాలి. ఇన్ని సౌకర్యాలు వున్నప్పుడు వారికి మార్కులు ఎందుకని రావు? అదిగాక ఈ రిజర్వేషన్ అమలు వల్లనుటవల్ల ప్రతిభ కల్గిన ఎందరో విద్యార్థులు నిరాశా, నిస్పృహలతో బ్రతకవలసి వస్తుంది. అంతేకాక ఓ.సి కులాలలో ఎంతో మంది బీదస్థితిలో ఆర్థికంగా వెనుకబడిన వారులేరా? రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు యిచ్చినట్లయితే దేశం 70 నుండి 80 సంవత్సరాలు తిరోగతిని పొందుతుంది. లౌకిక రాజ్యాంగం అనీ, సర్వమత సమానత్వ దేశమనీ ఇతర దేశాలు కూడా మెచ్చుకుంటున్న భారతదేశంలో కవలం కులప్రాతిపదికపై ప్రతిభను నాశనంచేసి ఎందరో ప్రతిభ కలిగిన విద్యార్థులకు నష్టం వాటిల్ల చేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి.

-దిట్టకవి జనార్దనాచార్యులు,
తాడికొండ.

ప్రతిభకే ప్రాధాన్యం

విద్యార్థినీ విద్యార్థులు ఏ కులానికి, మతానికి చెందిన వారైనా విద్య, వారి క్రమ శిక్షణను బట్టి, పట్టుదలను బట్టి పరీక్షలల్లో వారి ప్రతిభను బట్టి మార్కులు వస్తాయి. అలాంటప్పుడు కుల, మత ప్రాతిపదిక మీద విద్యార్థులను రిజర్వేషన్ల పేరిట రెండు వర్గాలుగా